నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
వరంగల్-ములుగు
శుక్రవారం అక్టోబర్ 25, 2024

సంక్షిప్త వార్తలు...

27న అమరవీరులను స్మరిస్తూ సైకిల్ ర్యాలీ

వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

నవతెలంగాణ-వరంగల్

శాంతి భద్రతల పరిరక్షణ కోసం ప్రాణ త్యాగాలు చేసిన పోలీస్ అమర వీరులను స్మరిస్తూ యువత సైకిల్ ర్యాలీ ఉత్సాహం పాల్గొనాలని వరంగల్ పోలీస్ కమిషనర్ పిలుపునిచ్చారు. పోలీస్ అమ రవీరుల దినోత్సవాన్ని పుర స్కరించుకొని ఏజె పెడల్స్, ట్రై సిటీ సైకిల్ రైడర్స్ సంయుక్తంగా ఈ నెల 27వ తేదిన ఉదయం 6గంటలకు వరంగల్ పోలీస్ కమిషనరేట్ నుండి ప్రారంభిస్తున్న సైకిల్ ర్యాలీకి సంబందించిన ప్రచార పోస్టర్ ను వరంగల్ పోలీస్ కమిషనర్ గురువారం సీపీ కార్యాలయం లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పోలిస్ కమిషనర్ మాట్లాడుతూ నేటి బిజీ జీవితంలో సైకిలింగ్ చేయడం కోసం కొద్ది సమయాన్ని కేటాయించడం అవసరమని, సైకిలింగ్ చక్కటి వ్యాయమని, యువత ఈ ర్యాలీ లో అధిక సంఖ్య లో పాల్గొని పోలీస్ అమరవీరుల కుటుంబాలకు బాసటగా నిలవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏజె పెడల్స్ యాజమాన్యం జయంత్, వరుణ్, ఆనంద్ ట్రైసిటీ రైడర్స్ అసో సియేషన్ సభ్యులు అనుమాండ్ల విద్యా సాగర్, కంక ణాల సుధాకర్ రెడ్డి, కేదాసి వెంకటేశ్వర కుమార్, ఎంవి ప్రసాద్, రాజిరెడ్డి తది తరులు పాల్గొన్నారు.

ఇంటర్ ప్రాక్టికల్ తరగతులు నిర్వహించాలి

డీఐఈఓ శ్రీధర్ సుమన్

నవతెలంగాణ-వరంగల్

ప్రైవేటు జూ.కళాశాలల ప్రిన్సిపాళ్లు విద్యార్థుల హాజరు, ప్రయోగ తరగతులు, సిలబస్ పూర్తిపై దృష్టి సారిస్తూ విద్యార్థుల అభ్యసనంలో మెరుగుదలకు కృషి చేయాలని వరంగల్ జిల్లా ఇంటర్మీ డియేట్ విద్యాధికారి డాక్టర్ శ్రీధర్ సుమన్ అన్నారు. గురువారం వరంగల్ పట్టణంలోని కళాశాల లను సందర్శించి రికార్డులను పరిశీలించారు. జూనియర్ కళాశాలలను సందర్శించి బోధనల గురించి సూచనలిచ్చారు. విద్యార్థు లనుద్దేశించి మాట్లాడుతూ మంచి లక్ష్యాలతో విద్యార్థులు అధ్యాపకుల సేవలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. మహనీయుల జీవిత చరి త్రల అధ్యయనం అలవాటు అలవర్చుకోవాలని అన్నారు. విద్యార్థులకు మానసిక సమస్యలున్నపుడు టెలీ మానస్ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకో వాలని అన్నారు. కళాశాలల్లో విద్యార్థుల హాజరు పెంపు కోసం అధ్యాపకులు కృషి చేయాలని అన్నారు. ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవ త్సరం విద్యార్థులకు ఇంగ్లీష్ ప్రాక్టికల్స్ కు సిద్ధపరచాలని తెలిపారు. కళాశాలల్లో విద్యార్థులకు అవస రమైన ప్రయోగశాలలు తదితర మౌళిక సదుపా యాలు పెంచడానికి కృషి చేయాలని సూచించారు. జూనియర్ కళాశాలల్లోని పలు రికార్డులను పరిశీలించారు. కార్యాలయ సిబ్బంది రాజశేఖర్, కొలంబో తదితరులు పాల్గొన్నారు.

విధుల పట్ల అలసత్వం వహిస్తే చర్యలు

వరంగల్ జిల్లా విద్యాశాఖ అధికారి జ్ఞానేశ్వర్‌జి

నవతెలంగాణ - పర్వతగిరి

ఉపాధ్యాయులు తమ విధులు పట్ల అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని వరంగల్ జిల్లా విద్యాశాఖ అధికారి జ్ఞానేశ్వర్ హెచ్చరించారు. వర్ధన్నపేట పట్టణంలోని జడ్పీహెచ్ఎస్ ప్రభుత్వ పాఠశాలను గురువారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో అపరిశుభ్రంగా ఉన్న పరిసరాలను పరిశీలించి ఉపాధ్యాయులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పాఠశాల ఆవరణలో పరిశుభ్రత పరిరక్షణ కోసం ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు .అనంతరం రికార్డులను పరిశీలించారు. పాఠశాలలో 17 మంది ఉపాధ్యాయులకు గాను 10మంది ఉపాధ్యాయులు హాజరై మరో 7 గురు ఉపాధ్యాయులు విధులకు డుమ్మా కొట్టడంతో అసహనం వ్యక్తం చేశారు. తప్పుడు లీవ్ లెటర్లు పెట్టిన పీ.రమణా రావు,ఎల్. వంశీ మోహన్, కె.ధన లక్ష్మి, డి.లలిత్ కుమార్, రోహిణి దేవి,మనుజేందర్ రెడ్డి తదితర ఉపాధ్యాయులపె ఆగ్రహం వ్యక్తం చశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయునికి నోటీసు జారీ చేశారు. సంబంధిత ఉపాధ్యాయులపై శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు.

ఆయుధాల పనితీరుపై అవగాహన

నవతెలంగాణ-వరంగల్

వరంగల్ జిల్లా మామునూరులో పోలీస్ శిక్షణ కళాశాలలో గురువారం పోలీస్ అమరవీరుల దినోత్సవం కార్యక్రమంలో భాగంగా విద్యార్థిని విద్యార్థులకు ఆయుధాల పనితీరుపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ పాఠశాల కృష్ణవేణి, ట్రినిటీ, బీ హ్యాపీ స్కూల్ విద్యార్థినీ విద్యార్థులు ఆసక్తితో పాల్గొని ఆయుధాల పనితీరు గురించి ఏడిఐలు క్షుణ?ంగా వివరించారు. అనంతరం పోలీస్ శిక్షణ కళాశాల ప్రిన్సిపాల్ పూజ హాజరై మాట్లాడుతూ విద్యార్థులు దేశ రక్షణ కోసం పాటుపడాలని సూచించారు ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా ఇసుక తరలిస్తే చర్యలు : ఎస్సై

నవతెలంగాణ-పర్వతగిరి

అక్రమంగా ఇసుకను తరలిస్తే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై ప్రవీణ్ కుమార్ హెచ్చరించారు. వరంగల్ జిల్లా పర్వతగిరి మండలంలోని తురకల సోమారం శివారు సాయిబాబా గుడి వద్ద ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న 4 ట్రాక్టర్లను గురువారం పోలీసులు పట్టుకున్నారు. రోళ్లకల్లు, చెరువు ముందు తండాకు చెందిన కొంతమంది వ్యక్తులు తమ ట్రాక్టర్లలో సంగెం మండలం వైపు అక్రమంగా ఇసుక తరలిస్తున్నారన్న సమాచారం మేరకు పోలీసులు ట్రాక్టర్లను పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ క్రమం లో సంబంధిత అక్రమార్కులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

విద్యుత్ ప్రమాదాల నివారణపై రైతులకు అవగాహన

నవతెలంగాణ - పర్వతగిరి

పర్వతగిరి మండల కేంద్రం విద్యుత్‌శాఖ ఆధ్వర్యంలో గురువారం పొలం బాట కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో బాగంగా విద్యుత్ శాఖ అధికారులు రైతుల వ్యవసాయ బావుల వద్దకు వెళ్లి విద్యుత్ ప్రమాదాల నివారణకు రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని,ఏవైనా సమస్యలు ఉత్పన్నమైనప్పుడు వెంటనే విద్యుత్ సిబ్బందికి తెలిపి సమస్యలను పరిష్కరించుకోవాలని చెప్పారు. రైతులు తమ కరెంటు మోటార్ కు తప్పకుండా కెపాసిటర్‌ను బిగించుకోవాలని అన్నారు. దీంతో లో ఓల్టేజ్ సమస్యలను అధిగమించేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమం లో ఎస్ ఈ మధు సూధన్,డి ఈ భిక్షపతి, ఏ డి ఈ తిరుపతి నాయక్,స్థానిక ఏ ఈ శ్రీధర్ మరియు విద్యుత్ సిబ్బంది,రైతులు పాల్గొన్నారు.

మిషన్ భగీరథ నీటి నాణ్యతను పరిశీలించాలి

మిషన్ భగీరథ ఇంట్రా శిక్షకుడు సూరజ్

నవతెలంగాణ - చెన్నారావుపేట

గ్రామాలలోని మిషన్ భగీరథ మంచినీటి సహాయకులు ఎప్పటికప్పుడు నీటి నాణ్యతను పరిశీలించాలని మిషన్ భగీరథ ఇంట్రా శిక్షకుడు సూరజ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఆశాజ్యోతి మండల సమైక్య కార్యాలయంలోని సమావేశ మందిరంలో రెండవ రోజు మిషన్ భగీరథ శాఖ వరంగల్ వారి ఆధ్వర్యంలో గ్రామాలలోని మంచినీటి సహాయకులకు నీటి నాణ్యత పరిశీలన, పరిరక్షణ పై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మంచినీటి సహాయకులకు నీటి నాణ్యతను ఏ విధంగా పరిశీలించాలో కిట్ల ద్వారా చేపిస్తూ వివరించారు. అనంతరం మంచి నీటి నాణ్యత పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలు సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ ఇంట్రా ఏఈ రణధీర్, గ్రిడ్ ఏఈ వంశీ, మండల పంచాయతీ అధికారి శ్రీధర్ రాజు, గ్రామాలలోని మంచినీటి సహాయకులు, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ చేనేత ఐక్య వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులుగా కూచన రవీందర్

నవతెలంగాణ-నర్సంపేట

తెలంగాణ చేనేత ఐక్య వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులుగా కూచన రవీందర్ నియమాకం అయ్యారు. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షులు రాపోలు వీర మోహన్ ఇట్టి నియమాక పత్రాన్ని అందజేశారు. నర్సంపేట పట్టణం సర్వాపురం ప్రాంతానికి చెందిన కూచన రవీందర్ నియమాకం పట్ల పలువురు హర్షం వెలుబుచ్చారు. చేనేత వృతిని నమ్మకొని జీవనం సాగిస్తున్న పద్మశాలీల సమస్యల పరిష్కారానికై కృషి చేస్తానని అన్నారు. ఈ పదవీ బాధ్యతలు అప్పగించడం పట్ల రాష్ట్ర అధ్యక్షులు రాపోలు వీర మోహన్‌కు రవీందర్ కృతజ్ఞతలు తెలిపారు.

శిథిలావస్థకు చేరిన బావిని పూడ్చాలి : అభ్యుదయ కాలనీ వాసులు

నవతెలంగాణ-గోవిందరావుపేట



అభ్యుదయ కాలనీలో నిరుపయోగంగా ఉండి శిథిలావస్థకు చేరి ప్రమాదాలకు దారితీస్తున్న బావిని పూడ్చాలని అభ్యుద యవకాలనావాసులు కోరుతున్నారు. మండలంలోని పస్రా గ్రామపంచాయతీ అభ్యుదయ కాలనీ 12వ వార్డులో గత 30 సంవత్సరాల క్రితం తీసిన పురాతన బావిని పూడ్చి తమను సంరక్షించాలని కాలనీవాసులు వేడుకుంటున్నారు. బావి చుట్టూ కట్టించిన రక్షణ గోడ పగిలిప కూలిపోయిందని, జంతు జీవాలు అందులో పడి మృతిచెందగా నీరు మొత్తం దుర్వాసన వెదజల్లుతుందని వాపోతున్నారు. చిన్న పిల్లలు కూడా ఆడుతూ వెళ్లి అందులో పడిపోయే ప్రమాదం ఉందని, బావి మొత్తం కూలిపోయే స్థితిలో ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. బావి నీరు వాడుకునే పరిస్థితి లేదని , బావిని సంబంధిత గ్రామపంచాయతీ అధికారులు పరిశీలించి, వెంటనే పూడ్చివేయాలని కాలనీవాసులు కోరుతున్నారు.

కాజీపేట రైల్వే జంక్షన్‌ను డివిజన్‌గా అప్ గ్రేడ్ చేయాలి

- **రైల్ నిలయంలో దక్షిణ మధ్య రైల్వే సమావేశంలో ఎంపీ డాక్టర్ కడియం కావ్య**

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి



కాజీపేట రైల్వే జంక్షన్‌ను డివిజన్‌గా అప్ గ్రేడ్ చేయాలని ఎంపీ డాక్టర్ కడియం కావ్య కోరారు. సికింద్రాబాద్ లోని రైల్ నిలయంలో దక్షిణ మధ్య రైల్వే పరిధి తెలంగాణ, కర్నాటక ఎంపీలతో దక్షిణ మధ్య రైల్వే జీఎం అరుణ కుమార్ జైన్ నిర్వహించిన సమావేశంలో కడియం కావ్య పాల్గొన్నారు. వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో చేపట్టాల్సిన కొత్త రైల్వే లైన్లు, రైల్వే అండర్ బ్రిడ్జిలు, ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు, లెవల్ క్రాసింగ్ గేట్‌లు, నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులు, కొత్త ప్రాజెక్టులు తదితర అంశాలను ఎంపీ రైల్వే అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా ఎంపీ కడియం కావ్య మాట్లాడుతూ దక్షిణ మధ్య రైల్వేకు ముఖ ద్వారంగా ఉన్న కాజీపేట రైల్వే జంక్షన్‌ను డివిజన్ గా అప్ గ్రేడ్ చేయాలని, ఆ దిశగా రైల్వే బోర్డు, రైల్వే మంత్రికి ప్రతిపాదనలు పంపాలని కోరారు. కొత్తగా చేపట్టనున్న నష్కల్ టు చింతలపల్లి గూడ్స్ రైల్ లైన్ నిర్మాణంపై పునరాలోచన చేయాలన్నారు. కొత్త లైన్ ప్రతిపాదనలపై స్థానిక ప్రజా ప్రతినిధులను, రైతులను సంప్రదించకుండా నిర్ణయం తీసుకున్నారని దీంతో స్థానిక రైతుల నుండి వ్యతిరేకత వస్తుందని వివరించారు. కాజీపేట జంక్షన్ లోని హాస్పిటల్‌లో సిబ్బంది కొరత తీవ్రంగా ఉందని అన్నారు. వెంటనే హాస్పిటల్ లో సిబ్బంది నియమాకాన్ని చేపట్టడంతో పాటు మహిళా డాక్టర్ ను ఆపాయింట్ చేయాలని కోరారు. మ్యానిఫాక్చర్ యూనిట్‌ను కోచ్ ఫ్యాక్టరీగా అప్‌గ్రేడ్ చేసినందుకు రైల్వే శాఖకు ధన్యవాదాలు తెలిపారు. ఫాతిమా నగర్ ఆర్‌ఓబీ నిర్మాణ పనులు నత్త నడకననడుస్తున్నాయని, వెంటనే పనులను పూర్తి చేయాలని అన్నారు. కాజీపేట జంక్షన్‌లో సరిపడా ప్లాట్ ఫామ్స్ లేనందున రైళ్ళ రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయని అన్నారు. ప్లాట్ ఫామ్‌లను పెంచాలని కోరారు. కాజీపేట జంక్షన్ ఆవరణలో బస్టాండ్ లేక ప్ర యాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. బస్టాండ్ ఏర్పాటు స్థలం కేటాయించాలని కోరారు. ఎంపీ ప్రస్తావించిన అంశాలపై సానుకూలంగా స్పందించిన రైల్వే అధికారులు రానున్న బోర్డు మీటింగ్ లో పై అంశాలను బోర్డు దష్టికి తీసుకువెళ్తామని తెలిపారు.

ఆదివాసీల అభివృద్ధికి నిరంతరం కృషి : మంత్రి సీతక్క

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ





కొమురంభీం ఉద్యమ సాక్షిగా అనునిత్యం ఆదివాసీల అభివృద్ధి కోసం కృషి చేస్తున్నానని మంత్రి సీతక్క తెలిపారు. గురువారం మండల కేంద్రంలోని వైజంక్షన్‌లో ఆదివాసి సంఘాల నాయకులు ఏర్పాటు చేసిన కొమరం భీం విగ్రహానికి అరుకు ఎమ్మెల్యే మాచ్చా లింగం, ఐటీడీఏ పీఓ చిత్రామిశ్రా, అటవీశాఖ కార్పొరేషన్‌చైర్మన్ పొదెం వీరయ్య, మాజీ ఎమ్మెల్యే చందా లింగయ్య దొర, ఆదివాసీ సంఘాల నాయకులుతో కలిసి మంత్రి సీతక్క ఆవిష్కరించారు. అనంతరం ఆదివాసీ జెండాను తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు వట్టం ఉపేందర్ ఎగురవేశారు. ముందుగా ఐటీడీఏ ఆవరణలోకి కొమురం భీం విగ్రహానికి పీఓ చిత్రామిశ్రా, నాయకులు పూలమాల వేసి నివాళులు అర్పించి ఐటీడీఏ నుంచి దింస్సా నృత్యాలతో భారీ ర్యాలీని వై జంక్షన్ వరకు నిర్వహించారు. విగ్రహాన్ని ఆవిష్కరించిన అనంతరం ఏర్పాటు చేసిన సభలో మంత్రి సీతక్క మాట్లాడారు. ఈ ప్రాంతంలో ఉన్న ప్రజలతోపాటు వలసలు ఎక్కువగా అయ్యాయి. ఇటూ గోవావరి అటూ చూస్తే అడవి ఉండడం మూలంగా భూముల కోసం గొడవలు పెట్టుకోవాల్సి దుస్థితినెలకొంది. శాంతియుతంగా వాతావరణం కోసం సంఘాల నాయకులు ప్రజల మధ్య మధ్యవర్తిత్వం వహించి వలసలను నివారించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రత్యేక చట్టాలు ఉండడం వల్ల పేద, మధ్యతరగతి వర్గాలకు న్యాయం జరిగే విధంగా చూడాల్సిన అవసరం ఉందన్నారు. గతంలో ఐటీడీఏలు కళకళలాడేవని ఐటీడీఏకు నిధులు వచ్చేవి అన్నారు. ఇప్పుడు పదేళ్ల నుంచి నిధులు లేకుండా పోయి ఐటీడీఏలు నిర్వీర్యం అవుతున్నాయి అన్నారు. ప్రత్యేక నిధులు ఐటీడీఏకు వచ్చే విధంగా చూస్తామని, అవసరం అయితే సీఎంతో మాట్లాడి ప్రత్యేక నిధులు కేటాయించి ఏజెన్సీ ప్రాంతాలు అభివృద్ధికి చేస్తామన్నారు. గత ప్రభుత్వం జిల్లాలు వచ్చాక ఐటీడీఏలను చిన్నచూపు చూసింది అన్నారు. ఐటిడిఏ లోని ఆయా శాఖలకు కేంద్రం నుండి కూడానిధులు తెప్పించి పోడు భూములు, నీటిపారుదలశాఖతో వ్యవసాయరంగానికి నీరు, తాగు, రోడ్డు రావాణతోపాటు ఇతర అభివ ద్ధి పనులు కూడా చేయించే బాధ్యత నాదే అన్నారు. ఏజెన్సీ గ్రామాల్లో వంద శాతం ట్రైబల్‌కు రిజర్వేషన్లు ఉంటాయన్నారు. ప్రత్యేక నిధులు తెచ్చుకొని విద్య, వైద్యంతోపాటు ఉపాధి, ఉద్యోగ అవకాశాలను కూడా మరింత మెరుగు పర్చుకుందా మన్నారు. మన వెనుకబడి ప్రాంతాలు అభివ ద్ధి చెందాలంటే సెంట్రల్, స్టేట్‌ల నుంచి నిధులు తెచ్చుకోవాలన్నారు. ఆదిలాబాద్‌లో కూడా అనేక సమస్యలు ఉండగా అధికారులు, సంఘాలతో కోఆర్డినేషన్ చేసి సమస్యలను పరిష్కారం చూపుతున్నట్లు వివరించారు. మన్ననూరు, ఏటూరునాగారం ఐటీడీఏ భవనాలు కూలిపోయే దశకు వచ్చిందని, నూతన భవనం కోసం ఎస్టీమేట్‌లు వేసి ఇవ్వాలని పీఓను కోరామన్నారు. ఐటీడీఏకు ప్రత్యేక నిధులు సీఎంతో మాట్లాడి తెప్పిస్తామని, అత్యవసర సమయంలో వాటిని వినియోగించుకోనేలా చూస్తామన్నారు. ఐటీడీఏ ద్వారా ఇందిరమ్మ ఇళ్లులు సైతం తీసుకు వచ్చి పేద ప్రజలకు ఇస్తామన్నారు.

యువత చెడుమార్గంలో... : అరుకు ఎమ్మెల్యే

ఆదివాసీ యువత చెడు మార్గంలో వెళ్తోందని, పోరాట స్ఫూర్తిని పెంచుకోవాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అరుకు ఎమ్మెల్యే మాచ్చా లింగం అన్నారు. కొమురం బీం విగ్రహావిష్కరణకు హాజరై మాట్లాడారు. ఆదివాసీల సంస్క తి, సంప్రదాయాలను కాపాడుకోవాలన్నారు. కొమురం భీం వారసులం గర్వంగా చెప్పుకోవాలన్నారు.

హక్కులు, చట్టాలను కాపాడుకోవాలి

హక్కులను చాట్టాలను కాపాడుకోవాల్సిన అవసరం మనపై ఉందని మాజీ ఎమ్మెల్యే చందా లింగయ్య దొర అన్నారు. కొమురం భీం స్వయం పాలన, రాజ్యాదికారాలను తెచ్చిపెడితే మనం వాటిని కాపాడుకోకపోతే మరొకరి చెతిలోకి పోతుందన్నారు. కార్యక్రమంలో వట్టం ఉపేందర్, మైపతి అరుణ్‌కుమార్, పొదెం క ష?ప్రసాద్, పొడెం రత్నం, పొడెం బాబు, చెరుకు ధర్మయ్య, బాబురావు, నల్లబోయిన కోటయ్య, రవీందర్, జబ్బ రవి, ముద్దబోయిన రవీందర్, సిద్దబోయిన జగ్గారావు, ఈసం నర్సయ్య ఇర్ప కేశరావు, చందా సత్యనారాయణ, లక్ష్మణ్‌రావు, కాక భాస్కర్, బొల్లెం సారయ్య, సీఐ శ్రీనివాస్‌తోపాటు ఎస్సైలు, స్పెషల్‌పార్టీ పోలీసులు పాల్గొన్నారు.

ఎల్లాయగూడెం, లింగాపురంలో కేంద్ర బృందం పర్యటన

నవతెలంగాణ - చెన్నారావుపేట



మండలంలోని ఎల్లాయ గూడెం, లింగాపురం గ్రామాలలో కేంద్ర గ్రామీణాభివృద్ధి లైవ్లీవుడ్ మానిటరింగ్ టీం సభ్యులు సుబ్రహ్మణ్యంరెడ్డి, జయప్రకాష్ గురువారం పర్యటించారు. ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టిన కార్యక్రమాలను గ్రామీణ స్థాయిలో ఏవిధంగా వినియోగించుకుంటున్నారో గ్రామ సంఘం మహిళలను, లబ్ధిదారులను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. మహిళా సంఘాల ద్వారా జాతీయస్థాయిలో, రాష్ట్రస్థాయిలో పొందుతున్న వివిధ పథకాలను అడిగి తెలుసుకోవడం జరిగింది. బ్యాంకుల ద్వారా అందుతున్న సేవలు, బీమా సేవలు, గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామంలో చేపట్టిన వివిధ కార్యక్రమాలు లబ్ధి పొందిన సభ్యులచే మాట్లాడారు. కేంద్ర టీం సభ్యులు సుబ్రహ్మణ్య రెడ్డి, జయప్రకాష్ మాట్లాడుతూ మహిళా సంఘాల పనితీరు, వారు ఆర్థికంగా ఎదిగిన తీరు, ప్రశంసనీయమని అన్నారు. స్వచ్ఛభారత్ మిషన్ ద్వారా వ్యక్తిగత మరుగు7 దొడ్ల నిర్మాణం పూర్తిస్థాయిలో సాధించారని కొనియాడారు. ఉపాధి హామీ ద్వారా చేపట్టిన ఏవెన్యూ ప్లాంటేషన్, ఎమ్‌ఐ ట్యాంక్ బండ్ కార్యక్రమాలు, ఎస్సారెస్పీ కెనాల్, ఆయిల్ ఫామ్, తదితరవాటిపై అడిగి తెలుసుకున్నారు. మహిళా సంఘాల ద్వారా చేపట్టిన ఆదాయ అభివృద్ధి కార్యక్రమాలను చూసి ప్రశంసించారు. చెన్నారావుపేట మహిళలు ఆర్థిక అభివృద్ధిలో, ప్రభుత్వ సంక్షేమ పథకాలు వినియోగించుకోవడంలో చురుకైన పాత్ర పోషిస్తున్నారని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నల్ల శ్రీవాణి, డిఆర్డిఓ కార్యాలయం నుండి లైసెనింగ్ పర్సన్ సుధాకర్, అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ ముక్కెర ఈశ్వర్, ఏపీవో అరుణ, కమ్యూనిటీ కోఆర్డినేటర్లు శ్రీలత, సుజాత, మంజుల, కట్టయ్య, ఉపాధి హామీ సిబ్బంది సురేందర్, సత్యానారాయణ సింగ్, ఫీల్డ్ అసిస్టెంట్లు, వివోఏలు, రెండు గ్రామాల గ్రామైక్య సంఘం అధ్యక్షులు, మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

'లీడ్ గ్రంథాలయ సేవలు అభినందనీయం'

నవతెలంగాణ-నర్సంపేట

తెలుగు రాష్ట్రాలలో లీడ్ గ్రంథాలయ విస్తరించడం అభినందనీయమని ప్రముఖ సాహితీవేత్త, బాల చెలిమి, దక్కన్ పత్రికల ప్రధాన సంపాదకులు దక్కన్ హెరిటేజ్ అకాడమీ చైర్మన్ మణికొండ వేదకుమార్ అన్నారు. పట్టణం లోని లీడ్ గ్రంథాలయాన్ని వేద కుమార్ సందర్శించారు. లీడ్ గ్రంథాల సేవలు రెండు తెలుగు రాష్ట్రాలకు స్ఫూర్తినిస్తున్నాయన్నారు. లీడ్ ఆధ్వర్యంలో నర్సంపేట ప్రాంతంలో బాల చెలిమి గ్రంథాలయాలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. లీడ్ వ్యవస్థాపకులు కాసుల రవికుమార్, శోభారాణి దంపతులకు పుస్తకాలను అందజేసి సన్మానించారు. ఈ సందర్భంగా హైదరాబాద్ యూ నివర్సిటీ ప్రొఫెసర్ కేపీ.రావు, ఆర్కియాలజిస్టు రాంరాజ్, విజ్‌డమ్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు ఎస్‌డీ.జావెద్, ఉపాధ్యాయులు రఘుపతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కాశివిశ్వేశ్వర ఆలయ ఈఓగా వెంకట్రావు


నవతెలంగాణ-కాశీబుగ్గ



కాశిబుగ్గలోని శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి దేవాలయం ఈవోగా గురువారం వెంకటరావు నియమితులయ్యారు. ఈ మేరకు గురువారం దేవాదాయ ధర్మాదాయ శాఖ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్, ఈవో వెంకట్రావు ఆలయ అభివ ద్ధి కమిటీ సభ్యులకు ప్రభుత్వ జీవో ప్రతిని చదివి వినిపించి దేవాలయంలోని 10 హుండీల తాళం చేతులను స్వాధీనం చేసుకుని ఆలయ బ్యాంక్ అకౌంట్ నంబర్ ను తీసుకెళ్లారు. కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ ప్రతినిధులు గోనె జగ దీశ్వర్, మండల శ్రీరాములు, బోడకుంట్ల వైకుంఠం, గుండేటి క ష?మూర్తి, ఐయ్య స్వామి, సముద్రాల పరమేశ్వర్, పాషికంటి రమేష్, డాక్టర్ ఈశ్వరయ్య, భాస్కర్, రోజా, జంగం రాజు, ఓం ప్రకాష్, మాధవి, రజిని, తదితరులు పాల్గొన్నారు.

డీడబ్ల్యుఓను కలిసిన నవతెలంగాణ సంక్షేమ సంఘం నాయకులు

నవతెలంగాణ-వరంగల్



నవ తెలంగాణ దివ్యాంగుల సంక్షేమ సంఘం, వరంగల్ జిల్లా కమిటీ స భ్యులు గురువారం వరంగల్ డీడబ్ల్యుఓ కార్యాలయంలో నూతనంగా విచ్చేసిన డీడబ్ల్యుఓ బి రాజమణి ని మర్యా దపూర్వకంగా కలసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం దివ్యాంగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎండి అజీమ్ మాట్లాడుతూ జిల్లాలోని వికలాంగుల సమస్యల గూర్చి వివరించి వాటిని పరిష్కరించుటలో క షి చేయాలని, జిల్లాలో ని బ్యాక్ లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, 2016 వికలాంగుల చట్టం గూర్చి అవగాహన కార్యక్ర మాలు ఏర్పాటు చేయాలని, కోఆర్డినేషన్ కమిటీని త్వరగా ఏర్పాటు చెయ్యాలని, జిల్లాకు ఒక వికలాంగుల భవనం మంజూరు చేయాలని తెలిపారు. ఈ కార్య క్రమంలో సంఘ వ్యవస్థాపకులు అంబటి రాజేందర్,జిల్లా అధ్యక్షులు బండి చక్ర పాణి, జిల్లా ప్రధాన కార్యదర్శి గై సతీష్ , జిల్లా కోశాధికారి బత్తిని రాజు మహిళా కార్యదర్శిలు అడ్లూరి వా సంగీ సునీత కమిటీ సభ్యులు దీకొండ సాయి తదితరులు పాల్గొన్నారు.

ప్రతీ ధాన్యం గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది

- **వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు**

నవతెలంగాణ - పర్వతగిరి



రైతులు తాము పండించిన పంటలో ప్రతీ ధాన్యం గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. వర్ధన్నపేట మండల పరిధి దమ్మన్నపేట గ్రామం నందు ఐకేపీ పౌర్ణమి గ్రామైఖ్య సంఘం ఆధ్వర్యంలో గురువారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రంను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన రైతులను ఉద్దేశించి మాట్లాడారు. రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని,రైతులు పండించిన ప్రతీ ధాన్యం గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందన్నారు.ఏ గ్రేడ్‌కు రూ. 2320, కామన్ రకానికి రూ.2300 ధర చెల్లిస్తుందని, రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దని సూచించారు. సన్న రకం ధాన్యానికి రూ.500 బోనస్ అందిస్తున్నట్లు ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం 17శాతం మాయిచ్చర్ ఉండాలని అన్నారు. కేవలం ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో మాత్రమే సన్నధాన్యానికి బోనస్ లభిస్తుందన్నారు. రైస్ మిల్లులో విక్రయాలకు బోనస్ వర్తించదని ప్రతి ఒక్క రైతుకు ఈ విషయంపై అవగాహన కల్పించాలని సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మౌలికసదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. రవాణ, హమాలీలు, గోనె సంచుల కొరత రాకుండా చూడాలని అన్నారు. అనంతరం ప్యాక్స్ ద్వారా రైతుకు ఐదు లక్షల రూపాయల రుణం మంజూరు చేయగా రైతుకు చెక్కు అందజేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు, తహసీల్దార్ విజయ్ సాగర్, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బొంపెల్లి దేవేందర్ రావు, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆబ్బిడి రాజిరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, గ్రామ పార్టీ అధ్యక్షుడు చిరబోయిన రాజు, ఐకేపీ అధికారులు, సిబ్బంది, మహిళా సంఘాల లీడర్లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఐకమత్యంతో సొసైటీనీ అభివృద్ధి చేసుకోవాలి : ఎమ్మెల్యే రేవూరి

నవతెలంగాణ-గీసుగొండ



సొసైటీని ఐకమత్యంతో అభివృద్ధి చేసుకొని రైతులకు అన్ని విధాల సహకరించాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. గీసుకొండ మండలంలోని ఊకల్ రైతు సేవ సహకార సంఘం పాలకమండలి, అధికారులతో అవగాహన కార్యక్రమానికి ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. రైతులకు లోన్లు ఇవ్వడమే కాదు వారికి కావాల్సిన వ్యవసాయ పనిముట్లు అందుబాటులోకి తీసుకురావాలి అని అన్నారు. సొసైటీని వ్యాపారం వలె చెయ్యొద్దని సొసై టీ సిబ్బందికి సూచించారు. . ఈ కార్యక్రమంలో డిసీవో నీరజ, ఎమ్మార్వో రియజొద్దీన్,చైర్మన్ బొమ్మల రమేష్, డిసివో నీరజ,ఎమ్మార్వో రియజొద్దిన్, నోడల్ ఆఫీసర్ కీరు నాయక్, సిఈవో రమేష్, చైర్మన్ బొమ్మల రమేష్, డైరెక్టర్లు పాల్గొన్నారు.

ప్రమాదకరంగా మూలమలుపులు

ప్రయాణికులకు తప్పని తిప్పలు

నవతెలంగాణ - నడికూడ



మండలంలోని ధర్మారం నుండి కౌకొండకు వెళ్లె దారిలో మూల మలుపులు అలాగే ప్రమాదకరమైన గుంతలు, ఏపుగా పెరిగిన చెట్ల పొదలతో ఎదురుగా వచ్చే వాహనాలు కనబడకుండా ప్రమాదకరంగా ఉంది. ప్రయాణికులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ప్రయాణం చేయాల్సిన పరిస్థితి నెలకొంది. గత సంవత్సరం ఈ మూల మలుపుల వద్ద యువకులు మ తి చెందిన సంఘటనలు లేకపోలేదు. సంబంధిత అధికారులు, నాయకులు ఎలాంటి ప్రమాదాలు జరగక ముందే ప్రత్యేక చొరవ తీసుకొని రోడ్డు మరమత్తులు చేయించి, ఏపుగా పెరిగిన చెట్లపొదలు తొలగించి మూల మలుపుల వద్ద సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని ప్రయాణికులు గ్రామస్తులు కోరుతున్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
2
హనుమకొండ
శుక్రవారం | అక్టోబర్ 25, 2024 | www.navatelangana.com

కలెక్టరేట్‌లో రాష్ట్ర బీసీ కమిషన్ బహిరంగ విచారణ

నవతెలంగాణ-సుబేదారి

నవంబర్ 2న శనివారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 వరకు హనుమకొండ కలెక్టరేట్‌లో రాష్ట్ర బీసీకమిషన్ చైర్మన్ అధ్వర్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లాలకు సంబంధించి బహిరంగ విచారణ కార్యక్రమం నిర్వహించనున్నామని హనుమకొండ కలెక్టర్ పి.ప్రావీణ్య తెలిపారు. తెలంగాణలో స్థానిక సంస్థల వారీగా కల్పించాల్సిన అవసరమైన రిజర్వేషన్ల దామాషాను అంశంపై ఉమ్మడి జిల్లా బీసీకులాల నుంచి సమస్యలు, ఇతర వాటిపై అభ్యర్థనలు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ వెనుకబడిన తరగతుల కమిషన్ చైర్మన్,సభ్యులు హాజరుకానున్నారు. రాష్ట్రంలోని స్థానిక సంస్థల వారిగా వెనుకబాటు తనం స్వభావం, ప్రభావాన్ని సమకాలీన క్షుణ్ణమైన అనుభవ పూర్వక విచారణ నిర్వహిస్తారని ఉమ్మడి వరంగల్ జిల్లాలోని అన్ని కులాలకు సంబంధించినటువంటి ఆసక్తి కలిగిన ప్రతినిధులు వారి కులాల్లోని సమస్యలు, రాజకీయ, సామాజిక, ఆర్థికపరమైన అభ్యర్థనలు, సలహాలు, ఆక్షేపణలను కమిషన్ చైర్మన్, సభ్యకార్యదర్శి పేరిట బహిరంగ విచారణ రోజున 6సెట్లకాపీలు అఫిడవిట్‌తో సమర్పించి హనుమకొండ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో ప్రత్యక్ష విచారణకు హాజరు కావలసినదిగా కలెక్టర్ కోరారు.

29న ఉపాధి కార్యాలయంలో జాబ్ మేళా

నవతెలంగాణ-సుబేదారి



ఈ నెల29న ఉపాధి కార్యాలయంలో నిర్వహించే జాబ్ మేళాను యువత సద్వినియోగం చేసుకోవాలని హనుమకొండ జిల్లా ఉపాధి కల్పన అధికారి ఎం.మల్లయ్య పేర్కొన్నారు. జిల్లా ఉపాధి కల్పన కార్యాలయము ఆధ్వర్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లాలోని నిరుద్యోగ యువకులకు మాత్రమే ప్రైవేట్ జాబ్‌లకు జాబ్ మేళా నిర్వహించబడుతుందన్నారు. టీమ్ లీజ్ సర్వీస్ లిమిటెడ్ కంపనీలో వేర్ హౌస్ అసిస్టెంట్, ప్యాకర్స్, సేల్స్ అసోసియేట్స్, క్యాషియర్ విభాగాల్లో 35 ఖాళీలు కాజీపేట, హనుమకొండల్లో ఉన్నాయన్నారు. 18 నుంచి 25 ఏళ్లలోపు, ఎస్ఎస్‌సి, ఇంటర్, డిగ్రీ కలిగిన యువకులు అర్హులని వేతనం రూ.12వేల నుండి రూ.12,900లు ఉంటుందన్నారు. అర్హత, ఆసక్తి గల వారు పదవ తరగతి ఒరిజినల్ సర్టిఫికెట్, ఆధార్, రెండు పాస్‌ఫోటోలు, బయోడేటాతో పాటు, విద్యార్హత జిరాక్స్ కాపీలతో ఈనెల 29 ఆదివారం ఉదయం 10.30 గంటలకు వరంగల్ ములుగు రోడ్ ప్రభుత్వ ఐటీఐ, ఉపాధి కార్యాలయంలో జరుగు జాబ్‌మేళాకు హాజరు కావాలన్నారు. వివరాలకు సెల్ 7893394393, 9948762077లో సంప్రదించాలని మల్లయ్య కోరారు.

పురుగుల మందు తాగి వృద్ధుడు మృతి

నవతెలంగాణ-ఆత్మకూరు



తీవ్రమైన కడుపునొప్పి భరించలేక పురుగుల మందుతాగి వృద్ధుడు మృతి చెందిన సంఘటన మండలంలోని అగ్రంపహాడ్‌లో జరిగింది. ఎస్ఐ కే.పరమేశ్వర్ కథనం ప్రకారం మండలంలోని అగ్రంపహాడ్ గ్రామానికి చెందిన జక్కుల కుమారస్వామి (65) భరించలేని తీవ్రమైన కడుపునొప్పి రావడంతో బుధవారం రాత్రి పురుగుల మందు సేవించి తీవ్ర అస్వస్థకు గురయ్యాడు. గమనించిన భార్య బంధువుల సహాయంతో వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. మెరుగైన చికిత్స కొరకు మహబూబాబాద్ జిల్లాలోని తొర్రూర్ ప్రైవేట్ హాస్పిటల్ లో చేర్పించారు. చికిత్స పొందుతున్న కుమారస్వామి బుధవారం రాత్రి మృతి చెందారు. ఆయన సతీమణి జక్కుల స్వరూప ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ప్రభుత్వంపై డీఎస్‌పీ ఉద్యమమే

నవతెలంగాణ-ఆత్మకూరు



రాష్ట్రంలో ఉన్న 90శాతం బీసీ, ఎస్సీ,ఎస్టీ వర్గాలకు ఉచిత విద్య, వైద్యం, భూమి, ఇల్లు, ఉపాధి వంటి కల్పించాలని డిమాండ్ చేస్తూ ప్రభుత్వంపై ధర్మ సమాజ్ పార్టీ ఉద్యమిస్తుందని ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మైదం రవి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ధర్మ సమాజ్ పార్టీ కార్యకర్తల మహా సమ్మేళనం కరపత్రాలను ఆయన ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లడుతూ నవంబర్ 3న హైదరాబాద్‌లో డిఎస్పి కార్యకర్తల సమ్మేళనం సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు సలీం పాషా, నాయకులు పరికి శివ,పెరుమండ్ల శ్రీనివాస్, సైలనీబాబాలు పాల్గొన్నారు.

హౌసింగ్ సొసైటీ అధ్యక్షులుగా కంది రవీందర్‌రెడ్డి

నవతెలంగాణ-ఆత్మకూరు



కాశిబుగ్గ కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ అధ్యక్షులుగా ఆత్మకూరు మండలంలోని కామారంకు చెందిన కంది రవీందర్‌రెడ్డి మూడవసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వరంగల్ జిల్లా కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ అధికారి నూతనంగా ఎన్నికైన కార్యవర్గాన్ని గురువారం వెల్లడించారు. నూతన అధ్యక్షులుగా కంది రవీందర్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా సామల వెంకటస్వామి, ప్రధాన కార్యదర్శిగా రాయపూరి కృష్ణమూర్తి కోశాధికారిగా పోతునాగిరెడ్డి, డైరెక్టర్లుగా గడ్డం సతీష్ కుమార్, గౌరిశెట్టి సంపత్, నర్సింగోజు నర్సింహ చారి, భేతి పద్మ, మహమ్మద్ కౌసర్ సుల్తానాలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షులుకంది రవీందర్ రెడ్డి మాట్లాడుతూ కోపరేట్ హౌసింగ్ సొసైటీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు. సభ్యులకు ఏ సమస్య వచ్చినా తను ముందు ఉంటానని తెలియజేశారు. తనపై నమ్మకంతో మూడోసారి అధ్యక్షపదవి కట్టబెట్టిన సొసైటీ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికీ గాయాలు

నవతెలంగాణ-శాయంపేట

వేగంగా వెళుతున్న ద్విచక్ర వాహనం ఆటోలోని బాలిక చేతిని ఢీకొనడంతో ఇద్దరికి తీవ్రగాయాలైన సంఘటన గురువారం రాత్రి చోటుచేసుకుంది. ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం మండలంలోని పత్తిపాకకు చెందిన ఆకునూరి రమేష్ శాయంపేట నుండి ఆటోలో కుటుంబ సభ్యులతో కలిసి ఇంటికి వెళుతుండగా శాయంపేట శివారులోని జీవన్‌నగర్ సమీపంలో ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనం ఆటో పక్కనుండి వెళ్తూ ఆటోలో కూర్చున్న ఆకునూరి కళ్యాణి కుడిచేతికి బలంగా తాకడంతో అదుపుతప్పి ద్విచక్ర వాహనం కిందపడిపోయింది. ఈ ఘటనలో కళ్యాణికి కుడి మోచేతికి గాయాలు కాగా, ద్విచక్ర వాహనం నడుపుతున్న వ్యక్తికి గాయాలయ్యాయి. ఎస్ఐ ప్రమోద్‌కుమార్, ఏఎస్ఐ కుమారస్వామి సంఘటనస్థలానికి చేరుకొని క్షతగాత్రులను 108లో వరంగల్ ఎంజీఎంకు తరలించారు.

ప్రభుత్వ క్షయ వైద్యశాలను పరిశీలించిన ఎమ్మెల్యే నాయిని

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



హనుమకొండ ప్రభుత్వఛాతి, క్షయ వైద్యశాలను వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రావీణ్యలు వైద్యశాలను సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా చికిత్స పొందుతున్న రోగుల హాజరు పట్టికను పరిశీలించారు. వైద్యశాలలో అందుతున్న సౌకర్యాలు, చికిత్స లను రోగులను అడిగితెలుకున్నారు. వివిధ జిల్లాలో నుండి రోగులు వస్తున్న నేపథ్యాన్ని వైద్యులు వివరించారు. పురాతనంగా ఉన్న భవనాల స్థానాల్లో ప్రభుత్వం నూతన భవన నిర్మాణాలకు నివేదికలు అందించాలని సంబంధిత అధికాలను ఎమ్మెల్యే ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో డీఎంహెచ్ఓ లలిత, ఆర్డీవో వెంకటేశ్వర్లు, ప్రసాద్, రాజశేఖర్, ఇంచార్జ్ సుపేరేండెంట్ సునీత, వైద్యులు సౌమ్య, దివ్య, దీక్షిత్, నర్సులు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు పెండింగ్‌లో ఉండకుండా చర్యలు చేపట్టాలి

- హనుమకొండ జిల్లా కలెక్టర్ పీ.ప్రావీణ్య



నవతెలంగాణ-సుబేదారి

అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లోచేపట్టిన అభివృద్ధి పనులు పెండింగ్‌లో ఉండకుండా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు. గురువారం కలెక్టరేట్‌లో ఏర్పాటుచేసిన సమావేశంలో అమ్మఆదర్శ పాఠశాల కమిటీల ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతిపై అధికారులతో సమీక్షించి జిల్లాలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టిన అభివృద్ధి పనులను గురించి సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో వసతుల కల్పనకు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఆధ్వర్యంలో చేపట్టిన పనులలో ఏవైనా పెండింగ్ ఉన్నట్లయితే వాటిని త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఎంపీడీవోలు, ఎంఈవోలు, ఏఈలు రెగ్యులర్ గా పాఠశాలలను సందర్శించి విద్యుత్తు, తాగునీటి సరఫరా, టాయిలెట్స్ నిర్మాణ పనులు పూర్తయ్యాయా లేదా అనేది తనిఖీ చేయాలన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో చేపట్టిన తాగునీటీ సరఫరా, విద్యుత్తు, టాయిలెట్స్ నిర్మాణ పనులు ప్రతీ పాఠశాలలో వందశాతం పూర్తి కావాలన్నారు. అనవసరమైన పనులు కాకుండా ప్రాధాన్యత కలిగిన పనులనే చేపట్టాలన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో పారిశుద్ధ్య నిర్వహణ, పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. వందశాతం ప్రతీ ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం విద్యార్థులకు అందించేలా ప్రధానోపాధ్యాయులకు ఎంఈవోలు తెలియజేయాలన్నారు.

ఈ సమావేశంలో డీఈవో వాసంతి, జిల్లా పరిషత్ సీఈవో విద్యాలత, డిఆర్డీవో నాగ పద్మజ, సిపిఓ సత్యనారాయణరెడ్డి, ఆర్అండ్‌బీ ఈఈ సురేష్ బాబు, ఎంపీడీవోలు, పంచాయతీరాజ్ ఏఈలు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

రైతులు కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి

నవతెలంగాణ-ఐనవోలు



రైతాంగ సంక్షేమమే ధ్యేయమే పనిచేస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న ధాన్యంకొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు అన్నారు. గురువారం మండలంలోని నందనం గ్రామ రైతుసేవా సహకార సంఘం లిమిటెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన ప్రతీ ధాన్యం గింజను ప్రభుత్వంధాన్యంకొనుగోలు కేంద్రాల్లో విక్రయించాలన్నారు. ఏ గ్రేడ్‌కు రూ.2320లు, కామన్ రకానికి రూ.2300 ధర చెల్లిస్తుందని, రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దని సూచించారు.సన్న రకం ధాన్యానికి రూ.500 బోనస్ అందిస్తున్నట్లు ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం 17శాతం మాయిశ్చర్ ఉండాలన్నారు. కేవలం ప్రభుత్వకొనుగోలు కేంద్రాల్లో మాత్రమే సన్నధాన్యానికి బోనస్ లభిస్తుందన్నారు. రైస్‌మిల్లుల్లో విక్రయాలకు బోనస్ వర్తించదని ప్రతి ఒక్కరైతుకు ఈ విషయంపై అవగాహన కల్పించాలని సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మౌలికసదుపాయాలకు ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. రవాణ, హమా లీలు, గోనెసంచుల కొరత రాకుండా చూడాలన్నారు.

అనంతరం ప్యాక్స్ ద్వారా మంజూరైన రూ.5లక్షల రుణంచెక్కు అందజేశారు. అలాగే రైతులకు ఎలాంటి సమస్యలు ఉన్న డయల్ యువర్ ఎమ్మెల్యే 8096107107కి కాల్ చేసి సమస్యలను పరిష్కరించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు, జిల్లా కిసాన్‌సెల్ అధ్యక్షుడు బొంపెల్లి దేవేందర్ రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బిడి రాజిరెడ్డి, బండి సంపత్ గౌడ్, మండల అధ్యక్షుడు సమ్మెట మహేందర్ గౌడ్, యూత్ అధ్యక్షులు మరుపట్ల రాజారాం, ప్రజాప్రతినిధులు, సొసైటీ డైరెక్టర్లు, నాయకులు కార్యకర్తలు, వ్యవసాయశాఖ అధికారులు, తహసిల్దార్ నోడల్ అధికారి తదితరులు పాల్గొన్నారు.

అభ్యాసం, ప్రేరణతో విజయం చేకూరుతుంది

నవతెలంగాణ-హసన్‌పర్తి



అభ్యాసం, ప్రేరణతో విజయం చేకూరుతుందని కిట్స్ కళాశాల ప్రిన్సిపాల్ అశోక్ రెడ్డి అన్నారు. ఒరాకిల్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ వారు 3 దశలలో ఇంటర్వ్యూలు నిర్వహించగా వరంగల్ కిట్స్ కళాశాల నుండి ఇద్దరు విద్యార్థులు ఆకాష్ పున్నం(సిఎస్ఇ), రాకేష్ మామిడి(సిఎస్ఎం)సంవత్సరానికి రూ.14.0 లక్ష ల ప్యాకేజీతో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లుగా ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ తెలిపారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.అశోకరెడ్డి మాట్లాడుతూ స్వీయ అభ్యాసం, స్వీయ ప్రేరణను అధ్యాపకులు విద్యార్థులకు అందించడం వలన ఈ విజయం చేకూరిందన్నారు. విద్యార్థులు తమ నిజసామర్థ్య నైపుణ్యాభివృద్ధిని పెంపొందించు కోవాలన్నారు. విజయానికి ప్రధానంగా అధ్యాపకుల బహుముఖ అంతర్గత శిక్షణ కార్యక్రమాలు, పరిశ్రమ నిపుణుల బాహ్య శిక్షణ కార్యక్రమాలు కారణ మని, వాటిని ఎప్పటికప్పుడు సాంకేతిక అవసరా లకనుగుణంగా నిర్వహిస్తున్నామన్నారు.

ఈ సందర్భంగా కిట్స్‌చైర్మన్, కెప్టెన్ వి.లక్ష్మీకాంతారావు, కోశాధికారి పి.నారాయణరెడ్డి, సతీష్‌కుమార్, సిఎస్ఇ విభాగం హెడ్‌పి నిరంజన్, సిఎస్ఎం విభాగం హెడ్ డాక్టర్ ఎస్.నర్సింహారెడ్డి,డీన్ ట్రైనింగ్, ప్లేస్ మెంట్స్ ప్రొఫెసర్ వై.పురందర్, టిపిఓ డాక్టర్ టి.చంద్రబాయి, కార్పొరేట్ రిలేషన్స్ మేనేజర్ ఇ.కిరణ్‌కుమార్, పృథ్వీరాజ్, కెమిస్ట్రీ అసోసియేట్ ప్రొఫెసర్, పిఆర్ఓ ప్రభాకరాచారి, విద్యార్థులను అభినందించారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మౌలిక వసతుల కొరత

నవతెలంగాణ-బచ్చన్నపేట



ఖరీఫ్, సీజన్లు రాగానే రైతులను ఏరకంగా మోసపుచ్చాలా అన్నట్టుగా ప్రభుత్వాన్ని నడిపే నాయకులు, అలాగే కింది స్థాయి నుండి పై స్థాయి వరకు ఉన్న అధికారులు ఏదో చేస్తాం అన్నట్టుగా ఉంటారే తప్ప రైతుల పడుతున్న ఇబ్బందులను చూసేవారు కరువైతున్నారు. రైతులు పండించిన సరుకులను కొన డానికి ఐకెపి సెంటర్లకు తీసుకు వస్తున్న రైతులకు, వారి కష్టాన్ని తూకం వేసే కార్మికులకు సెంటర్లలో ఇబ్బందులు కలగకుండా చూడడానికి ముందస్తు గానే మార్కెట్ యార్డులను శుభ్రం చేసి, అక్కడ కావలసిన నిత్య అవసరాలైన తాగునీరు, చేతులు శుభ్రం చేసుకోవడానికి ఉపయోగించే నీటి సౌకర్యాలు, అ లాగే మార్కెట్ యార్డులకు వచ్చే మహిళలకు సైతం కాల కత్యాలు తీర్చుకోవడానికి తీసుకోవలసిన జాగ్రత్తలు తీసుకొని రైతులకు ఇబ్బందులు కలగకుండా చూసే బాధ్యత సంబంధిత అధికారులపై ఉండాల్సిందే. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడి పది నెలలు గడుస్తుంది. ఇప్పటికి ఈ ప్రభుత్వం వచ్చాక రబీ ఖరీఫ్ సీజన్లో రైతుల నుండి ధాన్యం సేకరించే విధంగా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసి రైతుల నుండి ధాన్యాన్ని సేకరించి వాళ్ళ బ్యాంకుఅకౌంట్లో డబ్బులు కూడా జమ చేసింది.

బచ్చన్నపేట మండల పరిధిలో ఐకెపి ద్వారా 9 సెంటర్లు, పిఎసిఎస్ ద్వారా 12 సెంటర్ల ద్వారా ధాన్యాన్ని కొనుగోలు చేస్తుంది. ధాన్యాన్ని సేకరిస్తున్నప్పటికీ సెంటర్లలో కల్పించే వసతులు మాత్రం అంతంత మాత్రమే అని చెప్పవచ్చు.ఐకెపి కేంద్రం ఏర్పాటు చేసన మార్కెట్ యార్డులో గతంలో బోర్ వేసినప్పటికీ ఆ బోరుని పట్టించుకోకపోవడంతో అది పూర్తిగా పాడై శిథిలావస్థకు చేరుకుంది. కనీసం ఆ బోర్న్ నైనా రిపేరు చేసి రైతులకు అందిస్తే బాగుండు అని పలు రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. కాలకత్యాలు తీర్చుకోవడానికి నీటి కరువు ఉన్న మోటార్ను నైనా రిపేర్ చేస్తే బాగుండు: రైతు మల్లయ్య ఐకెపి సెంటర్కు గత మూడు రోజుల కిందట సెంటర్లో ధాన్యాన్ని ఆరబోసినానని సెంటర్లో ప్రొద్దున నుండి సాయంత్రం వరకు ఉండాల్సి వస్తుందని ఈ మధ్యకాలంలో కాలకత్యాలు తీర్చుకోవడానికి కూడా నీటి సౌకర్యం లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఇప్పటికైనా కాలకత్యాలు తీర్చుకోవడానికి నీటి సౌకర్యం కల్పించాలని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

నీటి వసతి లేక ఇబ్బందులు పడుతున్నాం :



పెంటయ్య, హమాలీ సంఘం అధ్యక్షుడు

ప్రతి రబీ ఖరీఫ్ సీజన్లో ఐకెపి సెంటర్కు అధికంగా ధాన్యం వస్తుందని దీనితో ఉదయం ఏడు గంటల వరకే సెంటర్కు చేరుకుని రైతులు పండించిన ధాన్యాన్ని సకాలంలో తూకం వేసి అట్టి ధాన్ని సేకరించిన ధాన్యాన్ని మిల్లులకు పంపించే వరకు సెంటర్లోని ఉండాల్సి వస్తుందని ఎండాకాలం అయితే రాత్రి పది అయినా ఇక్కడే ఉండాల్సి వస్తుందని హమాలీలు ఏనుముల ఐలయ్య, ఎనుముల లింగయ్య, ఇనుముల శీను, ఎర్ర కనకయ్య, బండార్ కొమురయ్య, ఏనుగుల గణేష్‌లు ఆందోళన వ్యక్తం చేశారు.

మరుగుదొడ్లు, తాగునీటి వసతి కల్పిస్తాం :



వినీత, డీపీఎం

కొనుగోలు కేంద్రాల్లో ప్రతిరోజు తాగునీటి కొరకు ఫిల్టర్ వాటర్ క్యాన్లు తెప్పిస్తున్నామని, అలాగే ఇకముందు కూడా త్రాగడానికి కడుక్కవడానికి కావలసిన నీటి సౌకర్యం ఏర్పాటు చేసే విధంగా కృషి చేస్తామని అక్కడ కొనుగోలు చేసే సభ్యులకు తెలియపరచి అందుబాటులో విధంగా చూస్తామని అన్నారు.

నిర్ణీత వ్యవధిలోగా లక్ష్యాలను సాధించాలి

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

ఉపాధిహామీ, నర్సరీలు, స్వచ్ఛ భారత్ మిషన్, ప్లాస్టిక్ వెస్ట్ మేనేజ్మెంట్, మహిళా శక్తి తదితర అంశాలలో నిర్దేశించుకున్న లక్ష్యాలలో ప్రగతి సాధించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషాషేక్ అధికారులను ఆదేశించారు. జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న వివిధ పథకాల ప్రగతిని సంబంధిత అధికారులతో గురువారం కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్‌తో కలెక్టర్ కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో 100 శాతం ప్రగతి సాధించాలన్నారు.దివ్యాంగులకి కూడా అవకాశం కల్పించాలన్నారు. ఈ జి ఎస్ పనులకు సంబంధించి వేతనాల చెల్లింపులలో జాప్యం చేయరాదన్నారు. నర్సరీ ల లక్ష్యాలను సాధించేందుకు స్థానికంగా వినియోగించే మొక్కలను పెంచాలన్నారు.స్వచ్ఛ భారత్ మిషన్ పథకం కింద ఇంటింటికి సోక్ పిట్లు, మరుగుదొడ్లు తప్పనిసరిగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రధా నంగా పాఠశాలల్లో ఎంఆర్సి సెంటర్స్ లలో గుర్తించి నిర్మించేందుకు చర్యలు తీసు కోవాలన్నారు. మహిళా శక్తి పథకం లో బ్యాంకు లింకేజీ రుణాలు త్వరితగతిన మంజూరు కొరకు మండల స్థాయిలో సమావేశం ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ సీఈవో మాధురి షా, డిఆర్‌డిఏ పిడి వసంత, డిప్యూటీ సీఈవో సరిత, అదనపు డిఆర్డీఏ పీడీలు శ్రీనివాస్, చంద్రశేఖర్, ఎంపీడీవోలు, ఎంపిఓలు, ఏపీఎంలు తదితరులు పాల్గొన్నారు.

సీఐని ఉద్యోగం నుంచి తొలగించాలి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

బాలికపై లైంగిక వేధింపులకు పాల్పడిన సీఐ రవికుమార్‌పై విచారణ చేసి, ఉద్యోగం నుంచి తొలగించాలని డీవైఎఫ్ఐ యంగ్ ఉమెన్స్ జిల్లా నాయకురాలు సిహెచ్.శిరీష డిమాండ్ చేశారు. సభ్యసమాజం తలదించుకునే విధంగా రక్షకభటులే రాక్షసులుగా వ్యవహరించడం సిగ్గుచేటన్నారు. సమాజంలో మహిళలు, విద్యార్థినీలు, యువతులపై జరుగుతున్న వేధింపులు, అత్యాచారాలు, దాడులను అరికట్టాల్సిన పోలీసులే లైంగిక దాడులకు పాల్పడడం దుర్మార్గమన్నారు. ఉన్నతస్థాయిలో ఉన్న పోలీస్‌అధికారులే ఇలాంటి చర్యలకు పాల్పడుతుంటే ఇంకా మహిళలకు రక్షణ ఏదని, మహిళలు ఎక్కడ చెబితే న్యాయం జరుగుతుందని ఆశిస్తున్నారో అక్కడే అన్యాయానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రోజురోజుకు సమాజంలో మహిళలకు రక్షణ లేకుండా పోతుందని, చాలాచోట్ల మహిళల పట్ల రాక్షసుల్లాగా వ్యవహరిస్తున్నారని దాడులకు పాల్పడుతున్న వారిని శిక్షించాల్సిన పోలీసులే, లైంగిక వేధింపులకు పాల్పడడం సిగ్గుమాలిన చర్య అన్నారు. మహిళలు, యువతుల పై వేధింపులకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకొని ఉద్యోగాల నుంచి డిస్మిస్ చేయాలని డిమాండ్ చేశారు.

మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్‌లో ఆభరణాల ప్రదర్శన

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ హన్మకొండ షోరూంలో 'అద్వితీయమైన బ్రాండెడ్ ఆభరణాల ప్రదర్శన' నిర్వహించారు. ఈ ప్రదర్శనలో భాగంగా బంగారం, వజ్రాభరణాలు,జాతిరత్నాభరణాలను ప్రదర్శించారు. ఈ ఆభరణాలు అద్వితీయమైన కళానైపుణ్యతతో అంతులేని హుందాతనంతో కూడినవని నగిషీ చెక్కిన ప్రతి ఆభరణం తయారు చేసిన వారి అనుభవం ఇంకా కళాత్మకతకి నిదర్శనంగా నిలుస్తోంది. ఈ అద్వితీయమైన బ్రాండెడ్ ఆభరణాల ప్రదర్శనని ముఖ్య అతిథులు, మెంబెర్స్, ఉన్నత అధికారులు, శ్రేయోభిలాషుల సమక్షంలో ప్రారంభించారు. మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ టీం స్టోర్ డైరెక్టర్ అజీష్ అహ్మద్ మాట్లాడుతూ అద్వితీయమైన బ్రాండెడ్ ఆభరణాల ప్రదర్శనలో ప్రత్యేక ఆకర్షణలుగా మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ నిలుస్తాయన్నారు. ఈ ప్రదర్శన వరంగల్లో అక్టోబర్ 24 నుండి నవంబర్ 2వరకు నిర్వహించనున్నామన్నారు. ఈ కార్యక్రమంలో స్టోర్ మార్కెటింగ్ మేనేజర్ వంశీ, స్టోర్ మేనేజర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సులో మహిళ మృతి

నవతెలంగాణ-కమలాపూర్

జ్వరంతో బాధపడుతున్న తన భార్యను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తీసుకువెళ్లి తిరిగి ఆర్టీసీ బస్సులో ఇంటికి తీసుకు వస్తుండగా బస్సులోనే ప్రాణాలు వదిలిన విషాద ఘటన కమలాపూర్ మండలం వంగపల్లిలో బుధవారం చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం వంగపల్లికి చెందిన అంకిళ్ల కవిత (36) నాలుగు రోజులుగా జ్వరంతో బాధపడుతుండగా చికిత్స నిమిత్తం వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తీసుకువెళ్లి తిరిగి ఆర్టీసీ బస్సులో వస్తున్న క్రమంలో గ్రామానికి రాగానే భార్యను లేపడంతో ఎంతకీ లేవకపోవడంతో మృతి చెందినట్లు నిర్ధారించుకొని భర్త కన్నీటి పర్యంతమయ్యాడు. కనీసం నిలువ నీడ లేక పూట గడవని దయనీయ స్థితిలో కుటుంబం ఉందని, మృతురాలికి భర్త, ఒక కూతురు, ఇద్దరు కుమారులు ఉన్నారన్నారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఒడితల ప్రణవ్‌బాబు మృతుని కుటుంబాన్ని అన్నివిధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. మతుని కుటుంబానికి రూ.5 వేలు ఆర్థిక సాయం అందించారు.

హౌజుబుజుర్గులో మహిళపై వీధికుక్క దాడి

నవతెలంగాణ-ఆత్మకూరు

వీధికుక్కల దాడిలో మహిళా గాయపడిన సంఘటన ఆత్మకూరు మండలంలోని హౌజుబుజుర్గులో చోటుచేసుకుంది. గురువారం హౌజుబుజుర్గు గ్రామంలోని మైనార్టీ కాలనీలో షేక్ హుస్సేన్‌బీ తన ఇంటి ముందు పనులు చే సుకునే క్రమంలో వీధి కుక్క ఆమెపై ఒక్కసారిగా దాడి చేయడంతో చేతికి గాయమైంది. దీంతో ఆమె కేకలు వేయగా కుటుంబ సభ్యులు స్పందించి కుక్కను కర్రలతో కొట్టగా మహిళను వదిలి పారిపోయింది. గాయాన్ని గమనించిన కుటుంబీకులు చికిత్సకోసం ఆత్మకూరు పీహెచ్‌సీకి తరలించారు. గతంలో 'నవతెలంగాణ'లో హౌజుబుజుర్గు గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కథనం ప్రచురించ డం జరిగింది. అయినా సంబంధిత పంచాయతీ ,అధికారులు పట్టించుకోవడం వల్లనే ఈ సంఘటన జరిగిందని గ్రామ ప్రజలు అధికారులపై ఒకింత ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా గ్రామ ప్రత్యేక అధికారి ,కార్యదర్శి లు స్పందించి గ్రామంలో వీధి కుక్కలు లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు అధికారులను కోరారు.

వీధి కుక్క దాడి సంఘటనపై గ్రామ పంచాయతీ కార్యదర్శి అరుణ ను వివరణ కోరగా జరిగిన సంఘటనను ఉన్నత అధికారులను తెలియపరచడం జరిగింది. వారి ఆదేశాల మేరకు వీధి కుక్కల నియంత్రణకు తగు చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు.

నూతన వీసీని కలిసి బీఆర్ఎస్‌వీ నాయకులు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



కాకతీయ విశ్వవిద్యాలయ నూతన ఉపకులపతిగా నియమితులైన ప్రొఫెసర్ ప్రతాప్ రెడ్డిని కేయూ బీఆర్ఎస్‌వీ ఇంచార్జి జెట్టి రాజేందర్, అధ్యక్షుడు బైరపాక ప్రశాంత్‌ల ఆధ్వర్యంలో విద్యార్థుల బృందం మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపాలని వీసీ కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు డాక్టర్ పాలమకుల కొమురయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాచర్ల శరత్ చంద్ర, హనుమకొండ జిల్లా కో ఆర్డినేటర్ డాక్టర్ ఆరూరి రంజిత్, విద్యార్థి నాయకులు కందికొండ తిరుపతి, గొల్లపెల్లి వీరు, కొనుకటి ప్రశాంత్, పిన్నింటి విజయ్ కుమార్, రత్నం అశోక్, రోహిత్, ధర్మరాజు తదితరులు పాల్గొన్నారు.

దర్గాను సందర్శించిన ఎమ్మెల్యే జిఎస్ఆర్

నవతెలంగాణ-శాయంపేట



మండలంలోని గోవిందాపూర్ గ్రామ శివారులోని వాహెద్ నగర్ లోని హజ్రత్ సూఫీ మహమ్మద్ ఖాజా మొహీనుద్దీన్ అజ్మీరి దర్గాను గురువారం రాత్రి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు సందర్శిం చి దర్శించుకున్నారు. దర్గా పీఠాధిపతి ఖాజా ఫరీదోద్దీన్ ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. దగ్గర లోపల ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యేను పీఠాధిపతి పూలమాలవేసి శాలువాతో సత్కరించారు. స్వీట్లు తినిపించారు. దర్గా అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి, పరకాల ఏఎంసి వైస్ చైర్మన్ మారపల్లి రవీందర్, డైరెక్టర్ శానం కుమారస్వామి, మాజీ జెడ్పిటిసి చల్లా చక్రపాణి, మాజీ సర్పంచ్ జిన్నా రాజేందర్, మాజీ ఉపసర్పంచ్ కుక్కల బిక్షపతి, నాయకులు చిందం రవి, కుడ్లే సుధాకర్ రావు, చింతల రవిపాల్, మారపల్లి కట్టయ్య, చందనాల సునీల్ పాల్గొన్నారు.

క్షేత్రస్థాయిలో అధికారులు పర్యటించాలి

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



నవతెలంగాణ-భూపాలపల్లి

ప్రభుత్వ విద్యాలయాల్లోని ప్రతి విద్యార్థికీ నాణ్యమైన భోజనం అం దించేలా మండల ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటనలు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ మండల ప్రత్యేక అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలు, పల్లె ప్రకృతి వనాలు, రహ దారుల వెంబడి పిచ్చి మొక్కలు తొలగింపు, స్వచ్ఛదనం-పచ్చదనం, మొక్క ల సంరక్షణ చర్యలు, అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు, తదితర అంశాలపై గురువారం మండల ప్రత్యేక అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి శు క్రవారం ఫుడ్ విత్ చిల్డ్రన్ కా ర్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనాలు చేయాలని అధికారులను ఆదేశించారు. మండల పర్యటనలో తప్పని సరిగా హాస్టల్స్, పాఠశాలలు తనిఖీ చేయాలని అన్నారు. మెనూ, నాణ్యతా ప్రమా ణాల్లో లోపాలుంటే తన దృష్టికి తీసుకురావాలని, పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. రహదారులు వెంబడి పెరిగిన పిచ్చి మొక్కలు తొలగించి పరిశు భ్రం చేయాలని ఆదేశించారు. మొక్కల సంరక్షణకు ప్రతి శుక్రవారం నీళ్లు పోసే కార్యక్రమాన్ని చేపట్టాలని ఆదేశించారు. మండలాల్లో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాలను పరిశీలించాలని తెలిపారు. ఇంటింటి నుండి సేకరించిన వ్యర్థాలను డంపింగ్ యార్డ్ లో వర్మి కంపోస్ట్ తయారు చేసేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పల్లె ప్రకృతి వనాలు ని ర్వహణా లోపం వల్ల అపరిశుభ్రంగా మారాయని అన్నారు. తాను గురు వారం కాళేశ్వరంలో పల్లె ప్రకృతి వనం పరిశీలించాలని, పిచ్చి మొక్కలతో నిరుపయోగంగా ఉందని, వినియోగంలోకి తెచ్చే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ టెలీ కాన్ఫరెన్స్‌లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు

భూపాలపల్లి డీఎస్పీ ఏ సంపత్‌రావు

నవతెలంగాణ-చిట్యాల



చిట్యాల, టేకుమట్ల మండలాల పరిధి మానేరు పరివాహక ప్రాంతంలో అక్రమంగా రాత్రిపూట ఇసుక తరలిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. గురువారం చిట్యాల తహసిల్దార్ హేమ, చిట్యాల సిఐ మల్లేష్, ఎస్ఐ శ్రావణ్ కుమార్ రెవెన్యూ, పోలీస్ సిబ్బందితో కలిసి కాల్వపల్లి కలికోట ప్రాంతాలలో పరిశీలించారు. ప్రభుత్వ ఉత్తర్వులకు అనుగుణంగా తమ తమ అవసరాలకు ఇసుక వాడుకోవాలని అంతేకానీ అక్రమంగా లాభా ర్జన ధ్యేయంగా వ్యాపారం చేస్తే క్రిమినల్ కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వాహనాలకు తప్పనిసరిగా నంబర్ ప్లేట్ నిబంధనలు ప్రకారం బిగించుకోవాలని డ్రైవర్ లైసెన్స్ కలిగి ఉండాలని ఇన్సూరెన్స్ తప్పకుండా తీసుకోవాలని సూచించారు. లేదంటే వాహనాలను సీజ్ చేసి ఎంవీ ఆక్ట్ ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. పరిమిషన్లు లేకుండా ఇసుక రవాణా చేసేసినా చర్యలు ఉంటాయని హెచ్చరించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

గుణాత్మక విద్యనందించాలి

కమ్యూనిటీ మొబిలైజేషన్ ఆఫీసర్ సామల రమేష్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



విద్యార్థులకి ఉన్నతమైన విలువలు కలిగిన గుణాత్మకమైన విద్యను అందించాలని, ఉపాధ్యాయులను కమ్యూనిటీ మొబిలైజేషన్ ఆఫీసర్ సామల రమేష్, జిల్లా ఉమ్మడి పరీక్షల బోర్డు అసిస్టెంట్ సెక్రటరీ శనిగరపు భద్రయ్య కోరారు. గురువారం ఎస్ఏ-1 పరీక్షల సందర్భంగా భూపాలపల్లి మండలం లోని జిల్లా పరిషత్ హై స్కూల్ జంగేడు కస్తూర్బా గాంధీ బాలికల విద్యా లయం, శ్రీ చైతన్య హై స్కూల్, మైనారిటీ విద్యాలయాల పరీక్షల నిర్వహణను సామల రమేష్, శనిగరపు భద్రయ్య కలిసి పరిశీలించి ఆయన మాట్లాడారు. విద్యార్థులు ఉపాధ్యాయుల సూచనలు పాటించాలని కోరారు. నవంబర్ 2న పరీక్ష జవాబు పత్రాలను మూల్యాంకనంచేయాలని అన్నారు. నవంబర్ 5న విద్యార్థుల యొక్క మార్కులను ఆన్లైన్లో అప్లోడ్ చేయాలని, నవంబర్ 16న తల్లిదండ్రులు-టీచర్ల సమావేశాన్ని నిర్వహించి ప్రోగ్రెస్ కార్డ్స్ పంపిణీ చేయాలని సూచించారు. కార్యక్రమంలో జంగేడు ప్రధానోపాధ్యాయులు చిలువేరు అశోక్, ప్రధానోపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

రాపల్లికోటలో వైద్యారోగ్య శిబిరం


నవతెలంగాణ-మహదేవపూర్



మహాదేవపూర్ మండల పరిధి అంబటిపల్లి పీహెచ్‌సీ వైద్యులు జగదీష్ కన్నా ఆధ్వర్యంలో గురువారం సూరారం ఆరోగ్య ఆయుష్మాన్ మం దిర్‌లోని రాపల్లికోట గ్రామంలో వైద్యారోగ్య శిబిరం నిర్వహించారు. జ్వర పీడితులు, ఇతర సమస్యలున్న వారికి పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ అత్యవసర పరిస్థితుల్లో సమీపంలోని ఆరోగ్య సిబ్బందికి సమాచారం అందించాలని అన్నారు. ఎమర్జెన్సీ కొరకు 108 వాహనం ఉపయోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో హెల్త్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ సోనాజి, హెల్త్ సూపర్వైజర్ మాశుక్ అలీ, హెల్త్ అసిస్టెంట్ సత్యనారాయణ, ఏఎన్ఎం కనకదుర్గ,ఏఎన్ఎం శైలజ, ఆశాలు శారద పాల్గొన్నారు.

నిత్య జాతీయ గీతాలాపన ఆవిర్భావ దినోత్సం


నవతెలంగాణ-గణపురం



మండలంలోని చెల్పూర్ గ్రామంలోని శ్రీశ్రీనివాస వర్తకసంఘం ఆధ్వర్యంలో గురువారం నిత్యా జాతీయ గీతాలపన ఆవిర్భావ దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా చిట్యాల సీఐ మల్లేష్ గణ పురం ఎస్ఐ అశోక్ పాల్గొని మాట్లాడారు. వర్తక సంఘం ఈ కార్యక్రమం చేపట్టడం అభినందనీయమన్నారు. అనంతరం ఎంజీఎం పాఠశాల విద్యార్థులతో ర్యాలీ తీసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కావాటి రజితరవీందర్, మాజీ సర్పంచ్ నడిపెల్లి మధు సూదన్‌రావు, కొత్త పద్మా వెంకన్న, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తల్లిదండ్రుల సమావేశం

నవతెలంగాణ-మహదేపూర్



మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కళాశాల ప్రిన్సిపాల్ నరసయ్య అధ్యక్షతన గురువారం తల్లిదండ్రుల సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. భూపాలపల్లి జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ ఆఫీసర్ వెంకన్న హాజరై మాట్లాడారు. ఫిబ్రవరిలో ప్రాక్టికల్స్, మార్చిలో థియరీ ఎగ్జామ్స్ ఉంటాయని అన్నారు. పరీక్షలన్నింటికీ హాజరై మంచి ఫలితాలు సాధించా లని తెలిపారు. డిసెంబర్‌లో సిలబస్, ఎంసెట్ క్లాసులు పూర్తి చేసి జనవరి నుండి రివిజన్ క్లాసులు నిర్వహించాలని అధ్యాపకులకు సూచించారు. యు వత వ్యసనాలకు బానిస కాకుండా క్రమశిక్షణతో చదువుకొని ఉన్నతంగా రా ణించాలన్నారు. ప్రిన్సిపల్ నర్సయ్య మాట్లాడుతూ గత విద్యా సంవత్సరం 100శాతం ఉత్తీర్ణత సాధించినట్టు చెప్పారు. ఈ విద్యా సంవత్సరం కూడా మంచి ఫలితాలను సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు అబ్దుల్ ఘని, ప్రసాద్, సమ్మయ్య, సదాశివ్, సంధ్య, రమేష్, సదానందం శ్వేత రమాదేవి, శైలజ, పిన్నయ్య, పోచయ్య, నాగలక్ష్మి లైబ్రేరియన్ సునీల్ , బోధనేతర సిబ్బంది లక్ష్మణ్, రమాకాంత్, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

లీకేజీలతో మిషన్ భగీరథ నీరు వృధా.. పట్టించుకోని అధికారులు

నవతెలంగాణ-గణపురం



గణపురం మండల కేంద్రం కొత్తపల్లి వడ్ల కాలనీ క్వాటర్స్ సమీపంలో రెండు రోజులుగా మిషన్ భగీరథ నీరు లీకేజీతో వృధాగా పోతోంది. మిషన్ భగీరథ అధికారులు పట్టించుకోకపోవడంతో నీళ్లు కలుషితమై అనారోగ్యం బారీన పడే ప్రమాదం ఉందని స్థానిక కాలనీవాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వృధా నీరు నిలిచి పందులు, కుక్కలకు నివాసాలుగా మారి సమస్యలు తలెత్తుతున్నాయని వాపోతున్నారు. మిషన్ భగీరథ పైపులైన్ ద్వారా బుద్ధారం, కొండాపురం, సీతారాంపురం, అప్పయ్యపల్లి, తదితర గ్రామాలకు నీరు సరఫరా అవుతోంది. ఆ నీళ్లు మొత్తం కలిషితం కావడంవల్ల నాలుగు గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి లీకేజీలకు మరమ్మతులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

సొంతింటి కల నెరవేరేనా ?

- ఇందిరమ్మ ఇళ్లపై లబ్ధిదారుల ఆశలు
- నియోజకవర్గానికి 3,500 ఇళ్లు
- కొనసాగుతున్న కమిటీల నియామకం
- ఏకపక్షంగా వేస్తున్నారని నాయకుల్లో, ప్రజల్లో ఆందోళన

నవతెలంగాణ-మల్హర్‌రావు



ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్లను అందజేసేందుకు శ్రీకారం చుట్టింది. ఒక్కో నియోజకవర్గానికి 3,500 ఇళ్లను కేటాయిం చింది. లబ్ధిదారుల ఎంపిక కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇంది రమ్మ కమిటీలను వేయాలని ఇటీవలె జిల్లా కలెక్టర్లకు ఆదే శాలు జారీ చేసింది. దీంతో అధికారులు గ్రామాల్లో, మున్సి పాలిటీల్లో ఇందిరమ్మ కమిటీలు వేసేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటు న్నారు. ఈ కమిటీల్లో కేవలం కాంగ్రెస్ పార్టీకి చెందిన కార్యకర్తలకు మాత్రమే ప్రాధాన్యత ఇస్తు న్నారనే ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో లబ్ధిదారుల్లో ఆం దోళన నెలకొంది. ప్రజా ప్రభుత్వంలోనైనా సొంతింటి కల నెరవేరుతొందా అనే సందేహం ఆశవాహుల్లో మొదలైంది.

గ్రామ ప్రత్యేకాధికారి చైర్మన్‌గా...

ఒక్కో నియోజకవర్గానికి 3,500 ఇళ్లను కేటాయిం చారు. ఈ ఇళ్లకు సంబంధించి ఏడుగురు సభ్యులతో కూడిన ఇందిరమ్మ కమిటీ వేయనున్నారు. ఈ కమిటీలకు గ్రామాల్లో సర్పంచ్ చైర్మన్ గా ఉంటారు. అయితే ప్రస్తుతం సర్పంచ్ లేకపోవడంతో గ్రామ ప్రత్యేకాధికారి చైర్మన్ గా, పంచాయతీ కార్యదర్శి కన్వీనర్, ఇద్దరు డ్వాక్రా గ్రూపు మహిళలు, మరో ముగ్గురు గ్రామ అభివ ద్ధిలో కీలక పాత్ర పోషించేవారు ఉండనున్నారు. మండలంలో మొత్తం 15 గ్రామపం చాయతీలు, 126 వార్డులు ఉన్నాయి.

కమిటీలపై భిన్నాభిప్రాయాలు...

గ్రామాల్లో నియమిస్తున్న ఇందిరమ్మ కమిటీలపై రాజకీయ నాయకుల్లో, ప్రజల్లో భిన్నాభిప్రాయాలు వ్యక్తమ వుతున్నాయి. ఇందులో గ్రామస్తులకు సంబంధం లేకుండా కాంగ్రెస్ నాయకులు తమకు నచ్చిన పేర్లను రాసుకుంటు న్నారనే ఆరోపణలు వస్తున్నాయి. వీటిపై ఇదివరకే చాలా గ్రామాల్లో అధికారులకు విన్నవించారు.ప్రజా మోదం మేరకు కమిటీలను ఎన్నుకో వాలని ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఏకపక్షంగా కమిటీలో వారికి నచ్చిన పేర్లను రాసుకోవడం వల్ల నిజమైన అర్హులు నష్టపోతారనే ఆరోపణలు వస్తున్నాయి.

చిన్న పూరిల్లుతో ఇబ్బంది పడుతున్నాం..

మల్లెవెన లక్ష్మయ్య ....కూలి



మొదటి నుంచి మాది నిరుపేద ఉమ్మడి కుటుంబం నాకు 15 ఏళ్ల క్రితం వివాహం జరిగింది. అయితే మాకు ఉన్న పూరిల్లు చిన్నది కావడంతో మా తల్లి,తమ్ముడు, నా కుటుంబం అంధరం ఉమ్మడిగా ఉండాలంటే ఇబ్బందులకు గురివుతున్నాం. గత ప్రభుత్వంలో డబుల్ బెడ్రు%శీ% ఇల్లు వస్తాదంటే ఆశ పడ్డాము. కానీ రాలేదు.కనీసం ప్రజా ప్రభుత్వంలో అయిన ఇందిరమ్మ ఇల్లు రావాలని ప్రభుత్వాన్నీ, అధికారులను కోరుతున్నాం.

ఏకపక్షంగా కమిటీల ఏర్పాటు

అక్కల బాపు యాదవ్, ప్రజా సంఘాల నాయకుడు



మండలంలో ఇందిరమ్మ కమిటీలను ఏకపక్షంగా నియమిస్తు న్నారు. కేవలం ఒక పార్టీకి సంబంధించిన వారిని మాత్రమే కమిటీల్లో నియమించుకుంటున్నారు.. ఇది మంచిది కాదు. కమిటీలను ఏకపక్షంగా ని యమించుకోవడంతో అసలైన లబ్ధిదారులకు అన్యాయం జరుగుతుంది. ప్రజల సమక్షంలోనే కమిటీలను ఎన్నుకోవాలి. ఈ విషయాన్ని మంత్రి శ్రీదర్ బాబు దృష్టికి కూడా తీసుకెళ్లాం.

ఇబ్బందులు తలెత్తకుండా సౌకర్యాలు కల్పించాలి: జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

నవతెలంగాణ-మహదేవపూర్



ఇబ్బందులు తలెత్తకుండా సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. గురువారం మహదేవ్ పూర్ మండలం కాళేశ్వరం దేవాలయ కార్యనిర్వహణాధి కారి కార్యాలయంలో కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధిపై దేవదాయ, రెవెన్యూ, పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గత నెలలో దేవాదాయశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, దేవాదాయ, పౌర సంబంధాల శాఖ కమిషనర్ హనుమంతరావు దేవాలయ అభివృద్ధికి ప్ర ణాళికల రూపకల్పనపై, చేపట్టాల్సిన పనులపై దిశా నిర్దేశం చేశారని అన్నారు. గోదావరిలో పుణ్య స్నానాలు చేసి వదిలిన దుస్తులు గోదావరిలో వేయకుండా ప్లాస్టిక్ డ్రమ్ములు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గోదావరి నది ఒడ్డున ఏర్పాటు చేసిన మరుగుదొడ్డి నుండి వ్యర్దాలు గోదావరిలోకి వదలకుండా చేపట్టనున్న పనులకు టెండర్ ప్రక్రియ పూర్తి చేసి పనులు ప్రారంభించాలని ఆదేశించారు. గోదావరి నది వద్దున బట్టలు మార్చుకునే గదులు ఏర్పాటు చేయాలని ఆదేశిం చారు. వచ్చే సంవత్సరం జరుగనున్న సరస్వతి పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని వాహనాల పార్కింగ్‌కు చర్యలు చేపట్టాలని తెలిపారు. 100 గదుల సత్రం నిర్మాణ పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. పంచాయతి రాజ్ ఇంజి నీరింగ్‌శాఖ ద్వారా చేపట్టిన పనులు నత్తనడకన జరుగుతున్నాయని, వేగవం తం చేయాలని సూచించారు. గోదావరి ఘాట్ వద్ద పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. గోదావరి ఘాట్ వద్ద పురుషులకు, మహిళలకు ప్రత్యే కంగా శాశ్వత ప్రాతిపదికన 20 మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టాలని ఆదేశిం చారు. ఈ ప్రాంతాన్ని పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయుటకు కార్యచరణలు సిద్ధం చేయాలని ఆదేశించారు. గుండం చెరువును ట్యాంక్ బండ్ గా అభివృద్ధి చేయుటకు, సుందరీకరణకు ప్రతి పాదనలు అందించాలని సూచించారు. వ్య ర్థాలు తరలింపునకు ప్రత్యేకంగా ట్రాక్టర్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని తె లిపారు. సిరొంచ వెళ్లే గోదావరి వంతెనపై విద్యుత్ దీపాలు ఏర్పాటుకు ప్రతి పాదనలు తయారు చేపిస్తామని తెలిపారు. అనంతరం గోదావరి ఘాట్ వద్ద నిర్మించతలపెట్టిన బట్టలు మార్చుకునే గదులు, మరుగుదొడ్ల నిర్మాణానికి స్థ లాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కాటారం సబ్ కలెక్టర్ మాయాంక్ సింగ్, డీపీఓ నారాయణరావు, పంచాయతీరాజ్ ఈఈ దిలీప్, ఆలయ కార్యని ర్వహణ అధికారి మారుతి, ఎంపీడీఓ వెంకటేశ్వర్లు, డీటీ కృష్ణ పాల్గొన్నారు.

భావ ప్రకటన స్వేచ్ఛను అణచివేసేందుకు బీజేపీ కుట్ర

మానవ హక్కుల వేదిక

రాష్ట్ర సహాయ కార్యదర్శి బాదావత్ రాజు

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



మానవ బావ ప్రకటన స్వాతంత్రాన్ని అణిచి వేసే కుట్ర కేంద్ర బీజేపీ ప్రభుత్వం చేస్తుందని మా నవహక్కుల వేదిక రాష్ట్ర సహాయ కార్యదర్శి బాదా వత్ రాజు అన్నారు. గురువారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సం ఘం కార్యాలయంలో తెలంగాణ పీపుల్స్ జాయింట్ యాక్షన్ కమిటీ, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో మా నవ హక్కుల నేత ఆదివాసీ హక్కుల కోసం పోరా డిన మేధావి ఢిల్లీ యునివర్సిటీ మాజీ ప్రొఫెసర్ జి ఎన్ సాయిబాబా సంతాప సభ నిర్వహించారు. జయ శంకర్ భూపాలపల్లి జిల్లా కన్వీనర్ కర్ణాట కపూ సమ్మయ్య అధ్యక్షత వహించారు. మ్యు అతిథి గా బాదావత్ రాజు హాజరై మాట్లాడుతూ.. ప్రజల, హక్కులను, ప్రజా సంఘాలను, హక్కుల సంఘాలను, ప్రజల కోసం పోరాడే, ఉద్యమ కారు లను, భావ ప్రకటన స్వేచ్ఛను అణిచివేయాలనే కుట్ర తోనే, హక్కుల సంఘాల నాయకులను కేంద్ర ప్రభుత్వం, ఉపా కేసులు నమోదు చేస్తున్నదని ఆరో పించారు. ఏండ్ల తర బడి జైలులో నిర్బంధించి చి త్రహింసలకు గురి చేసి చంపాలనే కుట్రలో భాగం గానే సాయిబాబా మరణం అని అన్నారు. తెలం గాణ సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కామెర గట్టయ్య మాట్లాడుతూ....సాయిబాబా గొప్ప విప్లవ కారుడు తను నమ్మిన సిద్ధాంతానికి జీవితమే దార పోశారని అన్నారు.ఆ యన మరణించలేదని రాజ్య హింసలో హత్యకు గురయ్యాడని ఆయన నుండి నేర్చుకోవాల్సి అంశాలు ఎన్నో ఉన్నాయని తెలిపారు. రాజకీయాలు పరాకాష్టకు చేరుకొని ఏ వ్యక్తి ఏ పార్టీలో ఉన్నాడో అర్థం కాని ప్రస్తుత పరిస్థి తుల్లో నమ్మిన సిద్ధాంతం కోసం జీవితాంతం పని చేసిన సాయిబాబాను స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో, డీటీఎఫ్ జిల్లా నాయకులు, చిలువేరు అశోక్,ఎస్,వీరన్న, టిపిటి ఎఫ్, జిల్లా అధ్యక్షుడు సేవానాయక్, తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షుడు, రత్నం కిరణ్. సిపియు ఎస్ఐ, జిల్లా నాయకులు, వి లక్ష్మణ్, దారకొండ శంకర్, మండల యుగేటదర్, పీక కిరణ్,తెలంగాణ ప్రజాఫ్రంట్ నాయకురాలు పార్వతి, యాస నర్స య్య, చందా లక్ష్మి నారాయణ,బద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

అధ్వానంగా మోడల్ పాఠశాల... పట్టించుకోని ప్రిన్సిపాల్

నవతెలంగాణ-గణపురం



గణపురం మండల కేంద్రంలోని మోడల్ పాఠశాల కళాశాల ఆవరణలో పిచ్చి మొక్కలు. చెత్త చెదారంతో దర్శనమిస్తుంది. పాఠశాలకు ప్రిన్సిపాల్ గా బాధ్యతలు చేపట్టినప్పటి నుండి ఆయన పట్టిం చుకోకపోవడంతో పిచ్చి మొక్కలు ఏపుగా పెరిగి ఉన్నాయి. గతంలో పనిచేసిన ప్రిన్సిపాల్ మోడల్ పాఠశాలను ఎంతో చక్కగా క్లిన్ అండ్ గ్రీన్ గా తీర్చి దిద్దాడు. మోడల్ పాఠశాలలో ఉపాధ్యాయులం దరూ బదిలీపై వెళ్లగా కొత్తగా స్టాఫ్ వచ్చారు. వాళ్ళు పాఠశాల అభివృద్ధిపై దృష్టి సారించకపోవడంతో ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా త యారైంది. పాఠశాలలో దర్వాజాలు తలుపులు. చెదలు పట్టి ఎక్కడికక్కడ ఊడిపోయాయి. అంతే కాక కొన్ని రూముల్లో చెత్త చెదారంతో నిండిపో యాయి. పాఠశాల ఆవరణలో పిచ్చి మొక్కలు. జంగలి లాగా ఉండడంతో విద్యార్థులు భయాం దోళనకు గురవుతున్నారు. పాఠశాల ఆవరణలో పాములు తేళ్లు కనబడుతున్నట్లు విద్యార్థులు తెలిపారు. పాఠశాలను పర్యవేక్షించవలసిన అధి కారులు అటువైపు కన్నెత్తి కూడా చూడకపోవడంతో పాఠశాల మరి అద్వానంగా మారింది. ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి మోడల్ పాఠశాల అభివృద్ధికి పాటుపడాలని పాఠశాల విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కోరుతున్నారు.



విద్యుత్ ఆర్టిజన్ కన్వర్షన్ చైర్మన్‌కు సన్మానం

నవతెలంగాణ-గణపురం

గణపురం మండలం చెల్పూర్ కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్ట్ కెటిపిపికి విచ్చేసిన తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ కన్వర్షన్ ఐక్య కార్యాచరణ సమితి రాష్ట్ర చైర్మన్ కెతేశ్వర్ రావును గురువారం మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పి సన్మానించారు. ఆర్టిజన్ కార్మికుల కన్వర్షన్ కార్యాచరణ మరియు పలు సమస్యలపై చర్చించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టిజన్ కార్మికులు చిలువేరు మల్లయ్య, ఇనుగాల కుమార్, బొమ్మకంటి రాజేందర్, రాజు నాయక్, క ష?, తిరుపతి, సురేష్, తదితరులు పాల్గొన్నారు

టీపీసీసీ లీగల్ సెల్ జిల్లా చైర్మన్‌గా సీనియర్ న్యాయవాది బల్ల మహేందర్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



జయశంకర్ భూపాలపల్లి జిల్లా టీపీసీసీ లీగల్ సెల్ నూతన కమిటీ నియామకం జరిగింది. టీపీసీసీ లీగల్ సెల్ రాష్ట్ర చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా నూతన కమిటీకి ఉత్తర్వులు జారీ చేశారు. గురువారం టీపీసీసీ సభ్యులు చల్లూరి మధు నియామక పత్రాన్ని అంద జేశారు. చైర్మన్‌గా బల్ల మహేందర్, వైస్ చైర్మన్స్‌గా ఇందారపు శివ కుమార్, కందుల సుధారాణి, కనపర్తి కవిత, రావుల రమేష్, లతీఫ్, కన్వినర్‌గా వేశాల అని ల్, జాయింట్ కన్వీనర్స్‌గా నీలం ప్రశాంత్, కీరవేణి చిరంజీవి, ఓలపు సంతోష్, తులసి, రాజబాబు గార్లను నియమించారు. ఈ సందర్భంగా బల్ల మహేందర్ మాట్లాడుతూ... తన నియామకానికి సహకరించిన లీగల్ సెల్ రాష్ట్ర చైర్మన్ పొన్నం అశోక్ గౌడ, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, సీనియర్ న్యాయవాది చల్లూరి మధుకు ధన్యవాదాలు తెలిపారు.

బుగులోని వెంకటేశ్వర స్వామి జాతర చైర్మన్‌గా వెంకటస్వామి

నవతెలంగాణ-రేగొండ



బుగులోని వెంకటేశ్వర స్వామి జాతర చైర్మన్‌గా తిరుమలగిరి గ్రామానికి చెందిన రొంటాల వెంకటస్వామి నియమితులయ్యారు. గురువారం మండలం లోని తిరుమలగిరి శివారు బుగులోని వెంకటస్వామి గుట్టల సమీపంలో నిర్వ హించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వెంకటేశ్వర స్వామి జాతర కమిటీ చైర్మన్గా తనను స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు నియ మించినట్లు ఆయన తెలిపారు. డైరెక్టర్లుగా కుర్మాచలం వెంకటేశ్వర్లు సుంకు జితేం దర్, సుంకరి అనిత, మునిగాల పాపారావు, కరట్లపల్లి రాజేందర్, కడబోయిన భాస్కర్ మంద శివ చింతల బిక్షపతిలను నియమించినట్లు ఆయన తెలిపారు. ఈ సందరేగా వెంకటస్వామి మాట్లాడుతూ తనపై నమ్మకంతో నాకు చైర్మన్ పదవి ఇచ్చినా స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కు ఆయన క తజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షులు నిమ్మల విజేందర్, మాజీ ఎంపిటిసి గంట గోపాల్, పిఎ సి ఎస్ డైరెక్టర్ చల్లగురుగుల సుదర్శన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సుధాకర్, కాంగ్రెస్ నాయకులు రమణారెడ్డి, పొన్నగంటి బ్రహ్మం, పల్నాటి శ్రీను, వెంకట్రావు, కొమురయ్య, తిరుపతి, రాజు, సదయ్య, తదితరులు పాల్గొన్నారు.

చలికాలం వచ్చింది.. గరం కోట్ల జాడ ఎక్కడ ?

సీఐటీయూ నాయకులు కంపేటి రాజయ్య

నవతెలంగాణ -కోల్‌బెల్ట్



చలికాలం ప్రారంభమైందని, సింగరేణి యాజమాన్యం కార్మికులకు ఇవ్వవలసిన గరం కోట్లు ఎక్కడ అని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (ఎస్సీఈయు-సీఐటీయూ) భూపాలపల్లి బ్రాంచ్ కార్యదర్శి కం పేటి రాజయ్య యాజమాన్యాన్ని ప్రశ్నించారు. గురువారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేం ద్రంలోని సింగరేణి గనులలో కార్మికులను కలిసిన ఆయన వారి సమస్యలను అ డిగి తెలుసుకున్నారు. ఈ సందరేగా ఆయన మాట్లాడుతూ రక్షణ గురించి అ నునిత్యం చెప్పే సింగరేణి యాజమాన్యం చలికాలం దగ్గరికి వచ్చిన ఇప్పటివరకు ముఖ్యంగా ట్రామర్, లైన్మెన్ కార్మికులకు గరం కోట్లు ఇవ్వడంలో మాత్రం నిర్లక్ష్యం వహిస్తుందని, ప్రతి సంవత్సరం చలికాలం పోయిన తర్వాత యాజమాన్యం ఇస్తు న్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. సింగరేణిలో ఏ సంఘం గెలిచినా సమయానికి ఎవరు కార్మికులకు గరం కోట్లు ఇప్పించడం లేదని విమర్శించారు. అంతే కాకుండా లైన్మెన్‌లకు రావాల్సిన కీళ్లను సరిపోయినన్ని ఇవ్వక, అందుబాటులో ఉంచకపోవడం వల్ల ఇబ్బందులు పడుతున్నారన్నారు. సేఫ్టీ సమావేశంలో సేఫ్టీ కమిటీ సభ్యులు ఏం మాట్లాడుతున్నారో కార్మికులకు తెలియడం లేదని వారి సూ చనలు యాజమాన్యం ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. అట్టి విష యాలను కార్మికులకు తెలియజేయాలన్నారు. గుర్తింపు సంఘానికి గుర్తింపు పత్రం ఇచ్చి నెల 15రోజులు అవుతున్నా, సమస్యలు లిష్ట వేసుకొని కూర్చున్నా స్ట్రక్చర్ సమావేశాలు నిర్వహించడం లేదని, ఎన్నికల్లో గెలిచి ఏం లాభం అని ఆరోపించారు. వెంటనే గుర్తింపు సంఘం, యాజమాన్యం చొరవ తీసుకొని సమ స్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.



భూములకు సరిహద్దులు చూపించాలి

తహసీల్దార్‌ను కలిసిన రైతులు

నవతెలంగాణ-చిట్యాల

మండలంలోని కైలాపూర్ శివారులో 40 సంవత్సరాల క్రితం ప్రభుత్వం త మకు ఇచ్చిన భూములకు సరిహద్దులు చూపించాలని మండల కేంద్రంలోని రామ్‌నగర్ కాలనీ దళిత రైతులు కోరారు. గురువారం తహసీల్దార్‌ను కలిశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. తమ భూములకు ప్రభుత్వ సర్వేయర్లతో సరిహద్దులు చూపించాలని, గత రెండు నెలల క్రితం ఆగస్టు 30న హైదరాబాద్ లోని సీఎం రేవంత్ రెడ్డి మంత్రులు రాష్ట్రస్థాయి అధికారులు నిర్వహించే ప్రజా వాణి కార్యక్రమానికి తాము వెళ్లి దరఖాస్తు ఇచ్చామని తెలిపారు. దాంతో జయ శంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ , చిట్యాల తాసిల్దార్ ఆదేశానుసారం తమ భూ ములకు మీ సేవాలో ఎఫ్ లైన్ ద్వారా దరఖాస్తు చేయాలన్నారు. తమ భూము లకు ప్రభుత్వ సర్వేయర్లచే సరిహద్దులు నిర్ణయించేలా చర్యలు తీసుకుంటామని అధికారులు చెప్పారని, ఇప్పటికైనా తమ భూములకు సరిహద్దులు చూపించే విధంగా అధికారులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాంనగర్ ద ళిత కాలనీ రైతులు ఆరేపల్లి నరసింహరాములు, శనిగరపు మొగిలి, దాసరపు సాంబయ్య, కట్కూరి కుమార్, ఆరేపల్లి అంకుస్, కట్కూరి నరసయ్య, ఆరేపల్లి లక్ష్మయ్య, మైదం రాజ్‌కుమార్, సరిగొమ్ముల వేణు, సమ్మయ్య గుర్రం తిరుపతి కండె రమేష్, నరసయ్య కుమార్, తదితరులు పాల్గొన్నారు.

భద్రత కోసం సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి

- జనగామ డీసీపీ రాజమహేంద్ర నాయక్



నవతెలంగాణ-జనగామ
ఎలాంటి నేరాలు జరగకుండా భద్రత కోసం సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని జనగామ డీసీపీ రాజమహేంద్ర నాయక్ సూచించారు. గురువారం జనగామ పోలీస్ స్టేషన్ పరిధిలోని బ్యాంకు అధికారులతో భద్రత చర్యలు సైబర్‌నేరాలపై పోలీసులు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో డీసీపీ మాట్లాడుతూ ప్రధానంగా భద్రతా చర్యలను పెంపొందించడంపై దృష్టిపెట్టాలన్నారు. ప్రత్యేకించి అధిక-రిజల్యూషన్ ఉన్న సీసీటీవీ కెమెరాల ఏర్పాటు, బ్యాకప్‌లను నిర్వహించడం సరైనదన్నారు. అలాగే సైబర్ సంబంధిత సమస్యలు,సైబర్‌కేసుల వాపసు ప్రక్రియలను పరిష్కరించడం, దృష్టి మళ్లింపు కేసులను నిరోధించడం చేపట్టాలన్నారు. ఈసమావేశంలో జనగామ ఏసీపీ పార్థసారథి, సిఐ దామోదర్‌రెడ్డి, ఎస్ఐలు, బ్యాంక్ అధికారులు పాల్గొన్నారు.

జూనియర్, డిగ్రీ కళాశాలలను ఏర్పాటు చేయాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షురాలు సుమ
- ఎమ్మెల్యే యశస్వినిరెడ్డికి వినతి పత్రం



నవతెలంగాణ-పాలకుర్తి
గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థిని, విద్యార్థులకు ఉన్నత విద్య అందుబాటులో ఉండే విధంగా పాలకుర్తిలో ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలలను ఏర్పాటు చేయాలని ఎస్ఎఫ్ఐ మహిళా జిల్లా కన్వీనర్, జిల్లా ఉపాధ్యక్షురాలు దాసగాని సుమ పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డిని కోరారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో గురువారం ఎమ్మెల్యేకు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భం గా సుమ మాట్లాడుతూ నియోజకవర్గ కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ డిగ్రీ కళాశాల లేకపోవడంతో గ్రామీణ ప్రాంతాల్లోని పేద విద్యార్థిని, విద్యార్థులు పట్టణ ప్రాంతాలకు వెళ్లి లక్షలాది రూపాయలు వెచ్చించి విద్యనభ్యసించాల్సి వస్తుందని తెలిపారు. దీంతో పేదకుటుంబాలు ప్రైవేటు విద్యాసంస్థలకు ఫీజులు చెల్లించలేక ఆర్థికంగా నష్టపోతున్నాయన్నారు. గత 40 ఏళ్లుగా పాలకుర్తి మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ డిగ్రీ కళాశాలల లేకపోవడం గ్రామీణ ప్రాంత పేద విద్యార్థిని విద్యార్థులు ఆర్థికంగా నష్టపోయారని తెలిపారు. ప్రభుత్వ జూనియర్ డిగ్రీ కళాశాలలను ఏర్పాటు చేసి గ్రామీణ ప్రాంత పేద విద్యార్థిని విద్యార్థులను ఆదుకోవాలని కోరారు. మండల కేంద్రంలో గల ప్రభుత్వ వసతి గృహాల్లో మౌలిక సదుపాయాలను కల్పించాలని తెలిపారు. గ్రామీణ ప్రాంత విద్యార్థిని, విద్యార్థుల సౌకర్యార్థం మారుమూల ప్రాంతాలకు బస్సు సౌకర్యం కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శులు మామిడాల రమేష్, యాకన్న రాథోడ్, జిల్లా కమిటీ సభ్యుడు ఆర్య తదితరులు పాల్గొన్నారు.

వీవర్స్‌కాలనీలో ఉచిత వైద్య శిబిరం



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్
స్థానిక వివర్స్ కాలనీలో గురువారం కాలనీ పరిసరప్రంతా ప్రజలకు జిల్లా క్యాంపు కో-ఆర్డినేటర్ జహంగీర్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ లేబర్ కార్డు ఉన్న వారికి ఉచితంగా వైద్య పరీక్షల శిబిరాన్ని నిర్వహించారు. రూ.10 వేలు ఖర్చయ్యే 50రకాల వైద్య పరీక్షలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో లేబర్ కార్డు కలిగిన 200 మంది ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో క్యాంపు నిర్వాహకులు సి ఎస్ సి వరంగల్ డివిజన్ మేనేజర్ రామంచ సుమన్, స్థానికులు బిట్ల నాగేంద్ర బాబు, శ్రీరామ్ శ్రీనివాస్, కోడం శ్రీనివాస్, బొంతపల్లి నాగరాజు,కొండా శ్రీనివాస్ , బిర్రు సత్యనారాయణ కోడం కుమార్, బింగి నర్సింహులు, కోడం నర్సింహులు , వంగ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే సీపీఐ(ఎం) లక్ష్యం




నవతెలంగాణ-లింగాలఘణపురం
గ్రామీణ పల్లె ప్రాంతాల్లోని ప్రజా సమస్యల పరిష్కారమే సీపీఐ(ఎం) ప్రధాన లక్ష్యమని పార్టీ మండల కార్యదర్శి బొడ్డు కర్ణాకర్ అన్నారు. గురువారం మండలంలోని వడ్డిచర్ల గ్రామంలో నిర్వహించిన పార్టీ శాఖ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగాహాజరై మాట్లాడుతూ పార్టీ బలోపేతం కోసం ప్రతి కార్యకర్త సైనికుల పనిచేయాలన్నారు. గ్రామాల్లో నెలకొన్న ప్రజా సమస్యలు పరిష్కారానికి ప్రభుత్వాలను, అధికారులను నిలదీయాలన్నారు. అధికార కాంగ్రెస్ పార్టీ హామీలు అమలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇల్లు లేని నిరుపేదలందరికీ డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని లేనిపక్షంలో నిరుపేద కుటుంబాలను ఏకంచేసి ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం వడిచర్ల గ్రామశాఖ కార్యదర్శిగా గండి అంజయ్య ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు వంగ సత్తయ్య గండి అబ్బయ్య స్థానిక చెన్నాలు వంగ శ్రీనివాస్ అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఏ-1 పరీక్ష కేంద్రాన్ని పరిశీలించిన డీఈవో



నవతెలంగాణ-బచ్చన్నపేట
తెలంగాణ ఆదర్శ పాఠశాలలో గురువారం ఎస్ఏ-1 పరీక్షలు జరుగుతున్న క్రమంలో డీఈవో రాము ఆకస్మికంగా సందర్శించి పరీక్షా జరిగే తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా పరీక్షా కేంద్రంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ఉపాధ్యాయులకు తెలియజేశారు. వీరి వెంట ఎంఈఓ తదితరులు ఉన్నారు.

4న చిల్పూర్ మండల సీపీఐ(ఎం) మహాసభ



నవతెలంగాణ-స్టేషన్ ఘనపూర్
లిచిల్పూర్‌లి భారత కమ్యూనిస్ట్ (పార్టీ మార్కిస్టు) సీపీఐ(ఎం) పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో నవంబర్ 4న మండల మహాసభ నిర్వహించనున్నట్లు మండల కార్యదర్శి సాదం రమేష్ తెలిపారు. గురువారం మండలంలోని క్రిష్టాజీగూడెం గ్రామంలో మండల 3వ మహాసభను జయప్రదం చేయాలని కరపత్రాలు విడుదల చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో నిరుద్యోగం, పేదరికం, దారిద్ర్యం లేని సమసమాజం కోసం సీపీఎం పార్టీ దేశంలో ప్రజలను సమీకరించి బూర్జువా పార్టీలకు వ్యతి రేకంగా ఉద్యమాలు పోరాటాలు చేస్తుందని అన్నారు. దోపిడీ ఉన్నంత వరకు ఎర్రజెండా ప్రజాపక్షాన ముందుకు సాగుతుందన్నారు. ఈప్రాంతంలో మూడేళ్ల సీపీఐ(ఎం) నిర్వహించిన పోరాటాలు, ఉద్యమాలు సమీక్షించుకొని భవిష్యత్తు పోరాటాలు రూపొందించుకొనుటకు నవంబర్ 4న మండల కేంద్రంలోని చిల్పూర్ గుట్ట దగ్గర మూడో మహాసభ జరుగుతుందని పెద్దసంఖ్యలో ప్రజలుపార్టీ శ్రేణులు తరలివచ్చి మహాసభను జయప్రదం చేయాలని కోరారు.

ఈకార్యక్రమంలో సీనియర్ నాయకులు సాదం పరమేష్, గ్రామ కార్యదర్శి పోలు సంపత్, సాదం శ్రీనివాస్, మండల సోషల్ మీడియా ప్రతినిధి గద్ద కుమార్, పోలు శ్రీనివాస్, సాదం రాజు, ఊరడి రవి, సాదం రామరాజు, ఉరడి మల్లయ్య, సాదంరాజు, నారబోయిన బిక్షపతి, సాదం ఐలయ్య, ముడిక బీమయ్య, అనుబంధ సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

పశుగణనకు సహకారం అందించాలి : కలెక్టర్



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్
పశుగణన కార్యక్రమం పై సమగ్ర సమాచారాన్ని అందించి పశు సంవర్ధకశాఖ అధికారులకు సహకరించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషాషేక్ అన్నారు. గురువారం 21వ అఖిలభారత పశుగణన పోస్టర్‌ను జిల్లా పశు వైద్య, పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో సంబంధిత శాఖ అధికారులతో కలిసి కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 25 నుండి 28 వరకు నిర్వహించే అఖిల భారత పశుగణన కార్యక్రమం ద్వారా ఇంటింటికి వచ్చే ఎన్యుమరేటర్స్‌కు సహకరించి పశుగణన సమగ్ర సమాచారాన్ని అందించాలన్నారు. రాబోయే కాలంలో రాష్ట్ర వ్యాప్తంగా పశు అభివృద్ధికై చేపడుతున్న వివిధ పథకాల ద్వారా వ్యాధి నిరోధక టీకాలు, మందులు వంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహించే సదుపాయం కల్పించబడుతుందన్నారు. పశుగణన సమాచారం సేకరణ కొరకు జనగామ జిల్లాలో 45 న్యూమరేటర్స్ ఉండగా, 23 మంది సూపర్వైజర్లు తోపాటు జిల్లా నోడల్ అధికారి ఈ పశుగణన సర్వేలో పాల్గొంటున్నందున పశు పెంపకం దారులు సమగ్ర సమాచారం అందించాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో రాధా కిషన్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాసంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతున్న మోడీ ప్రభుత్వం

- కాంగ్రెస్ ఆరు గ్యారంటీలను అమలు చేయాలి
- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండీ.అబ్బాస్



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్
ప్రజల సంపదను మోడీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతుందని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండీ అబ్బాస్ ధ్వజమెత్తారు. గురువారం మండలంలోని ఇప్పగూడెంలో అమరజీవి ఎన్నకూస నర్సయ్య ప్రాంగణంలో మ్యాదరబోయిన కర్ణాకర్, మందమహేందర్ అధ్యక్షతన నిర్వహించిన గ్రామ మహాసభలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన బీజేపీ, కాంగ్రెస్ ప్రభుత్వాలు పెద్దలకు అనుకూలమైనటువంటి నిర్ణయాలు చేస్తూ పేదలను విస్మరిస్తున్నారన్నారు. దేశంలోని మతోన్మాదశక్తులు, దాని అనుబంధ సంఘాలు అధికారంలో ఉండటంవల్ల మైనారిటీ, మతాలపై రోజురోజుకు తీవ్రమైన దాడులు పెరుగుతున్నాయన్నారు. పెట్టుబడిదారులకు అనుకూలమైన ఆర్థిక విధానాలను అమలుచేస్తూ దేశాన్ని భ్రష్టు పట్టిస్తున్నారని బీజేపీని విమర్శించారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఏ ఒక్క హామీని కూడా అమలు చేయడంలో అలసత్వాన్ని ప్రదర్శిస్తున్నాయన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెం టనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతులందరికీ రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేస్తామని మాటలకే పరిమితమైందని, 60 శాతం మంది రైతుల కంటే ఎక్కువ రైతులకు రుణాలు మాఫీ చేయలేదని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి ఎలాంటి షరతులు లేకుండా రైతులందరికీ రెండు లక్షల రుణమాఫీ తక్షణమే చేయాలని డిమాండ్ చేశారు.

మణిపూర్ ప్రాంతంలో ప్రమాదకర అల్లర్లు జరుగుతుంటే ప్రధానమంత్రి సందర్శించకపోవడం సరికాదన్నారు. రాష్ట్రాల హక్కులకు కేంద్ర ప్రభుత్వం హరిస్తుందని, నిధులు మంజూరు చేయటంలో పక్షపాత ధోరణి వ్యవహరిస్తుందని కేంద్ర ప్రభుత్వం మతధోరణులు మార్చుకోకపోతే ప్రజలే బుద్ధి చెబుతారని హెచ్చరించారు. జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి మాట్లాడుతూ సీపీఐ(ఎం) పార్టీ సభ్యులు క్రమ శిక్షణతో ఉండాలని, ప్రజలను చైతన్య పరచడంలో ముందుండాలన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరుల వారసత్వం కొనసాగించాలన్నారు. అంతకుముందు పార్టీ పతాకాన్ని ఆ పార్టీ సీనియర్ నాయకులు గట్ల కొండల్ రెడ్డి ఆవిష్కరించారు. గ్రామ పరిధిలో ఇటీవల సిపిఎం పార్టీ నిర్వహించిన ప్రజా పోరాటాల నివేదికను ప్రవేశపెట్టారు. ఇటీవల అనారోగ్యంతో మరణించిన అఖిలభారత ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి, అమరజీవి మల్లు స్వరాజ్యం, బుద్ధాదేవ్ భట్టాచార్య ఈ ప్రాంతంలో ఇటీవలకాలంలో మరణించిన అమరవీరులకు సంతాపం తీర్మానం ప్రవేశపెట్టారు.

అనంతరం మహాసభలో ఇప్పగూడెం సిపిఎం నూతన గ్రామ కార్యదర్శిగా కొడపాక యాకయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈమహాసభలో పార్టీ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రాపర్తి రాజు, రాపర్తి సోమయ్య, పార్టీ మండల కార్యదర్శి మునిగెల రమేష్, జిల్లా కమిటీ సభ్యులు కోడేపాక యాకయ్య గ్రామ కార్యదర్శి గట్ల మల్లారెడ్డి, మాజీ ఎంపీటీసీ పొగాకు సారయ్య, కత్తుల రాజు, పోలాసు పరమేష్, చిలుముల్ల భాస్కర్, శాఖ కార్యదర్శులు పిట్టల నరేందర్, నెలమంచ రాంరెడ్డి, వంగపండ్ల సోమయ్య, రామగోని సతీష్, పోలాసు కిష్టయ్య, తోడెంగల ఐలయ్య, లింగనబోయిన రాజు, దాసరి కొమురయ్య, గొడిశాల యాదగిరి, చట్ల రాజు, మంద మహేందర్, దైద కుమార్‌లు పాల్గొన్నారు.

గీతా కార్మికుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే



నవతెలంగాణ-పాలకుర్తి
గీతా కార్మికులందరూ వృత్తిలో క్షేమంగా ఉంటూ సురక్షితమైన జీవితాన్ని గడపాలనే ధృఢ సంకల్పంతో సీఎం రేవంత్ రెడ్డి సేఫ్టీ మోకుల పంపిణీకి శ్రీకారం చుట్టారని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కాటమయ్య రక్ష కిట్లులను శిక్షణ పొందిన గీతా కార్మికులకు సేఫ్టీమోకులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. అనంతరం బీసీ సంక్షేమ శాఖ జిల్లా అధికారి రవీందర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ వృత్తిలో ఉన్న గీతా కార్మికులకు ఎలాంటి ప్రమాదం జరగకూడదనే లక్ష్యంతో గీతా కార్మికులందరికీ సేఫ్టీమోకులు అందించి ప్రాణనష్టం జరగకుండా చూడాలని ప్రభుత్వం చొరవ తీసుకుందని తెలిపారు. సేఫ్టీ మోకులు వాడే విధానాన్ని, వాటి వల్ల జరిగే లాభాలను రాష్ట్ర స్థాయిలో శిక్షణ పొందిన గూడ రవీందర్ జిల్లా వ్యాప్తంగా గీతా కార్మికులం దరి కీ శిక్షణ ఇవ్వడం అభినందనీయమన్నారు. పాలకుర్తి నియోజకవర్గంలోని గీతా కార్మికులందరికీ సేఫ్టీ మోకులు అందించేందుకు చర్యలు చేపడతానని భరోసా ఇచ్చారు. పాలకుర్తి నియోజకవర్గంలోని మూడు మండలాలకు 175 సేఫ్టీ మోకులను కేటాయించామన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సిఐ సంతోష్ రెడ్డి, ఎస్సై పద్మ, ట్రైనర్ గూడ రవీందర్, బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండలఅధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్, కేజీకేఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బాల్నే వెంకట మల్లయ్య, మూల మహేష్ గౌడ్, మూల వెంకటేశ్వర్లు గౌడ్, మొలుగురి యాకయ్య గౌడ్, బండి కొండయ్య, మాదాసు హరీష్‌గౌడ్, వడ్లకొండ లక్ష్మీనారాయణ, భాస్కర్‌గౌడ్, కృష్ణమూర్తి, భాస్కర్ గౌడ్ పాల్గొన్నారు.

రాజకీయాలకతీతంగా ఇండ్లు మంజూరు చేయాలి : మాజీ ఎమ్మెల్యే రాజారెడ్డి



నవతెలంగాణ-జనగామ
గ్రామాల్లో స్పెషల్‌ఆఫీసర్ చైర్మన్‌గా ఐదుగురితో నియమించబడ్డ ఇందిరమ్మ ఇండ్ల కమిటీ ఇండ్ల కేటాయింపులో గ్రామాలలో రాజకీయాలకతీతంగా నిజమైన లబ్ధిదారులను ఎంపిక చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి సిహెచ్.రాజారెడ్డి అన్నారు. గురువారం సీపీఐ జిల్లా కార్యాలయంలో జనగామ మండల సమితి సమావేశం ములకల లక్ష్మయ్య అధ్యక్షతన నిర్వహించగా రాజారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చిన తర్వాత ఇల్లు లేని నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇస్తామని ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలో నిజమైన లబ్ధిదారుల ఎంపిక కోసం గ్రామాలలో స్పెషల్ ఆఫీసర్ చైర్మన్‌గా ఇద్దరు మహిళలు, ఒక ఎస్సీ, ఎస్టీ, ఒక బీసీ,ఒకరు ఇతరులతో కలిసి ఐదుగురు సభ్యులచేత కమిటీ ఏర్పాటు చేయాలని జీవో విడుదల చేయడం సంతోషకరమన్నారు. స్పెషల్ అధికారి ఏ రాజకీయానికి తలగకుండా నిజమైన లబ్ధిదారులను ఎంపిక చేయాలని కోరారు. ఆ ఎంపిక లిస్టును ప్రజల ముందు ఉంచాలన్నారు. గ్రామాల్లో ఎలాంటి వివాదాలకు తావు లేకుండా చేస్తే ప్రజలందరూ హర్షిస్తారన్నారు. నియోజకవర్గానికి 4వేల ఇండ్లు మంజూరు చేస్తానని ముఖ్యమంత్రి ప్రకటించినట్లుగా వార్తలు వచ్చిన నేపథ్యంలో పేదలు ఎంతో ఆశతో ఎదురు చూస్తున్నారన్నారు. వారందరికీ ఇల్లు కట్టిస్తే ప్రభుత్వాన్ని ఆదరిస్తారని అన్నారు. అలాగే రుణమాఫీని రూ.2లక్షల పై దాటిన వారందరూ కూడా వెంటనే బ్యాంకులో వేయాలని, వర్షాకాలం, యాసంగి పంటలకు రైతు భరోసా డబ్బులు ఇచ్చి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని రాజారెడ్డి కోరారు.గ్రామాల్లో పార్టీ సభ్యత్వం త్వరలో పూర్తి చేసి శాఖా మహాసభలకు సిద్ధం కావాల ని పిలుపునిచ్చారు. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఆకుల శ్రీనివాస్ మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో పార్టీ నిర్మాణం చేయాలని, రాబోయే గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పోటీకి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

ఈ సమావేశంలో సీపీఐ మండల కార్యదర్శి చెల్లోజు మల్లేశం, లింగాల రాములు, మేడుదుల మల్లేశం, గూళ్ళ శ్రీహరి, సిద్ధి రాములు, శ్రీనివాస్, గుగులోతు రాఘవులు తదితరులు పాల్గొన్నారు.

చిట్టచివరి ఆయకట్టు వరకు సాగునీటికి యత్నం : కడియం



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్
దేవాదుల ప్రాజెక్టు ద్వారా నియోజకవర్గంలోని చిట్టచివరి ఆయకట్టు వరకు సాగు నీరు అందించే దిశగా ప్రయత్నం చేస్తున్నట్లు ఎమ్మెల్యే కడియం శ్రీహరి పేర్కొన్నారు. నీటి పారుదల శాఖ కార్యాలయంలో ఈఎన్ సీ నాగేందర్ రావు, నీటి పారుదల శాఖ అధికారులతో ఆయన గురువారం సమీక్షా సమావేశం నిర్వహించారు. నియోజకవర్గంలో ప్రతీ ఎకరానికి రెండు పంటలకు సాగు నీరు అందించడమే లక్ష్యమని చెప్పారు. కెనాల్లు, తూములు వెంటనే మరమ్మత్తు పనులను చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. త్వరితగతిన సమస్యలను పరిష్కరించాలని ఈఎన్ సీ అధికారులను కోరగా సానుకూలంగా స్పందించారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన దేవాదుల ప్రాజెక్టు ద్వారా నియోజకవర్గంలో ప్రతీఎకరానికి సాగునీరందించాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామని అన్నారు. స్టేషన్ ఘనపూర్ రిజర్వాయర్ నుండి నవాబ్ పేట రిజర్వాయర్ వరకు ఉన్న మెయిన్ కెనాల్, డిస్ట్రిబ్యూటరీస్ లలో పేరుకుపోయినా పూడికను వెంటనే తొలగించాలని తెలిపారు. అలాగే ఘనపూర్ నుండి నవాబ్ పేట వరకు ఉన్న మెయిన్ కెనాల్ కు పడిన గండిని వెంటనే పూడ్చి వేయడంతో పాటుగా, పూడికను తొలగించాలని కోరారు. అశ్వరావుపల్లి రైట్ మెయిన్ కెనాల్, డిస్ట్రిబ్యూటరీస్ లలో పూడిక తొలగించడంతో పాటు డిస్ట్రిబ్యూటరీస్ ఏర్పాటుకు అవసరమైన భూ సేకరణ సమస్యను సత్వరమే పరిష్కరించాలని సూచించారు. అశ్వరావుపల్లి రిజర్వాయర్ దిగువలోని పూర్తి ఆయకట్టుకు నీరు అందించడానికి ఓటీలు, తూముల స్ట్రక్చర్ మరమ్మత్తులు వెంటనే చేపట్టాలని సూచించారు. పాముసూరు వద్ద బంజారా మాటు నిర్మాణానికి పంపించిన ప్రతిపాదనలకు వెంటనే మంజూరు ఇవ్వాలని, జఫర్గడ్ మండలంలోని దమ్మాపేట చెరువుకు ఫీడర్ ఛానల్ తవ్వకాన్ని వెంటనే చేపట్టాలని, అందుకు కావాల్సిన వర్క్ ఎస్టిమేషన్ ను ప్రభుత్వానికి పంపించాలన్నారు. ధర్మసాగర్ రిజర్వాయర్ కింద ఉన్న నక్కల తూముకు రిపేర్ చేయడంతో పాటు కూరుకుపోయిన డిస్ట్రిబ్యూటరీస్ లను పునరుద్ధరించాలని తెలిపారు. స్టేషన్ ఘనపూర్ 4ఎల్ డిస్ట్రిబ్యూటర్ కి రెగ్యులేటర్ అమర్చాల్సిన అవసరం ఉందని, మూడునెలల్లో టెండర్లు పిలిచి పనులు పూర్తి చేయాలని అన్నారు. బొమ్మకూరు లెఫ్ట్ మెయిన్ కెనాల్ పైన ఖిలషాపూర్ దగ్గర ఓటీ నిర్మాణం చేపడితే ఎగువ గ్రామాలకు నీరు అందించవచ్చని ఓటీ నిర్మాణాన్ని చేపట్టాలని అన్నారు. అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేస్తూనే, పరిపాలన అనుమతులు పొందాలని, నిర్దేశించిన సమయంలో పనులు పూర్తి చేయాలని ఈఎన్ సీ కింది స్థాయి అధికారులను ఆదేశించారని తెలిపారు. ఈ సమావేశంలో సీఈ, ఎస్ఈలు, ఈఈలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



నవతెలంగాణ-దేవరుప్పుల
మండలంలోని పెద్దమడూరుకు చెందిన దూడల సోమయ్య ఇటీవల గుండెపోటుతో మృతిచెందగా అదే గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు బబ్బూరి శ్రీకాంత్‌గౌడ్ గురువారం ఆ కుటుంబాన్ని పరామర్శించి రూ.10వేలు బాధిత కుటుంబానికి అందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బందారి రాములు, బబ్బురి యాదగిరి, పానుగంటి గిరి, మానుపాటి వెంకటేష్, నారెడ్డి సంజీవరెడ్డి, శ్యామల, సుధాకర్‌రెడ్డి, కారుపోతుల సత్తయ్య, కారుపోతుల సోమయ్య, పోచంపల్లి కొండయ్య, గనుపాక శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శ పాఠశాలల్లో అభివృద్ధి పనులు పూర్తిచేయాలి

- జనగామ కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్
పెండింగ్‌లో ఉన్న అమ్మ ఆదర్శ అభివృద్ధి పనులను త్వరగా పూర్తీ చేయాల ని కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా అన్నారు. గురువారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్‌లో అమ్మ ఆదర్శ పాఠశాల అభివృద్ధి పనులపైన ఎంపీడీఓ, ఎంఈవో , ఇంజనీరింగ్ అధికారులతో మండలాల వారీగా అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్‌తో కలిసి కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పూర్తి అయిన పనులకి సంబందించిన ఎంబీ రికార్డ్స్ ను పక్కాగా ప్రిపేర్ చేయాలన్నారు. అన్ని మండలాలలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ కింద పూర్తి చేసిన పనులకు సంబంధించిన రికార్డ్స్ ను సంబంధిత ఏజెన్సీ వాళ్ళు ఈ వారం రోజుల్లో పూర్తిచేసి నవంబర్ 10 లోపు పంపించాలన్నారు. ఎంబి రికార్డులు ఎంపీడీవో ద్వారా రావలని ఎంబి రికార్డు పెండింగ్ లో ఉండడానికి వీలులేదన్నారు. జిల్లాస్థాయిపరిశీలన బృందం ఎంపీడీఓ సమర్పించినటువంటి రికార్డులు వాస్తవమా కాదా అని క్షేత్రస్థాయిలో వారు పరిశీలిస్తారన్నారు. మండలస్థాయిలో ఉన్నటువంటి ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్, ఎంపీడీవో, ఎంఈఓ ముగ్గురు సమన్వయంతో పనిచేసి సకాలంలో అన్ని పనులు పూర్తి చేయాలన్నారు. అకాల వర్షాల వల్ల దెబ్బ తిన్న రోడ్ ల పునర్నిర్మాణం పనులకు టెండర్ పూర్తయిందని మండలాల వారీగా సంబంధిత కాంట్రాక్టర్లతో మాట్లాడి ఆర్అండ్‌బి, పిఆర్ శాఖ అధికారులు రోడ్ పనులని త్వరగా అయ్యేలా పర్యవేక్షణ చేయాలన్నారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈఓ మాధురిషా, డిఈఓ రాము, అన్ని మండలాల ఎంపీడీఓలు, ఏంఈఓలు, ఇరిగేషన్ పంచాయతీ రాజ్, ఆర్అండ్‌బి శాఖ ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) ఇప్పగూడెం కార్యదర్శిగా కోడెపాక యాకయ్య



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్
మండలంలోని ఇప్పగూడెం గ్రామంలో గురువారం జరిగిన సీపీఐ(ఎం) గ్రామశాఖ మహాసభలో నూతన కార్యదర్శిగా కోడేపాక యాకయ్య ఎన్నికయ్యారని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి మునిగెల రమేష్ తెలిపారు. గ్రామంలో నెలకొన్న సమస్యలపై పార్టీగా పోరాడతామని అన్నారు. ప్రజా సమస్యలు పరిష్కరించడంలో సీపీఎం పార్టీ ముందంజలో ఉందని, ప్రజలకు అండగా ఉంటుందని అన్నారు.

ప్రజలు మూఢనమ్మకాలు వీడాలి



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్
మూఢనమ్మకాలు ప్రజలు నమ్మకూడదని, వీడాలని కల్నల్ డాక్టర్ భిక్షపతి, స్టేషన్ ఘనపూర్ సీఐ జి వేణు అన్నారు. నియోజక వర్గ కేంద్రంలో తిరుమలనాథస్వామి కాలనీలో ఇటీవల వరుస మరణాలు సంభవించిన కారణంతో కాలనీ వాసులు మూఢనమ్మకాలు ప్రబలుతున్నాయని భయందోళనకు గురైన తీరుతో జనవిజ్ఞాన వేదిక జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం రాత్రి మూఢనమ్మకాలపై వ్యతిరేకంగా అవగాహన సదస్సు కల్పించారు. ప్రముఖ ఇంద్రజాలికులు చంద్రయ్య 'మిరాకిల్ ఎక్స్‌పోజర్' ప్రదర్శనతో ప్రజలను చైతన్యవంతం చేశారు. ఈకార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి ఆకుల శ్రీనివాసరావు, జిల్లా అధ్యక్షుడు బానోత్ రవీందర్, ఆవుల అమర్ నాథ్, గుగులోత్ ఫకీర్ దాస్, జవివేదిక జిల్లా అధ్యక్షులు బానోత్ రవీందర్ పాల్గొన్నారు.

కల్లుగీత కార్మికులు సమస్యలను పరిష్కరించాలి

- కేజీకేఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకట మల్లయ్య



నవతెలంగాణ-పాలకుర్తి
కల్లుగీత కార్మికులు గ్రామీణ ప్రాంతాల్లో ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు దష్టి పెట్టాలని కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బాల్నే వెంకట మల్లయ్య ప్రభుత్వాన్ని కోరారు. గురువారం మండల కేంద్రంలో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గీతా కార్మికుల సమస్యలపై డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా వెంకట మల్లయ్య మాట్లాడుతూ ప్రభుత్వం కల్లుగీత కార్మికులకు వత్తిలో ప్రమాదాలను నివారించేందుకు రాష్ట్రవ్యాప్తంగా కాటమయ్య రక్షణకవచం సేఫ్టీ మోకులు (కిట్టు) ఇవ్వడం పట్ల ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో ఐదు లక్షల కుటుంబాలు కల్లుగీత వత్తిపై ఆధారపడి జీవనం కొనసాగిస్తూ కుటుంబాలను పోషించుకుంటున్నారని తెలిపారు. వత్తిని నమ్ముకున్న గీతా కార్మికుల సంక్షేమం కోసం రాష్ట్ర బడ్జెట్లో ప్రభుత్వం ఐదువేల కోట్లుకేటాయించాలని కోరారు. కల్లుగీత కార్మికులు ఎదుర్కొం టున్న సమస్యలను పరిష్కరించాలని, 2003లో అప్పటి ప్రభుత్వం కోటివరాల పథకంలో భాగంగా రాష్ట్రంలో 439 గ్రామ సొసైటీలకు భూమి కొనుగోలు చేసి ఇచ్చిందని, ఇచ్చిన భూమిలో తాటి, ఈత, జీలుగు, పొట్టి వంగడా లాంటి తాడి చెట్లను పెట్టి వత్తిని కాపాడే విధంగా చర్యలు చేపట్టి ప్రభుత్వం దష్టికి తీసుకువెళ్లాలని కోరారు. 50ఏళ్ల నిండిన ప్రతి గీతా కార్మికునికి ఐదువేల రూపాయల పింఛన్ ఇవ్వాలని కోరారు. రఘునాథ్ పల్లి మండలం ఖిల షాపూర్ గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న నిర్మించిన కోట శిధిలావస్తకు చేరిందిని, కోటను పునరుద్ధరించి పాపన్న ఏలిన కోటలను పర్యటన కేంద్రం గా అభివద్ధి చేయాలని, హనుమకొండ హైవే పై రఘునాథ్ పల్లి మండలం నుండి ఖిలా షాపూర్ పోయే ఎంట్రన్స్ లో సర్దార్ సర్వాయి పాపన్న కళాతోరణం ఏర్పాటు చేయాలని కోరారు.జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న పేరు నామకరణ చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో కేజీ కేఎస్ జిల్లా కమిటీ సభ్యులు పరిధిల భాస్కర్, బండి కొండయ్య, మండల అధ్యక్షులు మూల మహేష్, కమ్మగాని పరమేష్, మొలుగూరి సంతోష్, గూడ రవీందర్, రవి, బాల్నెకార్తీక్‌లు పాల్గొన్నారు.

అధికారులు బాధ్యతతో పనిచేయాలి
అధికారుల సమావేశంలో ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి



నవతెలంగాణ-తొర్రూరు

గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృతనిశ్చయంతో, చిత్తశుద్ధితో ప్రత్యేక దృష్టి పెడుతుందని అందుకు అనుగుణంగా అధికారులు బాధ్యతతో పనిచేయాలని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి అన్నారు. గురువారం సాయంత్రం స్థానిక క్యాంపు కార్యాలయంలో జరిగిన రివ్యూ సమావేశంలో ఆమె మాట్లాడారు. ఈసందర్భంగా సమీక్షలో అధికారులతో నియోజకవర్గంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలపై ఎమ్మెల్యే యశస్వినీఝాన్సీరెడ్డి చర్చించారు. తొర్రూరు మండలంలోని వివిధ గ్రామాలలో నూతన గ్రామ పంచాయితీ భవనాల స్థల కేటాయింపు, గ్రామాల్లో నెలకొన్న సమస్యలతో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాలపై అధికారులతో చర్చించారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెడుతుందని, అందుకు అధికారులు బాధ్యతతో పనిచేయాలని ఎమ్మెల్యే యశస్వినీఝాన్సీ రెడ్డి అధికారులకు సూచించారు. ఈకార్యక్రమంలో తొర్రూరు మున్సిపల్ కమిషనర్ శాంతి కుమార్, పలు శాఖల అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

లేఅవుట్ నిబంధనలు పాటించాలి
అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో



నవతెలంగాణ-తొర్రూరు

ప్రతి ఒక్కరు లేఅవుట్ నిబంధనలు పాటించాలని అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో అన్నారు. గురువారం కంఠాయి పాలెంరోడ్డులోని బృందావన ఎస్టేట్ వెంచర్‌ను మున్సిపల్ కమిషనర్ శాంతికుమార్‌తో కలిసి పరిశీలించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ లేఅవుట్ నిబంధనలు పాటించాలని ఎవరైతే లేఅవుట్‌కు విరుద్ధంగా నిర్మాణాలు చేపడతారో మున్సిపల్ చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ ఎఫ్‌టీఎల్ నుండి 100 మీటర్లు బఫర్ జోన్ నుండి 100 మీటర్ల వరకు ఎటువంటి ఇంటి నిర్మాణాలు, వాణిజ్య నిర్మాణాలు చేపట్టకూడదన్నారు. ప్రతి ఒక్కరూ లేఅవుట్ అనుమతి తీసుకున్న తర్వాతనే నిర్మాణం చేపట్టాలన్నారు. అనంతరం పట్టణంలోని రెండవవార్డులో ఉన్న లైబ్రరీని ఆకస్మికంగా తనిఖీ చేశారు. అందులో స్టాక్ రిజిష్టర్లను పరిశీలించారు. ఈకార్యక్రమంలో టిపిటీవీఎస్ రమేష్, హెల్త్ అసిస్టెంట్ రాజు, సానిటరీ ఇన్స్‌పెక్టర్ దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

పేదల పక్షాన ఎర్రజెండా పోరాటం..
సీపీఐ(ఎం) మున్సిపల్ ఫ్లోర్ లీడర్
జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సుర్ణపు సోమయ్య



నవతెలంగాణ-మహబూబాబాద్

పేదల పక్షాన ఎర్రజెండా నిలబడి పోరాడుతుందని సీపీఐ(ఎం) మున్సిపల్ ఫ్లోర్ లీడర్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సుర్ణపు సోమయ్య అన్నారు. గురువారం మహబూబాబాద్‌లోని ఎల్బీజీ నగర్ నగర్ సీపీఐ(ఎం) 7వ మహాసభ బడుగుల లక్ష్మయ్య అధ్యక్షతన జరగింది. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిదిగా సోమయ్య విచ్చే సిమాట్లాడారు. కేంద్రంలో బీజేపీమూడోసారి అధికారంలోకి వచ్చి భారత దేశాన్ని ప్రపంచ దేశంలో లోనే నెంబర్ వన్ దేశంగా ఉంచుతామని అరచేతిలో వైకుంఠం చూపించారని విమర్శించారు. పేదలకోసం పనిచేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన తరువాత ధనవంతులకు దేశ సంపదను బడ బాబులకు దోచి పెడుతుందన్నారు. ఈమహాసభలో సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సమ్మెట రాజమౌళి, పట్టణ కార్యదర్శి బానోతు సీతారాంనాయక్, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు రావుల రాజు, అల్లి శ్రీనివాస్, పట్టణ కమిటీ సభ్యులు కుమ్మరి కుంట్ల నాగన్న, తోట శ్రీనివాస్, మాజీ ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎండీ.రజాక్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్‌కే.ఉస్మాన్, బూర్గుల లక్ష్మణ్, శాఖ కార్యదర్శి ఎస్.కె బేగం, ఆకుల సతీష్, శాఖ సభ్యులు నగేష్, ముఖరాజన్ వెంకన్న, సురేష్, బట్టు బద్రి, లింగన్న, సంపత, కిషన్, గాంధీ, వీరన్న, రవి, పార్టీ సభ్యులు పాల్గొన్నారు

ఎఎల్‌వో కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలి..
సీపీఐ(ఎం) కేసముద్రం మండల కమిటీ డిమాండ్



నవతెలంగాణ-కేసముద్రంరూరల్:

కేసముద్రం మండల కేంద్ర ంలోని మహాత్మ జ్యోతిరావు పూలే సెంటర్‌లో సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వ ర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా సీపీఐ(ఎం) పార్టీ మండల కార్యదర్శి గొడిశాల వెంకన్న మాట్లాడుతూ పారిశ్రామిక ప్రాంతంగా అనేక రంగాల వేలాది కార్మికులతో విలసిల్లుతున్న కేసముద్రం మండల కేంద్రంలో తక్షణమే సహాయ కార్మిక అధికారి (అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్)ఎఎల్‌వో కార్యాలయాన్ని తక్షణమే ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్మిక సంక్షేమ కార్యాలయం దీనికి సంబంధించిన కార్యాలయం దాదాపు 35 కిలోమీటర్ల దూరంలో తొర్రూరులో ఉండడం మూలాన కార్మికులు చాలా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని అధికారులు ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్లి తక్షణ చర్యలు చేపట్టి కేసముద్రం మండల కేంద్రంలో ఎఎల్‌వో కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) పార్టీ మండల కమిటీ సభ్యులు మోడం వెంకటేశ్వర్లు, చాగంటి కిషన్, బొబ్బల యాకుబ్‌రెడ్డి, తాడబోయిన శ్రీశైలం, అల్లుగొండ సావిత్ర, నీరుటి జలంధర్, సీఐటీయూ మండల కార్యదర్శి జల్లే జయరాజు తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ స్కాలర్‌షిప్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి
ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ పట్ల మధు



నవతెలంగాణ-మహబూబాబాద్

రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న రూ.8,500 కోట్ల స్కాలర్‌షిప్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ పట్ల మధు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎదుట గురువారం నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా మధు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగం పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని, స్కాలర్‌షిప్‌లు విడుదల చేయకపోవడం వల్ల పేద విద్యార్థులకు చదువు అనేది అందరి దాక్షగా మారిందన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి స్కాలర్‌షిప్స్, ఫీజురీయిం బర్స్‌మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కో కన్వీనర్ గంధసిరి జ్యోతిబసు, నాయకులు ప్రవీణ్, వెంకటేష్ మహేష్, వినోద్, వినయ్, ప్రవళిక, అనూషలు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) గ్రామ కార్యదర్శిగా వీరభద్రం ఎన్నిక

నవతెలంగాణ-గార్ల:

సీపీఐ(ఎం) పార్టీ గోపాలపురం పురం గ్రామ శాఖ కార్యదర్శి గా ఇమ్మడి వీరభద్రంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. రెండు రోజుల క్రితం మంగపతిరావు భవనంలో జరిగిన 12వ శాఖ మహాసభలో వీరభద్రంను ఎన్నుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ప్రజలను సమీకరించి పోరాటాలు చేస్తానని చెప్పారు. ఈకార్యక్రమంలో జిల్లా, మండల నాయకులు కె.శ్రీనివాస్, కె.ఈశ్వర్‌లింగం, ఐ.గోవింద్, ఉపేందర్ రెడ్డి, వీపీ వెంకటేశ్వర్లు, ఇమ్మడి గోవింద్, శాఖ కార్యదర్శి బొబ్బా ఉపేందర్‌రెడ్డి, మండల, శాఖ కమిటీ సభ్యులు సీహెచ్.ఎల్లయ్య, వై.రామారావు, జడ శ్రీను, ఐ.వీరభద్రం, టి.నవీన్, జీ.రవి, జీ.కొండల్‌రావు, పి.వీరభద్రం, సిహెచ్.ఉపేందర్, వై.శ్రీను తదితరులు ఉన్నారు.

నగరం శాఖ కార్యదర్శిగా సంపత్ ఎన్నిక..

నగరం శాఖ నూతన కార్యదర్శిగా చింత సంపత్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా నాయకులు భూక్య హరి తెలిపారు. గురువారం చింత బాలకృష్ణ అధ్యక్షతన జరిగిన శాఖ మహసభలో పార్టీ సీనియర్ నాయకులు ఎం.లక్ష్మయ్య జెండా ఆవిష్కరణ చేశారు. ఈకార్యక్రమంలో మండల శాఖ నాయకులు వీపీ.వెంకటేశ్వర్లు, చింత బాబు, చింత సత్యం, బచ్చల నాగేశ్వరరావు, రామ్మూర్తి, తదిరులు పాల్గొన్నారు.

మార్కెట్ చైర్మన్ తిరుపతిరెడ్డికి సన్మానం



నవతెలంగాణ-తొర్రూర్‌రూరల్

తొర్రూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నూతనంగా హనుమాండ్ల తిరుపతిరెడ్డి నియామకమైన సందర్భంగా ఎమ్మెల్యే యశస్వినీరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి తమపై ఎంతో నమ్మకంతో ఇచ్చిన పదవికి వన్నె తచ్చేలా కృ షిచేసి రైతులకు ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేస్తానని హామీ ఇచ్చారు. సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తానని చెప్పారు. ఈకార్యక్రమంలో పాలకుర్తి నియోజకవర్గ సీనియర్ నాయకులు నిరంజన్ రెడ్డి, నెహ్రూనాయక్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు అచ్చిరెడ్డి వెంకటాచారి, విశ్వప్రసాద్, రామ్మూర్తి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నీరులేక వెలవెల బోతున్న చెరువులు..!



అధికారుల నిర్లక్ష్యంతో ప్రారంభంగాని పనులు..
టెండర్లు పాడినా.. కాంట్రాక్టర్ల జాడేది..?

నవతెలంగాణ-మరిపెడ

మహబూబాబాద్ జిల్లాలో డోర్నకల్ నియోజకవర్గం అతివృష్టి, అనావృష్టికి విలవిల లాడుతుంది. ఆగస్టు నెలలో కళకళలాడిన చెరువులు సెప్టెంబరు 1న చెరువులకు గండ్లు పడి సుక్క నీరు లేక వెలవెలబోతున్న దయనీయ స్థితి నెలకొంది. వివరాల్లోకి వెళితే సెప్టెంబరు 1న మహబూబాబాద్ జిల్లాలో కురిసిన భారీ వర్షాలకు కుంటలు, చెరువులు, వాగులు, వంకలు, పొంగిపొర్లి మున్నేరు, ఆకేరు, పాలేరు, వాగులు ఉప్పొంగి ఈప్రాంతమంతా జలదిగ్బంధంలో నిలిచిపోయిన సంఘటన మనమందరం చూశాం.. అంతేగాక తండ్రి బిడ్డ వరదలో చిక్కుకొని చనిపోయిన సంఘటన రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం కలిగించింది. భారీ వర్షాల కారణంగా జిల్లాలో 196 చెరువులకు గండ్లు పడగా డోర్నకల్ నియోజకవర్గంలో 53 చెరువులకు, మరో10 కుంటలు, చెక్ డ్యాంలకు గండిపడి చుక్క నీరు లేకుండా బయటికి వెళ్లిపోయిన పరిస్థితి నెలకొంది. కొన్ని చెరువులు పూర్తిగా దెబ్బతినగా, కొన్ని చెరువులు పాక్షికంగా దెబ్బతిన్నాయి. అంతేగాక ఆకేరు, మున్నేరు, పాలేరు వాగులపై నెలకొల్పిన చెక్ డ్యాంలు ధ్వంసమైనట్లు సమాచారం. ఈ నేపథ్యంలో అయ్యగారిపల్లి, నేరడ, కందికొండ, సూదులపెల్లి, గుండ్రాతిమడుగు, కొరవి, చింతపల్లి, కొత్తూరు, వంతడుపుల, పెద్దనాగారం, ముడుపుగల్లు, జయపురం, బోజ్జన్నపేట, పడమటి గూడెం, రామన్నగూడెం, ముంగిమడుగు, బొజ్జన్నపేట, పెద్దనాగారంలో, రెండు చెరువులు కొమ్ములవంచ, జయపురం.కౌసల్యదేవుపల్లి, ముంగిమడుగు, బూర్గంపాడు, వెన్నారం, చిలుకోడు, ఎడ్జెర్ల, చిలంచర్ల, నిలకుర్తి, బాబోజి గూడెం, గిరిపురం, వీరారం, ఎల్లంపేట, గుండెపూడి, ములకలపల్లి, ఆనేపురం రాంపురం, గాలివారిగూడెం, అబ్బాయిపాలెం, ఊల్లెపల్లి, తుమ్మల చెరువు తండా, వీసంపల్లితోపాటు కుంటలు చెక్ డ్యాంలు గండ్లు పడినట్లు సమాచారం.

అందుబాటులో ఉండని అధికారులు..!

జిల్లాలో భారీ వర్షాలకు కుంటలు, చెరువులకు గండ్లు పడి రైతుల పంటపొలాలు తీరమైన నష్టం వాటిల్లిన పరిస్థితి ఉంది. ప్రభుత్వానికి, రైతులకు మధ్య ఉన్న అధికారులు మాత్రం ఎక్కడ కూడా ఫీల్డ్ పై కానరావడం లేదని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. మాచెరువులు, కుంటలు దెబ్బతిన్నాయని వాటికి మరమ్మత్తులు చేయాలని కార్యాలయానికి వెళ్లి అధికారులకు మొరపెట్టుకున్నా వారు పెడ చెవినపెడుతున్నారని పలువురు రైతులు వాపోయారు. లక్షల రూపాయలు పెట్టుబడులతో ప్రారంభమైన ఖరీఫ్ సాగు నీళ్లలో కలిసిపోయినట్లు వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు అటు కార్యాలయంలో ఉండరు. ఫీల్డ్ పైకి రారు. మరి ఎక్కడ పని చేస్తున్నారని పలువురు రైతులు జిల్లా అధికారులను ప్రశ్నిస్తున్న వైనం ఏర్పడింది.

టెండర్లు పాడినా కాంట్రాక్టర్ల జాడేది..?

ఇటీవల కాలంలో కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న చెరువులు, కుంటలకు మరమ్మత్తులు చేయడానికి ప్రభుత్వం ఏర్పాటు చేసిన టెండర్లను కొంతమంది కాంట్రాక్టర్లు దక్కించుకున్నప్పటికీ నేటికీ పనులు ప్రారంభించకపోవడంలో ఆంతర్యమేమిటని పలువురు రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఖరీఫ్ సీజన్‌లో పంటలు దెబ్బతిని పోగా, చెరువులు, కుంటలకు మరమ్మత్తులు చేసినట్లయితే కనీసం రబీలోనైనా నీరును నిల్వ చేసుకునే అవకాశం ఉందని తెలిపారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి టెండర్ పాడినా కాంట్రాక్టర్లపై ఒత్తిడి తీసుకొచ్చి పనులు జరిగేలా చర్యలు తీసుకోవాలని పలువురు రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

ఎడ్జర్ల చెరువుకు మరమ్మత్తులు చేయాలి
చిత్తనూరి బాబు, రైతు



మండలంలో అతిపెద్ద చెరువు ఎడ్జర్ల పెద్ద చెరువు దాని కింద పారకం సుమారు 400 ఎకరాలు, దాని లోతట్టు ప్రాంతం 400 ఎకరాలు ఉంటుందని రైతు తెలిపారు. సెప్టెంబరు 1న కురిసిన వర్షాలకు చెరువుకు గండిపడి చుక్కనీరు లేకుండా వెళ్లిపోవడంతో రైతులు దిగాలుపడి చూస్తున్నారని రైతు చిత్త నూరి బాబు తెలిపారు. ప్రభుత్వ స్పందించి త్వరగా చెరువు కట్టకు మరమ్మత్తులు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు.

కొన్ని చెరువులకు టెండర్లు..
ఇరిగేషన్ ఈఈ సుదర్శన్ రావు

డోర్నకల్ నియోజకవర్గంలోని ఇరిగేషన్ శాఖ పరిధిలో సుమారు 53 చెరువులకు గండి పడినట్లు ఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సుదర్శన్‌రావు తెలిపారు. మేజర్ పనులకు కొన్నింటికి టెండర్లు ఆగినట్లు, చిన్న చిన్న కుంటలు చెక్ డ్యాంలకు టెండర్లు పాడినట్లు తెలిపారు. వర్షాలు ఆగిపోతే పనులు ప్రారంభిస్తారని, పాడిన టెండర్ ప్రకారంగా పనులు చేయకపోతే వాటిని పరిశీలిస్తామన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక పారదర్శకంగా ఉండాలి
కార్యకర్తల సమావేశంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డాక్టర్ జాటోతు రామచంద్రు నాయక్
లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ..



నవతెలంగాణ- మరిపెడ

ప్రజల ఆకాంక్ష మేరకు ఏర్పడిన ప్రజా పాలన ప్రభుత్వాన్ని కాపాడాల్సిన బాధ్యత పార్టీ నాయకులు, కార్యకర్తలపై ఉందని ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో ప్రతి కార్యకర్త పారదర్శకంగా ఉండాలని డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్, డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ అన్నారు. గురువారం మరిపెడ పట్టణ కేంద్రంలోని స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈసమావేశానికి మండల అధ్యక్షులు పెండ్లి రఘువీరారెడ్డి అధ్యక్షత వహించగా హాజరైన ఎమ్మెల్యే రామచంద్రునాయక్ ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ డిసెంబర్‌లో ఇందిరమ్మ ఇండ్ల ప్రక్రియ ప్రారంభం జరుగుతుందని తెలిపారు. అర్హులైన పేదలను మాత్రమే గుర్తించాలని కార్యకర్తలకు సూచించారు. ఇందిరమ్మ కమిటీలలో ఉన్న సభ్యులకు నాయకులు, కార్యకర్తలు సహకరించాలన్నారు. ఇండ్లు నిర్మించుకుంటున్న వారికి దశలవారీగా బిల్లులు చెల్లిస్తామన్నారు . గత బీఆర్ఎస్ 10 ఏళ్ల పాలనలో 2200 మందికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇచ్చారని, అందులో425 మాత్రమే లబ్ధిదారులకు చేరాయని ఆయన బీఆర్ఎస్‌పై మండిపడ్డారు. మన ప్రభుత్వం అలాకాకుండా సంవత్సరానికి నియోజవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చే విధంగా ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. రైతు రుణమాఫీని దసరా దీపావళి లోపు పూర్తి చేస్తామన్నారు, కొంతమందికి కేవైసీ సక్రమంగా లేకపోవడంతో డబ్బులు జమ కాలేదని వివరించారు. ఇటీవల కాలంలో కురిసిన భారీ వర్షాల వల్ల రుణమాఫీకి జాప్యం జరిగిందని తెలిపారు. మానవతా హృదయంతో నిర్వాసితులను ఆదుకోవడానికి వరద బాధితులకు ప్రభుత్వం బాసటగా నిలిచిందని తెలిపారు. అందులో భాగంగానే నష్టపోయిన వరద బాధితులకు ప్రతి ఇంటికి రూ.16 వేలు తక్షణ సాయం కింద అందించినట్లు ప్రకటించారు. రాష్ట్రంలో ప్రతి పేదోడికి ఇల్లు ఉండాలనే సంకల్పంతో ప్రతి ఏటా నియోజక వర్గానికి 3500 ఇండ్లు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. వచ్చే సంక్రాంతి లోపు పేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని హామీ ఇచ్చారు. ఈసమావేశంలో ఎబిసీసీ సభ్యులు డాక్టర్ అనిల్‌కుమార్, జిల్లా నాయకులు ఒంటికొమ్ము యుగంధర్ రెడ్డి, నియోజవర్గ నాయకులు కాలం రవీందర్‌రెడ్డి, కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పెద్ద బోయిన ఐలుమల్లు, పట్టణ అధ్యక్షులు తాజోద్దీన్, మైనార్టీ జిల్లా నాయకులు ఎస్‌కే.ఆఫ్జల్, అఫ్సర్, అజీజ్, నరసింహారెడ్డి, విజయ్ నాయక్, తదితరులు ఉన్నారు.

అధికారంలోకి వచ్చిన పదినెలల్లోనే అభివృద్ధి పనులు చేశాం..



కళ్యాణ లక్ష్మి, సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో విప్ డాక్టర్ రామచంద్రనాయక్

నవతెలంగాణ- దంతాలపల్లి

అధికారంలోకి వచ్చిన పది నెలల్లోనే అభివృద్ధి పనులు చేశామని, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రునాయక్ అన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో డోర్నకల్ నియోజకవర్గం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ కల్యాణ లక్ష్మి, సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మండలంలో 13 మందికి ఒక్కొక్కరికి రూ.లక్ష చొప్పున 13 లక్షల కళ్యాణ లక్ష్మి చెక్కులను, అదేవిధంగా సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణి చేశారు. అనంతరం జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో దాతల సహాయంతో పురుషుల మూత్రశాల గదులను కట్టించి ప్రారంభించారు. ఈసందర్భంగా విప్ మాట్లాడుతూ డోర్నకల్ నియోజకవర్గంలో అధికారం లోకి వచ్చిన 10 నెలల్లోనే వివిధ అభివృద్ధి పనులను చేశామన్నారు. డోర్నకల్ నియోజకవర్గం లోని దంతాలపల్లి ప్రభుత్వ పాఠశాల ఆదర్శంగా నిలిచిందని, మూత్రశాలలు ఏర్పాటు చేయటానికి యుద్ధ ప్రాతిపదికన దాతలు ముందుకు రావడం హర్షించదగ్గ విషయమన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లలు పేదింటి పిల్లలు వారికి పాఠశాలలో అన్ని మౌళిక సతుల కోసం పాఠశాల ఉపాధ్యాయులు ఒక్కొక్కరు ఒక్కొక్క మౌళిక వసతుల కోసం పాఠశాల ఉపాధ్యాయులు దాతలుగా ముందుకొచ్చి, కొంతమంది దాతల సహకారంతో మౌలిక వసతులు ఏర్పాటు చేసుకొని పాఠశాలను అభివృద్ధి దిశగా నడిపించాలన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో రూ.ఏడు లక్షల కోట్ల అప్పుల్లో కూరుకుపోయిన రాష్ట్రాన్ని నడపలేక తెలివిగా కేసీఆర్ తప్పుకున్నారని, మళ్లీ గెలిస్తే రాష్ట్రాన్ని నడపలేని పరిస్థితుల్లో రాష్ట్ర ఆస్తులు అమ్మాల్సిన పరిస్థితి వస్తే, రాష్ట్ర ప్రజలు పరిగెత్తించి కొడుతారనే భయంతో తెలివిగా తప్పుకున్నారని హెద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రూప్ రాజకీయాలు చేస్తే సహించేదిలేదని, పార్టీలో చీలికలు చేసే వారిని, పక్కనుండి గోతులు తోడే వారిని, వెన్నుపోటు పొడిచే నాయకులను నమ్మేది లేదని, స్పష్టంగా చెప్పుతున్నానని హెచ్చరించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కష్టపడే వారికి పార్టీలో మంచి భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. ఈకార్యక్రమంలో తహసీల్దార్ చంద్ర రాజేశ్వర్, ఎంపీడీవో వివేక్‌రామ్, తొర్రూర్ మార్కెట్ వైస్ చైర్మన్ భట్టు నాయక్, వ్యవసాయ అధికారిని వాహిని, మండల విద్యాధికారి శ్రీదేవి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, పునోటి బాలాజీ, కొమినేని సతీష్, తొండ చిన్న రాములు, ఏరుకొండ యాకయ్య, కారు పోతుల అనిల్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రద్దయిన రైళ్లను పునరుద్ధించాలి.. కొత్త రైళ్లను నిలుపుదల చేయాలి..
మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాంనాయక్



నవతెలంగాణ-కేసముద్రం రూరల్/మహబూబాబాద్

మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్

సికింద్రాబాద్ రైల్ నిలయంలో దక్షిణ మధ్య రైల్వే కార్యాలయంలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, సౌత్ సెంట్రల్ రైల్వే జీఎం అరుణ్ కుమార్‌జైన్ ఆధ్వర్యంలో గురువారం సమావేశం జరిగింది. ఈసమావేశంలో మహబూ బాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాంనాయక్ , ఇతర ఎంపీలు రైల్వేశాఖ అధికారులు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎంపీ బలరాంనాయక్ మాట్లాడుతూ రైళ్ల హాల్టింగ్, కొత్త రైల్వే లైన్, రైల్వే అండర్ బ్రిడ్జిలు, ఇజ్జాత్ పాస్ అనేక సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.గతంలో కేసముద్రం రైల్వేస్టేషన్‌లో ఆల్టింగ్ కలిగి ఉండే బీదర్ సూపర్ ఫాస్ట్ ఎక్స్ ప్రెస్, పద్మావతి ఎక్స్‌ప్రెస్ (అప్), కరీంనగర్ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్, సాయినగర్ షిర్డీ, సాయినగర్ షిర్డీ వీక్లీ ఎక్స్‌ప్రెస్‌లను పునరుద్ధరించాలని కోరారు. కేసముద్రం ప్రాంత ప్రజల అవసరాలకు అనుగుణంగా నాగర్ సోల్ ఎక్స్ ప్రెస్, ఇంటర్‌సిటీ ఎక్స్ ప్రెస్ రెండు రైళ్లు కేసముద్రంలో ఆల్టింగ్ ఇప్పిస్తే హైదరాబాద్‌కు వెళ్లే ప్రయాణీలకు సౌకర్యంగా ఉంటుందన్నారు. .రద్దు చేసిన ప్యాసింజర్ రైళ్లను పునరుద్ధరణ చేయాలని కోరారు. తాళ్ల పూసపల్లి వద్ద గేట్ నెంబర్ 79 ఎస్ నెంబర్ 428/10-12 వద్ద అండర్ పాస్ బ్యాలెన్స్ పనులు పూర్తి చేయాలని తెలిపారు. ఎంపీ తో పాటు కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి,కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు, జూలకంటి సీతారాం రెడ్డి తదితరులు ఉన్నారు.

సీన్ రీకన్‌స్ట్రక్షన్‌కు తీసుకు వచ్చిన నిందితులపై దాడికి యత్నం





సీతంపేటలో ఉద్రిక్తత.. పోలీసులను అడ్డుకున్న గ్రామస్తులు..
నిందితుల్లో కొందరిని తప్పించారంటూ కుటుంబ సభ్యులు, గ్రామస్తుల ఆందోళన
నిందితులను శిక్ష పడేలా చేస్తామని ఎస్పీ హామీ

నవతెలంగాణ-గార్ల:

ఐదురోజుల క్రితం మండలంలోని సీతంపేట గ్రామంలో హత్యకు గురైన గుమ్మడి మహేష్ హత్య ను సీన్‌రీకన్‌స్ట్రక్షన్ చేసేందుక నిందితులను గురువారం భారీ బందోబస్తు మధ్య గ్రామంలోని హత్య జరిగిన ఇంటికి తీసుకురాగా గ్రామంలో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. కొందరు నిందితులను పోలీసులు తప్పించారని నిందితులను తీసుకువెళ్తున్న పోలీసులకు కుటుంబ సభ్యులు, గ్రామస్థులు అడ్డు పడి దాడికి యత్నించగా పోలీసులు అడ్డుకోవడంతో రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. ఐదుగురు నిందితులపై ఫిర్యాదు చేయగా పోలీసులు ఇద్దరిని మాత్రమే అరెస్ట్ చేసి మిగతా వారిని కాపాడే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపిస్తూ జిల్లా ఎస్పీ సుధీర్ రాం నాథ్ కేకన్ ఎదుట ఆందోళన నిర్వహించారు. మహేష్ హత్యలో పూర్తి స్థాయిలో విచారణ చేసి హత్యకు సహకరించిన వారిని కూడా అరెస్ట్ చేసి మాకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ పోలీసులను అడ్డుకుని ఆందోళన నిర్వహించారు. ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ జోక్యం చేసుకుని మృతుని కుటుంబ సభ్యులు ఇతర నిందితుల వివరాలు కూడా ఇస్తే వారిని అదుపులోకి తీసుకుని విచారించి మృతుడి కుటుంబానికి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.

మిగతా ముగ్గురు నిందితులను అరెస్ట్.. చేయాలి

తన సోదరుడు మహేష్‌ను హత్య చేసిన వారిలో గ్రామంలోని ఇద్దరు వ్యక్తులతో పాటు నిందితురాలి సోదరుడు సహకరించారని వారిని కూడా అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని మృతుడు మహేష్ సోదరుడు గుమ్మడి రాజు తన తల్లి తో కలిసి విలేకరులతో మాట్లాడుతూ ఆవేదన వెలిబుచ్చారు. పిటిషన్‌లో ఐదుగురు నిందితులు ఉన్నారని పూర్తి విచారణ చేసి న్యాయం చేయాలని స్థానిక ఎస్సై, సీఐ లకు ఫిర్యాదు చేసినా వారిని కేసు నుండి తప్పించి కేవలం ఇద్దరు వ్యక్తులపైనే కేసు నమోదు చేశారని మృతుడి కుటుంబ సభ్యులు ఆరోపించారు. పోలీసు లు పారదర్శకంగా విచారణ చేపట్టి మిగతా ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసి మాకు న్యాయం చేయాలని మహేష్ కుటుంబ సభ్యులు కన్నీటిపర్యంతమయ్యారు. గార్ల, బయ్యారం సీఐ రవికుమార్, గార్ల, బయ్యారం ఎస్సైలు జీనత్‌కుమార్, తిరుపతిల అధ్వర్యంలో పోలీసు యంత్రాంగాన్ని ఏర్పాటు చేసి బందోబస్తు ఏర్పాటు చేశారు.

గృహజ్యోతి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి
ప్రజలకు అవగాహన
డీఈ మధుసూదన్

నవతెలంగాణ-నెల్లికుదురు

గృహజ్యోతి 2 యూనిట్ల ఉచిత విద్యుత్‌ను ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించినట్లు తొర్రూర్ డీఈ మధుసూదన్ తెలిపారు. మండలంలోని నర్సింహులగూడెం గ్రామ శివారు సుందర్‌తండాలో మునిగలవీడు సబ్ స్టేషన్ ఏఈ భార్గవితో కలిసి పర్యటించి అనంతరం ఆలేరు గ్రామంలో అదనపు ట్రాన్స్‌ఫార్మర్‌ను గురువారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని నర్సింహులగూడెం గ్రామ శివారు సుందర్ తండాలో విద్యుత్ మీటర్లు లేని వారికి అవగాహన కల్పించినట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహజ్యోతి 200 యూనిట్ల ఉచిత విద్యుత్తును సద్వినియోగం చేసుకోవాలని, ప్రతి ఒక్కరూ మీటర్లు ఇంటికి అమర్చుకోవాలని వారు సూచించారు. మీటర్లు లేని ప్రతి ఒక్కరూ విద్యుత్ అధికారులకు సహకరించి రూ.938 చెల్లించినట్లయితే కొత్త మీటర్లు అమర్చుతారని తెలిపారు. అనంతరం ఆలేరు గ్రామంలోని స్థానిక ఎస్సీ కాలనీలో రూ.రెండు లక్షల నలభై వేల విలువ గల అదనపు ట్రాన్స్‌ఫార్మర్‌ను డీఈ మధుసూదన్, ఏఈ భార్గవి కలిసి ప్రారంభించారు. ఈకార్యక్రమంలో శ్రీరామగిరి సబ్ స్టేషన్ విద్యుత్ సిబ్బంది, పాల్గొన్నారు.



అనాథలకు సేవచేయడం అభినందనీయం..

కాంగ్రెస్ నాయకులు వంటికొమ్ము యుగంధర్ రెడ్డి

వృద్ధులు, దివ్యాంగులు, అనాథలకు నిత్యవసరాలు పంపిణీ..



నవతెలంగాణ-మరిపెడ

సాయం చేసేవారు చాలా మంది ఉంటారు కాని సేవ చేసేవారు మాత్రం ముందుకు రారని అలాంటి సేవ బాలవికాస వారు చేయడం అభినందనీయమని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఒంటికొమ్ము యుగంధర్‌రెడ్డి అన్నారు. గురువారం మరిపెడ పట్టణ కేంద్రంలోని స్థానిక బాలవికాస స్వచ్ఛంద సేవసంస్థ కార్యాలయంలో వారి ఆధ్వర్యంలో అనాథలకు వృద్ధులకు, దివ్యాంగులకు బట్టలు, నిత్యవసర సరుకులు, బియ్యం 30 మందికి పంపిణీ చేశారు. ఈపంపిణీ కార్యక్రమం దంతాలపల్లి బాలవికాస స్వచ్ఛంద సేవా సంస్థ మేనేజర్ కందునూరి సుకన్య ఆధ్వర్యంలో నిర్వహించగా ముఖ్యఅతిథిగా హాజరైన యుగంధర్ రెడ్డి మాట్లాడారు. కన్న తల్లిదండ్రులను, పిల్లలను వదిలేస్తున్న నేటి రోజుల్లో కొడుకులు బిడ్డలు లేని అనాథలందరిని హక్కుల చేర్చుకొని వారిని కంటికి రెప్పలా కాపాడుతూ సేవ చేస్తున్న బాలవికాస వారికి వారంతా రుణపడి ఉంటారని తెలిపారు. ఈకార్యక్రమంలో సూర్య ఏజెన్సీ ప్రొపరేటర్ ఉప్పల కృష్ణమూర్తి సీత మహాలక్ష్మి ఉప్పల సత్యం, కృష్ణవేణి, మున్సిపాలిటీ కౌన్సిలర్ ఉప్పల నాగేశ్వరరావు, మాధవీలత, వంగవీటి భద్రయ్యసుభద్ర, శ్రీదేవి, మండల కోఆర్డినేటర్, వార్డు కౌన్సిలర్ గంధసిరి ఉపేంద్ర, రాయల రవి, గుగులోతు నీలా, బాలవికాస స్వచ్ఛంద సంస్థ కో-ఆర్డినేటర్లు, బజ్జూరు ఉపేంద్ర, దొనికెన ఉపేంద్ర, వరలక్ష్మి, ఆర్.ఉష , కె.సమ్మక్క ఎ.ప్రమీల, ఎ.విజయ, వై.రాజేశ్వరి, వై.స్వాతి, యువభారతమ్మ, టి.లలిత, కె.పుష్ప ఎం.వినోద, ఎ.ఉష, టి.కళమ్మ, కేదార తదితరులు పాల్గొన్నారు.

రూ:15 లక్షలతో కొత్తూరు ఫీడర్ పొడగింపు



నవతెలంగాణ-మరిపెడ

పెదనాగారం సబ్‌స్టేషన్ లో విద్యుత్ అంతరాయాలను తగ్గించడం కోసం మెరుగైన సేవలను ప్రారంభించినట్లు తొర్రూర్ డీఈ ఈఎస్ మధు సూదన్ తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ కొత్తూరు ఫీడర్‌లోని అదనంగా మూడు కిలోమీటర్ల కొత్త లైను సపరేట్ బ్రేకర్ వేసి నిలుకుర్తి , పర్కజాలతండా, రేఖ్య తండా, ఒక లైను, కొత్తూరు, చింతలగడ్డ తండాలకు రెండో లైన్ వేసి చార్జ్ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. దీంతో ఈప్రాంత రైతులు, విద్యుత్ వినియోగదారులకు ఎలాంటి విద్యుత్ అంతరాయం సమస్యలు తలెత్తవని, ఈమరమ్మత్తులల కోసం సుమారు రూ.15 లక్షలు వెచ్చించినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో నర్సింహులపేట ఏఈ ఆర్.పాండు నాయక్, సిబ్బంది పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికులకు శిక్షణ తరగతులు



నవతెలంగాణ-తొర్రూర్‌రూరల్

భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు పరిధిలో నమోదైన నిర్మాణ కార్మికులకు నైపుణ్య శిక్షణ అందించాలని కార్మిక శాఖ నిర్ణయించింది. నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్ జాతీయ నిర్మాణ రంగం సంస్థ ద్వారా భవన నిర్మాణ రంగంలో పనిచేయుచున్న 18-45 సంవత్సరాల యువతీయువకులకు 15 రోజులు తాపీ మేస్త్రీ, బిల్డింగ్ వర్క్స్ వృత్తిపరమైన నైపుణ్య అభివృద్ధి తరగతులను తొర్రూర్ రైతు వేదికలో గురువారం శిక్షణ తరగతులు ప్రారంభమయ్యాయి. శిక్షణ సమయంలో ఉచితంగా మధ్యాహ్నం భోజనం, యూనిఫామ్, సేఫ్టీ హెల్మెట్ ఇవ్వబడునని, స్టేషనరి నోట్ బుక్, బాల్ పెన్ బ్యాగ్ ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని, స్టయిఫండ్ రోజుకు రూ.300 చొప్పున 15 రోజులకు లేబర్ డిపార్టుమెంట్ ద్వారా రూ.4500 ఇవ్వబడును.శిక్షణ అనంతరం న్యాక్ స్కిల్ సర్టిఫికెట్ 80శాతం హాజరు ఉన్నవారికి ఇస్తారు. అభ్యర్థులు పూర్తి బయోడేటాతో జిరాక్స్ కాపీలు లేబర్ కార్డు,పేంషన్ కార్డు, ఆధార్ కార్డు, బ్యాంక్ అకౌంట్, 4పాస్ ఫోటోలు తీసుకొని న్యాక్ ట్రైనింగ్ సెంటర్ ఇంచార్జ్ టి.వేణుగోపాల్, కె..శ్రీనివాస్ 7013001819, 9701016636 మొబైల్ నెంబర్లకు సంప్రదించాలని కోరారు.

జీపీ కార్మికులకు పెండింగ్ వేతనాలు చెల్లించాలి



నవతెలంగాణ-గార్ల:

గ్రామ పంచాయతీలలో పని చేస్తున్న కార్మికులకు నాలు గైదు నెలలుగా పెండింగ్‌లో ఉన్న వేతనాలు వెంటనే చెల్లించాలని తెలంగాణ గ్రామ పంచాయతి ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్(సీఐటీయూ) జిల్లా ప్రధాన కార్యదర్శి బండ్ల అప్పిరెడ్డి డిమాండ్ చేశారు. స్థానిక సీఐటీయూ కార్యాలయంలో పిడమర్తి దాస్ అధ్యక్షతన గురువారం జరిగిన సంఘం సమావేశంలో మాట్లాడారు. పెండింగ్ వేతనాలు చెల్లించని యెడల డీపీవో ఆఫీస్ ముట్టిడిస్తామని హెచ్చరించారు. ప్రతినెలా వేతనాలు చెల్లించాలని రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నవంబర్ 5,6 తేదీలలో ఇందిరాపార్కు దగ్గర నిరాహార దీక్షలను జయప్రదం చేయాలని కార్మికులఅందరూ ఐదో తేదీన హైదరాబాద్‌కు చేరుకోవాలని పిలుపునిచ్చారు. ఈసమావేశంలో ఎస్‌డీ.దస్తగిర్, మండల ప్రధాన కార్యదర్శి ఉపేందర్, వీరస్వామి, అశోక్, బంగారయ్య, సంధ్య, మహేష్, శ్రీను, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన



నవతెలంగాణ-కేసముద్రంరూరల్:

కేసముద్రం మండల కేంద్రంలోని మార్కెట్ అంగడి సం తలో ప్రజలకు ఎయిడ్స్‌పై అవగా హన కలిగి ఉండాలనే సంక ల్పంతో సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ మండలి సహకారంతో దిశ ములుగు వారి సమన్వయంతో ప్రాజెక్టు మేనేజర్ శాంతరాజ్ అధ్యక్షతన స్పందన జానపద కళారంజని వారిచే కళాజాత నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పల్లె పల్లె గడప గడప ప్రచారం చేపడుతూ, ప్రతి ఒక్కరికి తెలియపరచి అవగాహన ఉంటే చాలా మేలు జరుగుతుందని, కళాకారులచే ద్వారా వివరించారు. ఎయిడ్స్ వ్యాధి గ్రస్తుల పట్ల వివక్ష చూపకూడదని, ఎవరైనా వివక్ష చూపితే చట్టం 2017 ప్రకారం వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటారని తెలిపారు. మరింత సమాచారానికై టోల్ ఫ్రీ నెంబర్ 1097 కి ఫోన్ చేసి సలహాలు, సూచనలు తీసుకోవచ్చన్నారు. ఈకార్యక్రమంలో సంస్థ సిబ్బంది అవుట్ రిచ్ వర్కర్ రమాదేవి, సరోజన, యాకయ్య, జ్యోతి, చిట్టెమ్మ పాజిటివ్ నెట్‌వర్క్ సూర్య, కళాకారులు పోలేపాక రమేష్, వేంకటాద్రి, రవి, రాజేందర్, శివ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కంఠమహేశ్వర దేవాలయ నిర్మాణానికి విరాళం..



నవతెలంగాణ-కేసముద్రంరూరల్:

కేసముద్రం మండలం ఇంటికన్నె గ్రామంలో గౌడ కంఠమహేశ్వర గుడి నిర్మాణానికి రూ.12 వేల 216లు ధన్నసరి గ్రామం వారి స్వ గృహంలో ధన్నసరి మాజీ సర్పంచ్, సింగల్ విండో డైరెక్టర్ కొండ్రెడ్డి శ్రీవాణిరవీందర్‌రెడ్డి రూ.12వేల 216 అందజేశారు. ఈసందర్భంగా రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ నిర్మాణానికి తన వంతుగా సహాయం అందజేశానని గౌడ కంఠమహేశ్వర స్వామి ఆశీస్సులతో అందరూ సంతోషంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో కమిటీ సభ్యులు కోతి బలజగన్‌గౌడ్, గంధసిరి వెంకటేశ్ గౌడ్, నలమస సందీప్‌గౌడ్, గంధసిరీ నరేష్‌గౌడ్‌లు పాల్గొన్నారు.

సొంతగూటికి చేరిన దాట్ల మాజీ సర్పంచ్



నవతెలంగాణ-దంతాలపల్లి

మండలంలోని దాట్ల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ అనపర్తి మాణిక్యమ్మ, వెంకటయ్య, తన కుమారుడు బీఆర్ఎస్ పార్టీ మండల యూత్ ఉపాధ్యక్షులు అనపర్తి వీరన్న, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రనాయక్ ఆధ్వర్యంలో గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. బాలాజీ ఫంక్షన్ హాల్ లో ప్రభుత్వ విప్ డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే రామచంద్రనాయక్, వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం వారు మాట్లాడుతూ పార్టీలో చేరిన కార్యకర్తలు అందరిని కంటికి రెప్పలా కాపాడుకుంటానని హామీ ఇచ్చారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో కాంగ్రెస్ నాయకులు ఎన్నో ఒడిదొడుకులను ఎదుర్కొన్నారన్నారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు భట్టునాయక్, బాలాజీ, సాదులింగారెడ్డి, నవీన్‌రెడ్డి, గురుపాల్‌రెడ్డి, గుర్రాల లింగయ్య, మాజీ ఎంపీటీసీ కొమ్మినేని సతీష్, గ్రామ పార్టీ అధ్యక్షులు గుండాల ఐలయ్య, మిడతపల్లి వీరన్నలు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో పోటీతత్వం పెరగాలి





పదిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి.

జడ్పీహెచ్ఎస్ పాఠశాలకు కంప్యూటర్లు అందజేత..

మంత్రి సీతక్క

నవతెలంగాణ-ములుగు/ఏటూరునాగారం ఐటిడిఏ

ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థినివిద్యార్థులు పోటీపడి చదివితేనే వారు ఉన్నత స్థానాలకు ఎదుగుతారని, మంచి భవిష్యత్తు ఉంటుందని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, నీటి సరఫరా, స్త్రీ శిశు సంక్షేమ శాఖ ల మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. మౌరిటెక్ ఐటి సంస్థ సౌజన్యంతో ములుగు జిల్లాకు 100 కంప్యూటర్లు పంపిణీ అయ్యాయి. అందులో 10 కంప్యూటర్లను ఏటూరునాగారం జడ్పీహెచ్ఎస్ పాఠశాలకు అప్పగించగా జిల్లా కలెక్టర్ దివాకర్, ఐటిడిఏ పీఓ చిత్రమిశ్రా తో కలిసి మంత్రి సీతక్క విద్యార్థులకు అందజేశారు. ఈసందర్భంగా సీతక్క మాట్లాడుతూ విద్యార్థులకు భవిష్యత్తులో కంప్యూటర్ విద్య ఎంతగానోఉపయోగపడుతుందన్నారు. విద్యతో పాటు విజ్ఞానం, క్రీడా స్ఫూర్తిని పెంపొందించుకోవాలని సూచించారు. విద్యార్థులు తమకు నచ్చిన సబ్జెక్టులను ఎంచుకొని ఇతర విద్యార్థులతో పోటీపడుతూ విద్యలో రాణించాలని సూచించారు. రానున్న రోజులలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థుల సంఖ్య పెంచాలని ఉపాధ్యాయులకు సూచించారు. అన్ని పాఠశాలల్లో డిజిటల్ తరహాలో విద్యార్థులకు విద్యనందించడానికి ప్రభుత్వం కృషి చేస్తుం దన్నారు. ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు పాఠశాల విద్యార్థులను వారి సొంత పిల్లలుగా భావించినప్పుడే విద్యార్థుల్లో మెరుగైన విద్య అందుతుందని మం త్రి తెలిపారు. కేవలం కాలయాపన కోసమే కాకుండా మంచి మనసుతో విద్యార్థులకు బోధన చేయాలన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు కూడా ఉత్తమ ఫలితాలను చేరుకోవాలన్నారు. అలాంటప్పుడే మెరుగైన ఫలితాలు వస్తాయన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి పాణిని, హెడ్మాస్టర్, ఉపాధ్యాయులు, సంబంధిత అధికారులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

క్రెచ్ సెంటర్ల ప్రారంభం ఆపాలి.. విధి విధానాలు విడుదల చేయాలి



జాయింట్‌డైరెక్టర్‌తో చర్చలు జరిపిన

సీఐటీయూ, అంగన్‌వాడీ యూనియన్ నాయకులు

నవతెలంగాణ-ములుగు

ములుగు జిల్లాలో క్రెచ్ సెంటర్ల ప్రారంభం ఆపాలని, క్రెచ్ సెంటర్ల విధి విధానాలు వెంటనే విడుదల చేయాలని, అంగన్‌వాడీల రిలే నిరాహార దీక్షలు అయిదవరోజు హైదరాబాదులోని జాయింట్ డైరెక్టర్ ఆకేశ్వర్‌రావుతో అంగన్‌వాడీ యూనియన్, సీఐటీయూ రాష్ట్ర నాయకులు, ములుగు జిల్లా అంగన్‌వాడీ యూనియన్ నాయకులు చర్చలు జరిపారు. క్రెచ్ సెంటర్ల విధివిధానాలు వాటిపై ఆకేశ్వరరావు దృష్టికి యూనియన్ నాయకులు తీసుకెళ్లారు. వాటితో పాటు రిటైర్మెంట్ బెనిఫిట్స్, పెన్షన్స్, ప్రమోషన్ పొందిన టీచర్స్ వేతనం, ఆరోగ్య లక్ష్మి మెను చార్జీల పెంపు, అన్ని రకాల సమస్యలపై సానుకూలంగా స్పందించారు. క్రిష్ సెంటర్ల వలన అంగన్‌వాడీ టీచర్లకు ఎలాంటి నష్టం లేదని చెప్పారు. ఈవిషయాలన్ని యూనియన్‌లో చర్చించి చెబుతామని తెలిపారు. ఈసందర్భంగా అంగన్‌వాడీ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.జయలక్ష్మి మాట్లాడుతూ క్రెచ్ కేంద్రాలకు పేద ప్రజలకు అందించే సేవలకు వ్యతిరేకం కాదని, క్రెచ్ సెంటర్లు పెట్టడానికి కూడా వ్యతిరేకం కాదని ఇదే సందర్భంలో యూనియన్‌గా మేము ప్రభుత్వాన్ని అడుగుతున్నది ఏమంటే ఐసీడీఎస్, అంగన్‌వాడీ కేంద్రాలలో ఒక కొత్త విధానం తీసుకొస్తున్నప్పుడు అదనంగా వర్కర్, హెల్పర్‌ను పెడుతున్నప్పుడు వీటికి సంబంధించిన విధివిధానాలు ప్రభుత్వం ముందుగా విడుదల చేయాలి కదా అని అడుగుతున్నామన్నారు. విధివిధానాలు ఏమీ లేకుండా ప్రభుత్వం ఇష్టానుసారంగా ములుగు జిల్లాతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాల్లో 1000 క్రెచ్ కేంద్రాలను ప్రారంభించాలనే ప్రయత్నం ప్రభుత్వం చేస్తున్నదని, దీంతో ములుగు జిల్లాతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ తీవ్రమైన ఆందోళనకు గురవుతున్నారన్నారు. 49 సంవత్సరాల నుండి పనిచేస్తున్న అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ మైన మాకు ఉద్యోగ భద్రత ఉంటదా? ఉండదా? అని, మా పనిగంటలేమిటి? కొత్తగా వచ్చే వాళ్లకు పనిగంటలు ఏమిటి? 3 సంవత్సరాల లోపు పిల్లల బాధ్యత ఎవరిది? పోషకాహారం 2 కేంద్రాలకు ఒకటేనా? వేరువేరుగా ఉంటుందా? ప్రీస్కూల్ గ్యారెంటీ ఉందా? లేదా? మొబైల్ క్రెచ్ ఎన్జీవో జోక్యం ఉంది కాబట్టి ఐసీడీఎస్ ప్రైవేటీకరణ అయ్యే అవకాశం ఉందని, ఇంకా తదితర అనేక అనుమానాలు రాష్ట్ర వ్యాప్తంగాఅంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ లో వ్యక్తం అవుతున్నాయని, ముందు విధివిధానాలు విడుదల చేసి, వీటి పైన అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ మా అభిప్రాయాలు తెలుసుకున్న తర్వాత అంగన్‌వాడీ ఉద్యోగుల మైన మేము అంగీకరిస్తేనే ప్రభుత్వం ముందుకు పోవాలి కదా? అని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు. ఈచర్చల్లో సీఐటీయూ ములుగు జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్, అంగన్‌వాడీ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కె.సరోజన, కె.సమ్మక్క, ధనలక్ష్మిలు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలు కళాశాలల వసతి గృహాలు బలోపేతం చేయడం ప్రభుత్వ లక్ష్యం..

మంత్రి సీతక్క

వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖకళాశాలల

బాలుర వసతి గృహం ఆకస్మిక తనిఖీ



నవతెలంగాణ-ములుగు

గురువారం రాత్రి8 గంటల ప్రాంతంలో వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ కళాశాలల బాలుర వసతి గృహాన్ని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్‌తో కలసి మంత్రి సీతక్క ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క విద్యార్థులతో మాట్లాడుతూ అందిస్తున్న భోజన, వసతి సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు వసతి గృహాలను బలోపేతం చేయడం మా ప్రభుత్వ లక్ష్యమని, విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించడం కోసం అధికారులు ఎప్పటికప్పుడు వసతి గృహాలను సందర్శిస్తున్నారని, ఈరోజు జిల్లా లోని అన్ని హాస్టళ్లలో అక్కడే రాత్రి బస చేయడం జరుగుతుందన్నారు. విద్యార్థులు కష్ట పడి చదవటం కాదు ఇష్ట పడి చదవాలి మీతల్లీతండ్రులు మీపైన పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయవద్దని మీకు వసతి గృహాల్లో ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి, కలెక్టర్ దృష్టికి గాని నేరుగా తీసుకురావాలని, జిల్లా అధికారులు నిరంతరం హాస్టళ్లను సందర్శించాలని, అక్కడ ఉన్న అసౌకర్యాలు గుర్తించి వెంటనే వాటిని పరిష్కరించాలని, ఈ ఏడాది ఇంటర్ ఫలితాల్లో ప్రభుత్వ కళాశాలలు మంచి ఫలితాలు తీసుకురావాలని మంత్రి అన్నారు. తర్వాత విద్యార్థులతో కలిసి రాత్రి భోజనం చేశారు. ఈకార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ అధికారి రవీందర్‌రెడ్డి, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ మానస, ఎంపీఓ రహీం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత మెగా వైద్య శిబిరానికి ఆదరణ..

నవతెలంగాణ-కురవి

మండలకేంద్రంలో ధరణి సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ ఆధ్వర్యంలో మహబూబాబాద్ లయన్స్ క్లబ్ ఆఫ్ మహబూబాబాద్ వారు సంయుక్తంగా నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి మంచి ఆదరణ లభించింది. ఈవైద్యశిబిరంలో ప్రముఖ గుండె వైద్యనిపుణులు డాక్టర్ బి.అశోక్ కుమార్, జనరల్ ఫిజీషియన్ డాక్టర్ జి.దీప్తిలు పాల్గొని 140 మందికి బుధవారం బిపి, షుగర్, ఈసిజి పరీక్షలు నిర్వహించారు. వైద్యశిబిరానికి హాజరయిన వారందరికి ఉచితంగా మందులను కూడా అందజేశారు. మహబూబాబాద్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు యాళ్ళ మురళీధర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఉచిత మెగా వైద్యశిభిరంలో లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ రవిచంద్రారెడ్డి, అడిషనల్ క్యాబినెట్ సెక్రటరీ అనుమాల వెంకటేశ్వర్లు, సెక్రటరీ చాడా అశోక్ రెడ్డి, కోశాధికారి సిద్దార్థ్, లయన్స్ క్లబ్ సభ్యులు కరుణాకర్‌రెడ్డి, టీయూడబ్ల్యూజే(ఐజేయూ) జిల్లా అధ్యక్షులు సీహెచ్.శ్రీనివాస్, స్థానిక ప్రముఖులు నూతక్కి నరసింహారావు, వద్దుల సురేందర్ రెడ్డి, మేక దామోదర్ రెడ్డి, సంగెం భరత్, డాక్టర్ ఆర్.శ్రీనివాస్, దుడ్డెల వినోద్, సంగెం హర్షిత్, శ్రీనివాస్, ఆమెడ మల్లిఖార్జున్, కిన్నెర మల్లయ్య, మిర్యాల లచ్చయ్య, దైద భద్రయ్య, గంగరబోయిన రఘు, పిడమర్తి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



దళిత గిరిజన, పీడిత ప్రజల ఆశాజ్యోతి ఎస్ఆర్ శంకరన్

గుగులోత్ కిషన్ నాయక్, గిరిజన సామాజిక చైతన్య వేదిక అధ్యక్షులు



నవతెలంగాణ-మహబూబాబాద్

దళిత, గిరిజన పీడిత వర్గాల ఆశాజ్యోతి ఎస్ఆర్ శంకర ఐఏఎస్ అధికారి అని గిరిజన సామాజిక చైతన్య వేదిక అధ్యక్షులు గూగులోతు కిషన్ నాయక్ అన్నారు. గురువారం మహబూబాబాద్ అంబేద్కర్ విగ్రహం వద్ద గిరిజన సామాజిక చైతన్య వేదిక అధ్యక్షులు గుగులోత్ కిషన్ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి ఎస్ఆర్ శంకరన్ ఐఏఎస్ జయంతి కార్యక్రమంలో కిషన్‌నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వ విధులు నిర్వహిస్తూనే ప్రభుత్వానికి, మావోయిస్టులకు మధ్య అనుసంధాన కర్తగా ఉంటూ చర్చలు సఫలీకృతం కావడంలో క్రియాశీలక పాత్ర పోషించాడన్నారు. నేడు ఇలాంటి అధికారులు లేకపోవడం చాలా బాధాకరమని, ఇలాంటి అధికారులను ఇప్పటి అధికారులు ఆదర్శంగా తీసుకొని ప్రజల కోసం పాటుపడాలన్నారు. ఈకార్యక్రమంలో కేవీపీఎస్ నాయకులు రామ్మూర్తి, సీనియర్ న్యాయవాదులు మామిడాల సత్యనారాయణ, శ్రీధర్ కాంగ్రెస్ ఎస్సీ సెల్, వట్టం భాగ్యమ్మ ఆదివాసి మహిళ సంఘం జిల్లా అధ్యక్షులు, సంపంగి రాంచందర్ వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షులు, న్యాయవాదులు మోహన్‌నాయక్, వాసం అనంద్, సురేష్, చేపూరి గణేష్, నాగారాజు, టిఆర్ఎస్ నాయకులు ముల్క నరేష్, బీసీ సంఘం నాయకులు నరేష్‌యాదవ్ పాల్గొన్నారు.



రక్తదానం చేద్దాం.. ప్రాణదాతలు అవుదాం..

ఎస్పీ డాక్టర్ శబరీష్

దాతలకు ప్రశంసాపత్రాలు ప్రధానం

నవతెలంగాణ-ములుగు

పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా అమరవీరుల త్యాగలను స్మరిస్తూ ములుగు జిల్లా పోలీస్ హాస్పిటల్ యాజమాన్యం వారి సహకారంతో ఏర్పాటు చేసిన మెగా బ్లడ్ డొనేషన్ క్యాంప్‌కు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్ ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ అసాంఘిక శక్తుల నుండి కాపాడడంలో భాగంగా ఈ యొక్క సమాజం కోసం, దేశం కోసం పోలీస్ అమరవీరులు తమ విలువైన ప్రాణాలను త్యాగం చేశారని, వారి త్యాగాలను ఎప్పటికి వెలకట్టలేమన్నారు. వారి యొక్క ప్రాణ త్యాగాల వలన ఈరోజు మనమందరం శాంతియుతంగా, ప్రశాంతంగా జీవించగలుగుతున్నామన్నారు. వారి యొక్క త్యాగాలను స్ఫూర్తిగా తీసుకొని వేరొకరి ప్రాణాలను కాపాడడంలో ముందడుగు వేస్తూ ఈయొక్క రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగినదని ఆపదలో ఉన్న ప్రాణాలను రక్షించడానికి ఎంతో ఉపయోగపడుతుందని., ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి మనం చేసే రక్తదానం వారి ప్రాణాలు రక్షించడంలో ఎంతో ఉపయోగపడుతుందన్నారు. కాగా జిల్లా పోలీసులు, అధికారులు, అదనపు ఎస్పీ సదానందం, ఆర్ఐ తిరుపతిరెడ్డి, పోలీస్ సిబ్బంది మొత్తంగా 50 యూనిట్స్ రక్తదానం చేసారు. అనంతరం రక్తదానం చెసిన వారికి ఎస్పీ ప్రశంసా పత్రాలను అందించి వారిని అభినందించారు. ఈకార్యక్రమంలో అదనపు ఎస్పీ ఏఆర్ సదానందం, ములుగు సీఐ శంకర్, రిజర్వుడ్ ఇన్స్‌పెక్టర్, తిరుపతిరెడ్డి రిజర్వ్ ఇన్స్‌పెక్టర్ సంతోష్ ములుగు ఎస్సై, వెంకటేశ్వర్లు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆశ్రమ పాఠశాలలోని సమస్యలు పరిష్కరించాలి

ఎస్ఎఫ్ఐ మండల నాయకులు ధీకొండ భరత్



నవతెలంగాణ-ములుగు

రాయన్న గూడెం ఆశ్రమ పాఠశాలలోనే సమస్యలు పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ మండల నాయకులు ధీకొండ భరత్ డిమాండ్ చేశారు.ఆశ్రమ పాఠశాలలలో సమస్యలు పరిష్కరించాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ములుగు మండల కమిటీ ఆధ్వర్యంలో గురువారం సర్వే చేపట్టారు. ఈసందర్భంగా ఎస్ఎఫ్ఐ మండల నాయకులు ధీకొండ భరత్ మాట్లాడుతూ కనీస మౌళిక సదుపాయాలు లేక విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని, పూర్తిస్థాయిలో బాత్‌రూంలు, ఫ్యాన్లు, మెనూ ప్రకారం భోజనం పెట్టక పేద మధ్యతరగతి విద్యార్థులు చదువుకోలేని పరిస్థితుల్లో ఉన్నారన్నారు. వెంటనే పేద మధ్యతరగతి విద్యార్థులకు నాణ్యతమైన విద్యనందించాలన్నారు. లేనిఎడల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులంతా ఏకమై పెద్ద ఎత్తున ఆందోళన పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు శివ, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

ఇన్‌ఛార్జ్ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్‌గా నరేందర్ బాధ్యతల స్వీకరణ



నవతెలంగాణ-తాడ్వాయి

ములుగు జిల్లా తాడ్వాయి మండలం వన్యప్రాణి విభాగం ఇన్‌ఛార్జ్ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్‌గా, ఏటూరు నాగారం డిప్యూటీ రేంజ్ ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తున్న డి.నరేందర్ ఇన్‌ఛార్జ్ రేంజ్ ఆఫీసర్‌గా గురువారం బాధ్యతలు చేపట్టారు. గతంలో విధులు నిర్వహించిన ఇంచార్జ్ రేంజ్ ఆఫీసర్ కృష్ణవేణి మెడికల్ లీవ్‌పై వెళ్లారు. దీంతో ములుగు జిల్లా అటవీశాఖ అధికారి రాహుల్ కిషన్ జాదవ్ ఏటూరు నాగారం డిప్యూటీ డేంజర్ ఆఫీసర్ కు వన్యప్రాణి విభాగం ఇంచార్జ్ రేంజ్ ఆఫీసర్‌గా ఇచ్చారు. ఈ సందర్భంగా నూతనంగా విధుల్లోకి చేరిన వైల్డ్ లైఫ్ ఇన్‌ఛార్జ్ రేంజ్ ఆఫీసర్ నరేందర్ మాట్లాడుతూ ప్రకృతిపై ఆధారపడి జీవిస్తున్న వన్యప్రాలను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని వన్యప్రాణుల సంరక్షణకు అందరూ బాధ్యతగా సహకరించాలన్నారు.

ఐక్యరాజ్యసమితి జెండా ప్రదర్శన

నవతెలంగాణ-ములుగు

ఫ్లాగ్ కోడ్ ఆఫ్ ఇండియా 2002 ఐక్యరాజ్యసమితి రోజున కలెక్టరేట్ కార్యాలయ ఆవరణలో గురువారం ఐక్యరాజ్యసమితి జెండా ప్రదర్శన చేయడమైనదని, కలెక్టరేట్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ అల్లంరాజ్ కుమార్ తెలిపారు. హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ ప్రతి సంవత్సరం అక్టోబర్ 24వ తేదీన ఐక్యరాజ్యసమితి దినోత్సవంగా పాటిస్తూ గురు వారం జాతీయ జెండాను క్రమం తప్పకుండా ఎగురవేసి అన్ని భవనాలపై భారత జాతీయ జెండాతో పాటు ఐక్యరాజ్యసమితి జెండాను ఎగురవేయాలని సూచించిందని తెలిపారు.

అయోడిన్ లోపం లేకుండా జాగ్రత్త పడాలి

ఎంఎల్‌హెచ్‌పీ శ్యామ్

నవతెలంగాణ -తాడ్వాయి

సంపూర్ణ ఆరోగ్యం కావాలంటే మన శరీరానికి అయోడిన్ ఎంతో ముఖ్యమని, అందుకే అయోడిన్ లోపం లేకుండా జాగ్రత్తపడాలని మేడారం ఎంఎల్‌హెచ్‌పీ శ్యామ్ అన్నారు. గురువారం గ్లోబల్ అయోడిన్ డిఫిషీయన్సీ, డిసార్డర్ ప్రివెన్షన్ వీక్, సాల్ట్ (ఉప్పు) టెస్టింగ్‌లో భాగంగా మండలంలోని మేడారం ఇంగ్లీష్ మీడియం పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాలలో అయోడిన్ సాల్ట్ పరీక్షలు నిర్వహించారు. ఈసందర్భంగా మేడారం ఎంఎల్‌హెచ్‌పీ శ్యామ్ మాట్లాడుతూ అయోడిన్ లోపం వల్ల మెడలో వాపు, ఊహించని బరువు పెరగడం, బలహీనత అలసట, క్రమరహిత పీరియడ్స్, గర్భధారణ సమయంలో మొదలైన సమస్యలు ఏర్పడతాయని, అయోడిన్ అధికంగా ఉండే ఉప్పును తినడం అయోడైజ్ ఉప్పును ఉపయోగించాలన్నారు. ఈకార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ చేల తిరుపతయ్య, ఎఎస్ఎం రాజ్యలక్ష్మి, ఆశ స్వరూప, మేడారం స్కూల్ ఉపాధ్యాయులు, వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.



అధికారులకు త్రైత సిద్ధాంత భగవద్గీత అందజేత

నవతెలంగాణ - చెన్నారావుపేట

చెన్నారావుపేట మండలం లోని ఎల్లాయగూడెం గ్రామంలో కేంద్ర గ్రామీణాభివృద్ధి లైవ్లీవుడ్ మానిటరింగ్ టీం సభ్యులు సుబ్రహ్మణ్యం రెడ్డి, చెన్నారావు పేట ఎంపీడీవో శ్రీవాణి, ఏపీఎం ముక్కెర ఈశ్వర్ కు త్రైత సిద్ధాంత భగవద్గీతను గురువారం అందజేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను గ్రామస్తులు సక్రమంగా ఉపయోగించుకుంటున్నారా లేదా తెలుసుకోవడానికి గ్రామాన్ని పర్యటించారు. ఈ సందర్భంగా పూజ సామాగ్రి సమర్పించారు. ఈ కార్యక్రమంలో త్రైతసిద్ధాంతం-ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక- వరంగల్ కమిటీ అధ్యక్షులు, సభ్యులు ఓం ప్రకాష్ ఆచారి త్రైత, సాయిరాజ్, రావన్ చారి , తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ కార్పొరేషన్ ఈడీని కలిసిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-మహదేవపూర్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్సి కార్పొరేషన్ ఈడి గా ఇటీవల పదవి బాధ్యతలు చేపట్టిన మాచర్ల వెంకటేశ్వర్లుని మహాదేవపూర్ మండలం చంద్రుపల్లి మాజీ సర్పంచ్ జాడి సురేందర్,కాంగ్రెస్ పార్టీ మండలనాయకులు కొండగొర్ల సంతోష్ నేత గురువారం జిల్లా ఎస్సి కార్పొరేషన్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్సి కార్పొరేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆదివాసి తోటి సేవా సంఘం కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ-నర్సంపేట

ఆదివాసి తోటి సేవా సంఘం నూతన కార్యవర్గం ఎన్నికైయింది. గురువారం మండలంలోని మాధన్నపేట గ్రామంలో నిర్వహించిన సమావేశంలో ఈ ఎన్నిక నిర్వహించారు. గౌరవ అధ్యక్షులుగా సోమ సారయ్య, షడ్మకి గోవిందు, ముఖ్య సలహాదారులుగా ఆకుల వీరస్వామి, అధ్యక్షులుగా ఆకుల కుమారస్వామి, ప్రధాన కార్యదర్శిగా గుర్రంర రవి, కోశాధికారిగా ఆకుల ప్రశాంత్, ఆకుల యాదగిరి, ప్రచార కార్యదర్శి ఆకుల రాజశేఖర్, ఆకుల శ్రీకాంత్ ఎన్నుకున్నారు.

సినీ యాక్టర్ ప్రభాస్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ మండలంలోని బొమ్మాపూర్ గ్రామంలో రెబల్ స్టార్ సినిమా యాక్టర్ ప్రభాస్ ఆయన అభిమానులు బుధవారం రాత్రి జన్మదిన వేడుకలు యూత్ సభ్యులు ఘనంగా జరుపుకున్నారు. కేక్ కట్ చేసి అభిమానులకు మిఠాయిలు, కేక్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన అభిమానులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు ఎల్ఓసీలు అందజేత

నవతెలంగాణ-మల్హర్‌రావు

మంథని నియోజకవర్గంలో అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేద బాధిత కుటుంబాలకు ఐటి,పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పలువురికి అండగా నిలుస్తున్నారు.అనారోగ్యంతో బాధపడుతూ వైద్యం చేయించుకోలేని పరిస్థితుల్లో ఉన్న పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఎల్ఓసిలు ఇప్పిస్తూ పేదలకు భరోసా కల్పిస్తున్నారు. ఈ క్రమంలో మహాముత్తారం మండలంలోని స్తంభంపల్లి గ్రామానికి చెందిన సుడిది ప్రవీణ్, సుడిది రంజిత్ లు అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని ఆయన కుటుంబ సభ్యులు మంత్రి ద ష్టికి తీసుకపోయారు. దుద్దిళ్ల స్పందించి వైద్య ఖర్చుల కోసం సిఎంఆర్ఎఫ్ ద్వారా ఒక్కొక్కరికి రూ.1.25 లక్షల చొప్పున మొత్తం రూ.2.50 లక్షల ఎల్ఓసిని మంజూరు చేయించి మంత్రి ఆసుపత్రి సహాయకుడి ద్వారా హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం అందజేశారు.

మాజీ మంత్రి ఎర్రబెల్లి పరామర్శ

నవతెలంగాణ - పర్వతగిరి

వర్ధన్నపేట మండలం దమ్మన్నపేట గ్రామానికి చెందిన కుల్ల సోమేశ్వర్ అనారోగ్యంతో హైదరాబాదులో ని మ్యాక్స్ కేర్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, కార్యకర్తలతో కలిసి గురువారం పరామర్శించారు. వారి వెంట మత్స్యశాఖ జిల్లా నాయకులు చొప్పరి సోమయ్య, మాజీ ఎంపీపీ అన్నమనేని అప్పారావు, ఆత్మ డైరెక్టర్ గుజ్జ గోపాలరావు, మాజీ సర్పంచ్, మాజీ ఇల్లంద మార్కెట్ చైర్మన్ గుజ్జ సంపత్ రెడ్డి, దమ్మన్నపేట గ్రామ టిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి దుగ్యాల మాధవరావులు, మాక్స్ కేర్ హాస్పిటల్ ఓనర్ డాక్టర్ వెంకటేశ్వర్లు, తదితరులు ఉన్నారు

బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎర్రబెల్లి

నవతెలంగాణ - రాయపర్తి

మండలంలోని గుంటూరు పల్లికి చెందిన పెద్దబ్బాయి అనారోగ్యం బారిన పడడంతో గురువారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పరామర్శించారు. తదుపరి కొత్తూరు గ్రామానికి చెందిన ఆకారపు ఉపేందర్, పెర్కవేడు గ్రామానికి చెందిన బొమ్మెర కుమారస్వామి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబాలను పరామర్శించి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. వారితోపాటు జిల్లా నాయకుడు బిల్లా సుధీర్ రెడ్డి, మాజీ ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, మాజీ జెడ్పిటిసి రంగు కుమార్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, ఎస్సి సెల్ మండల అధ్యక్షుడు గారె నర్సయ్య, మండల ఉపాధ్యక్షుడు ఎండి నాయిమ్, చిన్నాల రాజబాబు, బద్రు నాయక్, కుల్ల వెంకన్న తదితరులు ఉన్నారు.

మాజీ సర్పంచ్ పరామర్శ

నవతెలంగాణ - పర్వతగిరి

మండలంలోని వడ్లకొండ గ్రామానికి చెందిన పోతుగంటి వెంకటేశ్వర్లు బుధవారం రాత్రి అనారోగ్యంతో మృతిచెందారు. గురువారం మాజీ సర్పంచ్ అమడగాని రాజు యాదవ్ పరామర్శించి భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ ఉప్పలయ్య, నాయకులు తక్కల్లపల్లి సంపత్ రావు, జుట్టుకొండ రమేష్, కోటి, నాగన్న, అనిల్, రాజు, పల్లె ప్రకాష్, దాడి సదానందం, పాయిలి యాకన్న, ఎర్రం కుమారస్వామి, మద్దెబోయిన రాజు, కట్టమలు, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ - పర్వతగిరి

మండలం లోని జమాల్ పురం గ్రామానికి చెందిన చామంతుల ఎల్లయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు జున్ను కనకయ్య యాదవ్ గురువారం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారికి బియ్యం తో పాటు ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో బూత్ కన్వీనర్ గోదారి యాకయ్య, ఉపాధ్యక్షుడు జిల్లా హరీష్, చామంతుల రమేష్, బండి దేవేందర్, ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

పులి తిరుపతిరెడ్డి పరామర్శ

నవతెలంగాణ-టేకుమట్ల

మండలంలోని లిఆసిరెడ్డిపల్లిలి గ్రామ నివాసి ఇచ్చంతుల మల్లయ్య గారు ఇటీవల మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను మాజీ జెడ్పీటీసీ పులి తిరుపతిరెడ్డి పరామర్శించి అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మోతే రాజమౌళి వేషాల సుధాకర్, మారం రామచంద్రారెడ్డి, గజ్జి శ్రీనివాస్, బిక్షపతి, రాజ పోశయ్య, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ - నడికూడ

మండలంలోని నర్సక్కపల్లి గ్రామానికి చెందిన కోడెపాక ఐలయ్య అనారోగ్యంతో మరణించారు. బాధిత కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ నడికుడ మండల అధ్యక్షులు బుర్ర దేవేందర్ గౌడ్ పరామర్శించి 50 కేజీల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు జుంకాజువా కుమారస్వామి, తలగంపరాజు, కోడెపాక ఐలయ్య, బుర్ర సురేందర్, పాడి వివేక్ రెడ్డి, గుర్రాల సాంబ రెడ్డి, నాగూర్ల శ్రీనివాసరావు, తిప్పర్తి తిరుపతి రెడ్డి, కోడెపాకరాజమౌళి , జన్ను స్వామి, బుర్ర రఘు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అంధకారంలో అంగడి... కనీస సౌకర్యాలు కరువు !

నవతెలంగాణ - రాయపర్తి



కూరగాయలు, పండ్లు, నిత్యవసర వస్తువులు విక్రయించే చిరు వ్యాపారుల వద్ద నుండి అంగడి కాంట్రాక్టర్ డబ్బులు వసూలు చేస్తున్నాడు తప్ప అంగడిలో విద్యుత్ లైట్లు, తాగునీరు వంటి కనీస సౌకర్యాలు కనిపించడం లేదని బాధిత చిరు వ్యాపారులు వాపోతున్నారు. మండల కేంద్రంలో ప్రతి గురువారం నిర్వ హించే అంగడికి చిరు వ్యాపారులతోపాటు, కూరగాయలు సాగు చేసే రైతులు విచ్చేసి తమ సరుకులను విక్రయిస్తుంటారు. కూరగాయలు ఇతర నిత్యవసర వస్తువులు కొనుగోలు చేయడానికి వందల మంది ప్రజలు వెళ్తుంటారు. అంగడిలో వీధి దీపాలు లేకపోవడంతో వ్యాపారులు టార్చిలైట్లను తలకాయలకు పెట్టుకొని, సెల్ ఫోన్ వెలుగులో ఇబ్బందులు పడుతూ వ్యాపారం చేసుకుంటు న్నారు. ఒక్కో కాంటా నుండి 30 - 40 రూపాయలు వసూలు చేస్తున్నారని చిరు వ్యాపారులు తెలుపుతున్నారు. డబ్బులు వసూలు చేసి రసీదు కూడా ఇవ్వ డం లేదని వారు వాపోతున్నారు. చిన్నాచితక వ్యాపారం చేసుకునే తమ వద్ద అంగడి కాంట్రాక్టర్లు డబ్బులు వసూలు చేస్తున్నారే తప్ప లైట్లు కూడా ఏర్పాటు చేయడం లేదని బాధపడుతున్నారు. ఇప్పటినుండి అయినా అంగడిలో లైట్లు ఏర్పాటు చేసే విధంగా అధికారులు చూడాలని వేడుకుంటున్నారు.

లైటు లేక ఇబ్బంది పడుతున్నాము

మహమ్మద్ పాషా (కూరగాయల వ్యాపారి)



లైట్లు లేకపోవడంతో సాయంత్రం అయినప్పటి నుండి అంగడిలో చిరు వ్యాపారస్తులము ఇబ్బందులు పడుతున్నాము.. అంగడి కాంట్రాక్టర్లు మా దగ్గర డబ్బులు వసూలు చేస్తున్నారే తప్ప లైట్ల వంటి సౌకర్యం కల్పించడం లేదు.. దాంతో సెల్ ఫోను లైట్ల వెలుతురులో వ్యాపారం చేసుకుంటున్నాము. ఇప్పటికైనా కాంట్రాక్టర్లు గ్రామపంచాయతీ వారు దయచేసి అంగడి ప్రాంగణంలో లైట్లు ఏర్పాటు చేయండి.

చీకట్లోనే కూరగాయలు కొనుగోలు చేశా

- చందు మల్లేష్ యాదవ్ (స్థానికుడు)



అంగడిలో విద్యుత్తు స్తంభాలు ఉన్నాయి వాటికి లైట్లు కూడా ఉన్నాయి కానీ అవి వెలగడం లేదు. దాంతో అంగడి ప్రాంగణం మొత్తం చీకటిమయమైపోయింది. సాయంత్రం నుండి రాత్రి 8 గంటల వరకు ప్రజలు చీకట్లోనే కూరగాయలు కొనుగోలు చేశారు. సెల్ ఫోన్ ఉన్నవారు లైట్ పెట్టుకొని ఎక్కడ ఏ కూరగాయలు ఉన్నాయో అని వెతుకులాడుకుంటూ కూరగాయలు కొన్నారు. నేను కూడా చీకట్లోనే కూరగాయలు కొనుగోలు చేయడం జరిగింది. అధికారులు స్పందించి అంగడిలో లైట్లు ఏర్పాటు చేయాలి.



అన్ని వర్గాలకు సమన్యాయం చేయాలి

మాదిగ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు స్వామి

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

ఎస్సీ కార్పొరేషన్ లో అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం చేయాలని మాదిగ ఎంప్లాయీస్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు అరిశం స్వామి అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సీ కార్పొరేషన్ ఈ డి ఎం వెంకటేశ్వర్లు ను మాదిగ ఎంప్లాయిస్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు అరిశం స్వామి ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అరిశం స్వామి మాట్లాడుతూ... ఎస్సీ కార్పొరేషన్ లో అన్ని వర్గాలకు సమన్యాయం జరిగేల చూడాలని కోరారు. ఈ ప్రాంతంలో ఉన్న ఎస్సీ ఉప కులాలకు పక్షపాతం లేకుండా ప్రభుత్వం సంక్షేమ పథకాల్లో జాప్యం చేయకుండా పారదర్శకంగా వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శనిగరపు భద్రయ్య జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయ సూపరింటెండెంట్ వేణు, జిల్లా విద్య శాఖ అధికారి కార్యాలయ సుపరింటెండెంట్ మాచర్ల శ్రీధర్, ప్లానింగ్ ఆఫీసర్ దుప్పటి రాజగోపాల్, మహాదేవపూర్ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ మాదిగ, మండల అధికార ప్రతినిధి మంథని రవితేజ తదితరులు పాల్గొన్నారు

గాయపడిన గీత కార్మికుడిని ఆదుకోవాలి

నవతెలంగాణ-నర్సంపేట

తాటి చెట్టుపై నుంచి కిందపడి గాయాల పాలైన గీత కార్మికుడు గడ్డమీద చేరాలును ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని గౌడ జన హక్కుల పోరాట సమితి (మోకు దెబ్బ) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ కోరారు. గురువారం ఎంజీఎంలో ఆసుపత్రిలో చికిత్సలో ఉన్న చేరాలను మోకు దెబ్బ బాధ్యులు పరామర్శించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ దుగ్గొండి మండల మల్లంపెల్లి గ్రామానికి చెందిన చేరాలు గురువారం ఉదయం తాటి చెట్టు ఎక్కి దిగుతుండగా ప్రమాదవశాత్తు కింద పడి తీవ్ర గాయాలపాలైయ్యాడని తెలిపారు. వెంటనే చేరాలకు రూ.15 వేలు చికిత్స కోసం అందించాలన్నారు. బీసీ కార్పొరేషన్ ద్వారా ప్రమాదాలను ఎదుర్కొన్న కార్మికులకు తక్షణ ఎక్స్‌గ్రేషియా అందించాల్సిన అవసరం ఉందన్నారు. పెండింగ్‌లో ఉన్న రూ.7.90 కోట్ల ఎక్స్‌గ్రేషియా వెంటనే విడుదల చేయాలన్నారు. గీత కార్పొరేషన్‌కు వెంటనే చైర్మన్‌తో పాటు పాలకమండలిని నియమాకం చేయాలని, గీత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. గీత పారిశ్రామిక సంఘం అధ్యక్షులు గుండెబోయిన రమేష్, ఐలయ్య అశ్విన్, అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎంజేపీఆర్ఎస్‌కు సొంత భవనాలు నిర్మించాలి



నవతెలంగాణ-నర్సంపేట

మహాత్మ జ్యోతిరామ్ పూలే గురుకుల పాఠశాలలకు సొంత భవనాలు నిర్మించాలని ఏబీఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్, స్వేరోస్ జిల్లా అధ్యక్షులు శనిగరం రాజేంద్రప్రసాద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గురువారం గురుకుల పాఠశాల కార్యదర్శి డాక్టర్ సైదులుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా మహాత్మ జ్యోతిరామ్ పూలే గురుకుల పాఠశాలలకు శాశ్వత భవనాలు లేక విద్యార్థులు అద్దె భవనాల్లో అరకొర వసతులతో తీవ్ర ఇక్కట్లకు గురైతున్నారన్నారు. వెంటనే ప్రభుత్వం సొంత భవనాలను నిర్మాణం చేయడానికి నిధులను కేటాయించాలన్నారు. ప్రతి తరగతి లో 80 సీట్లు మాత్రమే ఉన్నాయని తెలిపారు. వెంటనే సీట్లు పెంచి సీట్లు రాని విద్యార్థులకు ప్రవేశాలు కల్పించాలన్నారు. వెంటనే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా వినయ్, ప్రశాంత్, కార్తీక్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

స.హ చట్టం మండల కార్యదర్శిగా మహేందర్

నవతెలంగాణ - పర్వతగిరి

సమాచార హక్కు రక్షణ చట్టం 2005 పర్వతగిరి మండలం కార్యదర్శి గా పర్వతగిరి మండలం, ఏనుగల్లు గ్రామానికి చెందిన ధోని మహేందర్ ను కార్యదర్శి గా నియమించినట్లు సమాచార హక్కు రక్షణ చట్టం వర్ధన్నపేట కన్వీనర్ ఎద్దు రాహుల్ గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ధోని మహేందర్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతను అప్పజెప్పిన ఈ రాష్ట్ర కమిటీకి మరియు జిల్లా కమిటీ కృతజ్ఞతలు తెలుపుతూ తనపై వున్నా బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తానని సమాచార హక్కు రక్షణ చట్టాన్ని ప్రజల్లోకి విస్తీరంగా అవగాహన కల్పించడానికి సహాయపడతానని పేర్కొన్నారు.

అడవిలో చిక్కుకున్న వ్యక్తిని కాపాడిన కొయ్యూర్ పోలీసులు

నవతెలంగాణ-మల్హర్‌రావు



గూగుల్ మ్యాప్ ప్రయాణం ప్రాణ సంకటనలో పడేసింది. ఒకరు అట విలో చిక్కుకుని ప్రాణభయంతో వందకు డయల్ చేయడంతో పోలీసులు రక్షించిన సంఘటన మండలంలో బుధవారం రాత్రి జరిగింది. ఆలస్యంగా తెలిసిన సమాచారం కొయ్యూరు ఎస్సై వడ్లకొండ నరేష్ కథనం మేరకు ఖమ్మం జిల్లా కేంద్రానికి చెందిన జస్వ అనే వ్యక్తి గూగుల్ వే మ్యాప్ ద్వారా మంచిర్యాల నుంచి ఖమ్మం జిల్లాకు ద్విచక్ర వాహనంపై బయలుదేరాడు. పెద్దపల్లి జిల్లా మంథని, ఖమ్మంపల్లి మానేరు బ్రిడ్జి నుంచి మండలంలోని తాడిచర్ల, కిషన్ రావు పల్లి భూపాలపల్లి రూట్ మ్యాప్ చూపించడంతో జస్వ ఆ రూట్ మ్యాప్ ద్వారా రవాణా కొనసాగించి అర్ధరాత్రి కిషన్రావుపల్లి ఫారెస్ట్ లో తప్పిపోయాడు. వందకు డయల్ చేయడంతో కొయ్యూరు ఎస్సై నరేష్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది ద్వారా అదే రాత్రి రెండు గంటలు శ్రమించి అటవీని జల్లెడ పట్టి తప్పిపోయిన వ్యక్తిని రక్షించినట్లు ఎస్సై పేర్కొన్నారు. కాగా అటవీ దారి తప్పిపోవడం ద్విచక్ర వాహనం చెడిపోవడం వల్ల జస్వ అటవీలో భయభ్రాంతులకు గురయ్యాడు. దీంతో వందకు డయల్ చేయగా తమ సిబ్బంది అప్రమత్తమై గ్రామస్తుల సహకారంతో ట్రాక్టర్ ద్వారా ద్విచక్ర వాహనాన్ని తరలించి సురక్షితంగా గురువారం ఖమ్మం పంపించినట్లు ఎస్సై పేర్కొన్నారు. గూగుల్ వే రూట్ మ్యాప్ కొంత బేష్ ఐన మరికొంత కష్టంగా ఉంటుంది. ఇప్పటికైనా గ్రహించి మీ ప్రయాణాన్ని సురక్షితంగా చేరుకునేలా జాగ్రత్తలు పాటించాలని ఎస్సై సూచించారు.

మున్సిపల్ కార్మికుల చలో హైదరాబాద్

నవతెలంగాణ-వరంగల్

మున్సిపల్ పారిశుధ్య కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని రూ. 26 వేల కనీస వేతనం అమలు చేయాలని సీఐటీయూ మున్సిపల్ గౌరవ అధ్యక్షులు సింగారపు బాబు అన్నారు. సిడిఎంఎ ఆఫీస్(హైదరాబాద్) వద్ద జరుగు ధర్నాను జయప్రదం చేయాలని అర్బన్ మలేరియా వరంగల్ సెక్షన్ మున్సిపల్ డివిజన్లలో ప్రచార కార్యక్రమం నిర్వహించినామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మున్సిపల్ అర్బన్ మలేరియా గౌరవ అధ్యక్షులు అర్బన్ మలేరియా అధ్యక్షులు శనిగరపు శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.



ఇండియా సౌత్ జోన్ లెవెల్ కబడ్డీకి విద్యార్థిమ ఎంపిక

నవతెలంగాణ-మహాదేవపూర్

మహాదేవపూర్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థి పుట్టల విష్ణువర్ధన్ (బీకామ్-సీఏ , ప్రథమ సంవత్సరం) తమిళనాడులో జరిగే ఇండియా సౌత్ జోన్ లెవెల్ పోటీలకు ఎంపికయ్యాడు. బుధవారం శాతావాహన యూనివర్సిటీ పరిధిలో జరిగిన ఇంటర్ కాలేజీయేట్ టోర్నమెంట్ కబడ్డీ పోటీలు జరిగాయి. విష్ణువర్ధన్ పాల్గొని ప్రతిభన కనబర్చాడు. తమిళనాడు ఎస్. ఆర్. ఎం యూనివర్సిటీ లో ఈ నెల 29 నుంచి జరిగే కబడ్డీ పోటీలోకు ఎంపిక అయ్యాడు.కళాశాలకు మంచి పేరు తీసుకోని రావడం గర్వకారణం అని, భవిష్యత్ లో మరెన్నో పథకాలు సాధించాలని ప్రిన్సిపాల్ కొనియాడారు. కళాశాల స్పోర్ట్స్ కన్వీనర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ రాజు కృషి మరువలేనిదని అని శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం విష్ణువర్ధన్‌ను కళాశాల అధ్యాపకులు డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ మాధవి, శాఖమూరి రవీందర్, జి రమేష్, డాక్టర్ రజిత, రాజేందర్, జి రవీందర్ మాధురి, రమ్య అధ్యాపకేతరులు శ్రీధర్, వెంకటయ్య, రవీందర్, కరీంబి తదితరులు సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

సింగరేణి కార్మికులకు నేడే పిఎల్ఆర్ బోనస్

నవతెలంగాణ -కోల్ బెల్ట్

సింగరేణి కార్మికులకు పరామేన్స్ లింక్డ్ రివార్డ్ స్కీం (పిఎల్ఆర్) దీపావళి బోనస్ నేడు వారి అకౌంట్లో జమ చేయనున్నట్టు యాజమాన్యం గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 2023 - 24 ఆర్థిక సంవత్సరంలో కార్మికుడు చేసిన మస్టర్ల ఆధారంగా వారి పరామేన్స్ ఆధారంగా దీపావళి బోనస్ వారి అకౌంట్లో జమ చేయబడుతుంది. అండర్ గ్రౌండ్ లో పనిచేస్తున్న కార్మికులకు 190 మస్టర్లు, ఉపరితలంలో పనిచేసే కార్మికులకు 240 మస్టర్లు పూర్తి హాజరు శాతంగా పరిగణింప పడుతుందని ప్రకటనలో పేర్కొన్నారు. 2022-23 ఆర్థిక సంవత్సరానికి గాను 2023లో యాజమాన్యం రూ.85,500 చెల్లించడం జరిగింది. ఈ ఆర్థిక సంవత్సరంలో కోల్ ఇండియా అధికారులు, కార్మిక సంఘాలు చేసుకున్న ఒప్పందం ప్రకారం 8,250 పెంచి అనగా రూ.93,750 లు ఇవ్వాల్సి ఉంది.



రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

నవతెలంగాణ - పర్వతగిరి

రైతు సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు.పర్వతగిరి మండలం చౌటపెల్లిలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. సన్న వడ్లకు మార్కెట్ ధరతో పాటు రూ.500 బోనస్ అందిస్తున్నట్లు, దీని కోసం రూ. 25వేల కోట్ల నిధులను సమాకూర్చినట్లు తెలిపారు. ఎలాంటి నిబంధనలు లేకుండా రైతులు పండించిన వడ్లకు రూ. 500బోనస్ ఇవ్వనున్నట్లు వెల్లడించారు. ప్రతి చోట రెండు రకాల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు దొడ్డు రకం, సన్న రకం వడ్లను వేర్వేరుగా కొనుగోలు చేయనున్నట్లు తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ధాన్యం అమ్మిన రైతులకు రెండు, మూడు రోజులలో డబ్బులు జమ చేసేలా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఈకార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి ఎం. నీరజ, తహసీల్దార్ ట వెంకటస్వామి, ఎంపీడీవో శంకర్ నాయక్, ఎంపీవో పాక శ్రీనివాస్, ఏపీఎం కృష్ణమూర్తి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు అనిల్‌రావు, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు దేవేందర్‌రావు, మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.



రక్తదానం తో ఇంకొకరికి ప్రాణదానం

ఈస్ట్ జోన్ డీసీపీ రవీందర్

నవతెలంగాణ - పర్వతగిరి

రక్త దానం తో ఇంకొకరికి ప్రాణదానం చేసినట్లు అవుతుందని వరంగల్ ఈస్ట్ జోన్ డీసీపీ రవీందర్ అన్నారు. వరంగల్ జిల్లా బొల్లికుంట శివారు వాగ్దేవి కళాశాలలో పోలీసు అమరవీరుల వారోత్సవాల సందర్భంగా గురువారం మామునూర్ పోలీసుల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. మామునూర్ డివిజన్ పరిధిలోని వివిధ పోలీస్ స్టేషన్ల ఏరియాల నుంచి 250మంది యువకులు రక్తదానం చేశారు. రక్తదానం చేసిన వారికి సర్టిఫికెట్లతో పాటు, పండ్లు, హెల్తీ డ్రింక్స్ అందించారు. కాగా రక్తదాన శిబిరంలో మామునూర్ ఏసీపీ తిరుపతితో పాటు పర్వతగిరి సీఐ రాజగోపాల్, సర్కిల్ పరిధిలోని ఎస్సైలు ప్రవీణ్ కుమార్, నరేశ్, శ్రీకాంత్ తదితరులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ తిరుపతి, సీఐలు రమేశ్, రాజగోపాల్, రాఘవేందర్, డాక్టర్ ఆశ తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తులకు ఆహ్వానం

ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

తెలంగాణ రాష్ట్ర పారామెడికల్ బోర్డు హైదరాబాద్ ఉత్తర్వుల మేరకు డిఎంఎల్‌టి, డిఈసిజి పారామెడికల్ కోర్సులకు ప్రవేశాలు పొందడానికి దరఖాస్తులకు ఈనెల అక్టోబర్ 30 వరకు ప్రభుత్వ వైద్య కళాశాల భూపాలపల్లి లో స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు దరఖాస్తుతో పాటు అన్ని సర్టిఫికెట్స్ జిరాక్స్ కాపీస్, కులం, స్టడీ సర్టిఫికెట్స్, ఆధార్ కార్డు స్వీయ ధ్రువీకరణతో జతపర్చాలని పేర్కొన్నారు. అప్లికేషన్‌లో తప్పుడు సమాచారం, సంబంధిత సర్టిఫికెట్లు సమర్పించకున్నా దరఖాస్తు తిరస్కరిస్తారన్నారు. దరఖాస్తు ఫారం, పూర్తి వివరాలకు www.tgpmb.telangana.gov.in వెబ్సైట్ లో సంప్రదించాలని తెలిపారు.

గణపురం : తెలంగాణ రాష్ట్ర పారామెడికల్ బోర్డు హైదరాబాద్ వారి ఉత్తర్వుల ప్రకారం డి ఎం ఎల్ టి పారామెడికల్ కోర్సులకు గాను అడ్మిషన్ పొందడానికి దరఖాస్తులు చేసుకోవాలని మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రామచంద్ర ప్రసాద్ తెలిపారు. ఈనెల 30వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరించబడతాయన్నారు .

నర్సంపేట : నర్సంపేట ప్రభుత్వ మెడికల్ కాలేజీలో పారామెడికల్ కోర్సుల ప్రవేశాలకు ధరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపాల్ డీ.మోహన్ దాస్ ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర పారా మెడికల్ బోర్డు ఉత్వర్వుల మేరకు ఈ నెల 30 వరకు డీఈసీజీ, డయాలసీస్ కోర్సులకు అర్హత కలిగిన వారు ధరఖాస్తులు అందించాలని తెలిపారు. పూర్తి వివరాలకు టీజీ పారా మెడికల్ బోర్డు వెబ్‌సైట్‌ను చూడాలని కోరారు.

26న మాదిగల ధర్మ యుద్ధ మహాసభ

నవతెలంగాణ-రేగొండ

ఈ నెల 26వ తేదీన వరంగల్ డీకన్వెన్షన్ లో జరిగే మాదిగల ధర్మయుద్ధ మహాసభను విజవంతం చేయాలని ఎమ్మార్పీఎస్, ఎంఎస్ పి, జిల్లా సీనియర్ నాయకులు నోముల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలో రేగొండ మండల ఇంచార్జి చిలువేర్ సంపత్ మాదిగ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నోముల శ్రీనివాస్ మాట్లాడారు. ముఖ్యమంత్రి అసెంబ్లీ సాక్షిగా దేశంలోనే మొదటిసారి తానే వర్గీకరణ చేస్తానని అవసరమైతే గతంలో ఇచ్చిన ఉద్యోగ నోటిఫికేషన్ లకు ప్రత్యేకంగా ఆర్డినెన్స్‌ను తీసుకువచ్చి మాదిగలకు న్యాయం చేస్తానని, చెప్పి నెలలు గడుస్తున్న చేయక పోవడం బాధాకరమన్నారు. కమిటీలు కమిషన్ల పేర్లతో కాలయాపన చేయడం మాదిగలను మోసం చేయడమేనని అన్నారు. గ్రూప్-1 గ్రూప్-2 తో పాటు డిసెంబర్ నాటికి లక్ష ఉద్యోగాలు భర్తీ చేస్తానని చెబుతున్న ముఖ్యమంత్రి వర్గీకరణ లేకుండానే వాటిని పూర్తిచేసే పనిలో ఉన్నారని అన్నారు. మహాజన నేత మంద కృష్ణ మాదిగ ఉమ్మడి జిల్లాల్లో పర్యటనలో భాగంగా 26 న ఉమ్మడి వరంగల్ జిల్లాలో జరిగే మహసభను విజయవంతం చేయాలని కోరారు. ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి జిల్లా సీనియర్ నాయకులు మేకల రమేష్ మాదిగ, అంబాల అనిల్ కుమార్ మాదిగ చిలువేర్ బిన్ను విజయ్ అజయ్ తదితరులు పాల్గొన్నారు.

టేకుమట్ల : ఈ నెల 26వ తేదీన వరంగల్ డీ కన్వెన్షన్ లో జరిగే మాదిగల ధర్మయుద్ధ మహాసభను విజవంతం చేయాలని ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ జిల్లా సీనియర్ నాయకులు నోముల శ్రీనివాస్ మాదిగ అన్నారు. ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ టేకుమట్ల మండల ఇంచార్జిలు రేణుకుంట్ల శంకర్ మాదిగ, రాం. రాంచందర్ మాదిగ ఆధ్వర్యంలో గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. మహసభను జిల్లా లోని ప్రతి ఒక్క మాదిగ విద్యార్థి నిరుద్యోగులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. జిల్లా నాయకులు మేకల రమేష్ మాదిగ, అంబాల అనిల్ కుమార్ మాదిగ, మచ్చ సారయ్య, మచ్చ సరోత్తం, ఎలుకటి నర్సయ్య, బొజ్జపల్లి ప్రభాకర్, మచ్చ దేవరాజు తదితరులు పాల్గొన్నారు

నేడు కాళేశ్వరం ఆలయం హుండీ లెక్కింపు

నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ మండలంలోని శ్రీ కాళేశ్వరం ముక్తేశ్వర దేవాలయంలో నేడు శుక్రవారం హుండీ లెక్కింపు ఉదయం 10 గంటల నుండి లెక్కింపు జరుగుతుందని దేవస్థానం ఈవో మారుతి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ హుండీలకి కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది, దేవస్థానం సిబ్బంది, బందోబస్తు కోసం పోలీసులు పాల్గొంటారని ఈవో తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జనగామ
శుక్రవారం | అక్టోబర్ 25, 2024 | www.navatelangana.com

బాధిత కుటుంబానికి ఎర్రబెల్లి పరామర్శ

నవతెలంగాణ-కొడకండ్ల



మండలంలోని రామవరం గ్రామానికి చెందిన లక్ష్మణాచార్యులు శ్రీనివాస చార్యుల తల్లి సౌందర్యమ్మ అనారోగ్యానికి గురై మృతి చెందగా గురువారం మాజీ పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆ కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ ఆ కుటుంబానికి ఎల్లవేళల అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు రామోజీ ఎఫ్ఎస్సిఎస్ వైస్ చైర్మన్ మేటి సోమ రాములు మాజీ ఎంపీటీసీ చెంచు మన్నెమ రాజిరెడ్డి మాజీ సర్పంచ్ మందుల శిరీష మల్లేష్ లక్ష్మక్క పెళ్లి గ్రామ పార్టీ అధ్యక్షుడు కష్ణమాచార్యులు టిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అనంతరం మొండ్రాయి గ్రామానికి చెందిన మాజీ జిసిజి చైర్మన్ గాంధీ నాయక్ అనారోగ్యంతో బాధపడుతూ ఉడగా ఆయనను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

కాంగ్రెస్ పార్టీలో పలువురి చేరికలు



నవతెలగాణ-బచ్చన్నపేట

బచ్చన్నపేట మండలం నా గిరెడ్డిపల్లి గ్రామం నుండి పలు వురు కాంగ్రెస్ పార్టీలో చేరినారు. జనగామ డిసిసి అధ్యక్షుడు కొ మ్మూరి ప్రతాపరెడ్డి చేతుల మీదు గా కండువా కప్పి వారిని పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ సంద ర్భంగా ఇరుగు ప్రకాష్, శ్రీరాము ల కిషన్, అరుణ్, బాబు, రణధీర్ పార్టీలో చేరి అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే తెలంగాణ అభివద్ధి చెందుతుందని , రానున్న ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తమ వంతు కృషి చేస్తామన్నారు.

ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి, జిల్లెల దయాకర్ రెడ్డి, కుక్కల రాములు, భాస్కర్ రెడ్డి ,మల్లేశం, గంగం నరసింహారెడ్డి, ఆముదాల మల్లారెడ్డి, యువ నాయకుడు ఎద్దు హరీష్ తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి

నవతెలంగాణ-బచ్చన్నపేట

మండలంలోని నారాయణపురంలో ఐకేపీ మార్కెటింగ్ సెంటర్ ను గురువారం గ్రామపంచాయతీ సెక్రెటరీ శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వడ్ల కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలనీ కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని,కేంద్రం నిర్వహకులుకు,సంబంధిత అధికారులకు సూచించారు.అనంతరం రైతులు దళారులను నమ్మి మోసపోవొద్దని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో, గ్రామా పంచాయితి సెక్రటరీ గ్రామా శాఖా అధ్యక్షులు పరిదే శ్రీనివాస్, సీసీ లు తిరుమల, అధ్యక్షురాలు జంగిటి కమల, జంగిటి మంజుల, కొనుగోలు కమిటీ నిర్వాహకులు ఇండ్ల లక్ష్మి, దేవేంద్ర,మాసాపేట కనకలక్ష్మి, కొండం లావణ్య, ప్రేమలత మరియు మహిళా సంఘాల ప్రతినిధులు రైతులు,హమలిలు, ప్రజాప్రతినిధులు,నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఏఎంసి డైరెక్టర్ శ్రీనివాస్‌కు సన్మానం

నవతెలంగాణ-స్టేషన్ ఘనపూర్



వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా నూతనంగా ఎన్నికైన మండల కేంద్రానికి చెందిన గోలి శ్రీనివాస్ ను, గురువారం స్పందన ఆర్ట్స్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు, ప్రముఖ సీనియర్ ఫోటోగ్రాఫర్ మొగుదుంపురం కిషోర్ మర్యాదపూర్వకంగా కలిసి, పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో రాజు, దశరథ, వేణు పాల్గొన్నారు.

టీపీటీఎఫ్ మండల శాఖ నూతన కార్యవర్గం

నవతెలంగాణ-బచ్చన్నపేట

టీపీటీఎఫ్ బచ్చన్నపేట మండల శాఖ నూతన కార్యవర్గ ఎన్నిక గురువారం జెడ్పీహెచ్ఎస్‌లో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఎన్నికల నిర్వహణాధికారిగా జిల్లా అద్యక్షులు లక్షయ్య, అంకుషావలి పాల్గొన్నారు. ఈ సమావేశంలో టి పి టి ఎఫ్ రాష్ట్ర శాఖ ఉపాధ్యక్షులు డి.శ్రీనివాస్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఎన్నికైన నూతన కమిటీ అధ్యక్షులుగా కడుదూరి మల్లారెడ్డి, బచ్చన్నపేట ,ప్రధాన కార్యదర్శిగా గుంటిపల్లి శ్రీనువాస్ బచ్చన్నపేట, ఉపాధ్యక్షులు యాదగిరి వెంకటలక్ష్మి,భాస్కర్, నరసింహారెడ్డి, కార్యదర్శులుగా , వెంకట నర్సింహారెడ్డి, ప్రభాకర్, యాకూబ్ రెడ్డి, తదితర కమిటీల సభ్యులను ఎన్నుకున్నారు.

అదేవిధంగా నూతనంగా ఎంపిక కాబడిన ఉపాధ్యాయులందరికీ 10వ తేదీ నుండే వేతనాలు చెల్లించాలని కోరారు.

ప్రైవేట్ ఆసుపత్రుల్లో సి సెక్షన్‌లు తగ్గాలి : కలెక్టర్

ప్రతీ క్లినిక్ తప్పకుండ రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

ట్రీట్మెంట్ కి సంబందించిన ధరలను ప్రదర్శించాలి

రోగుల వివరాలు వెబ్ సైట్ లో ఉంచాలి

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



జిల్లాలోని ప్రయివేట్ ఆసుపత్రులలో చాలా ఎక్కువ శాతం సి సెక్షన్ ప్రసవాలు అవుతున్నాయని, హాస్పిటల్ యాజమాన్యం సాధారణ ప్రసవాలను ప్రోత్సాహించాలని కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. సాధారణ ప్రసవాలు, రిజిస్ట్రేషన్, స్కానింగ్ మొదలగు అంశాల మీద జిల్లాలోని ప్రయివేట్ హాస్పిటల్ యాజమాన్యంతో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధ్వర్యంలో గురువారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వచ్చే నెల వరకు ప్రయివేటు హాస్పిటల్ లో సి -సెక్షన్ డెలివరీలు తగ్గాలని, సాధారణ ప్రసవాలు అయ్యేలా డాక్టర్ లు చొరవ చూపాలన్నారు. సీ సెక్షన్ ఆపరేషన్ లు ఎన్ని అవుతున్నాయనే వివరాలను వైద్య, ఆరోగ్య శాఖ ద్వారా అందించిన ఫార్మాట్ ప్రకారం ప్రతి నెల 5 వ తారీఖు వరకు వివరాలను ఇవ్వాలన్నారు. ఏ హాస్పిటల్ అయితే తీరు మార్చుకోకుండా సాధారణ ప్రసవాలుకాకుండా సిసెక్షన్‌లను చేస్తున్నారో వారి పై క్లినికల్ ఎష్టబ్లిష్మెంట్

యాక్ట్ ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. మెడికల్ ప్రాక్టీస్ చేసే ప్రతీ క్లినిక్ తప్పకుండ రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. రిజిస్ట్రేషన్ ఇంకా అవ్వకుండా ప్రాక్టీస్ చేసుకునే హాస్పిటల్ యాజమాన్యం వచ్చే నవంబర్ 15 వరకు రిజిస్ట్రేషన్ ను తప్పకుండ చేసుకోవాలన్నారు. ఏ ట్రెట్మెంట్ అయిన రిజిస్ట్రేషన్ అయిన హాస్పిటల్ ద్వారా మాత్రమే జరగాలన్నారు. మహిళల ఆరోగ్యం గురించి ఆలోచించకుండా సి సెక్షన్ లు చేసే హాస్పిటల్ ల మీద అలాగే రిజిస్ట్రేషన్ లేకుండా ప్రాక్టీస్ చేసే హాస్పిటల్ ల మీద స్పెషల్ టీమ్ ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తుందన్నారు. టీం ఇచ్చిన రిపోర్ట్ ను ఆధారం చేసుకోని ఆయా ప్రయివేట్ హాస్పిటల్ వారి మీద,ఎలాంటి రిజిస్ట్రేషన్ లేకుండా ప్రాక్టీస్‌చేసే వారి పైన చర్యలు తప్పవన్నారు. ప్రతీ స్కానింగ్ సెంటర్ వారు ఫాం-ఎఫ్‌ను పూరించి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయానికి పంపాలని, అలాగే

రేడియోలజిస్ట్ మాత్రమే స్కానింగ్ చేయాలన్నారు. ప్రతీ ట్రీట్మెంట్ కి సంబందించిన ధరల పట్టికను , అలాగే హాస్పిటల్ రిజిస్ట్రేషన్ పత్రం అందరికి కనపడేలా ప్రతీహాస్పిటల్ లో ప్రదర్శించాలన్నారు. జిల్లా లోని అన్ని ప్రయివేట్ హాస్పిటల్ లో వైద్యం తీసుకునే రోగుల వివరాలు హెచ్ఎంఐఎస్ వెబ్‌సైట్‌లో అందుబాటులో పెట్టాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవీందర్ గౌడ్, ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ శ్రీనివాస్, వ్యాక్సినైజేషన్ ప్రొగ్రాం ఆఫీసర్ స్వర్ణ కుమారి, డిప్యూటీ డి ఎం హెచ్ ఓ సుధీర్, జిల్లాలోని అన్ని ప్రైవేట్ హాస్పిటల్ డాక్టర్ లు పాల్గొన్నారు.

యుద్ధ ప్రాతిపదికన అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

రబీకి సాగునీరు అందించేందుకు ప్రణాళిక సిద్ధం చేయాలి

ప్రభుత్వ భూములను గుర్తించాలి

తండాల లింకు రోడ్లకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలి

అధికారుల సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



నవతెలంగాణ-పాలకుర్తి

పాలకుర్తి నియోజకవర్గం లోని అభివద్ధి పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసేందుకు అధికారులు చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం మండల కేంద్రంలో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పంచాయతీరాజ్, ఇరిగేషన్, రెవిన్యూ, ఐటీడీఏ శాఖల అధికారులతో సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ గ్రామపంచాయతీ బోనాల నిర్మాణాలు, గ్రామీణ ప్రాంత ప్రజలకు వైద్యం అందుబాటులో ఉండే విధంగా సబ్ సెంటర్ల భవన నిర్మాణాలు, లింకు రోడ్ల నిర్మాణాలు, సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణాలపై ప్రత్యేక దష్టి పెట్టాలని సూచించారు. మండలాల వారీగా నిర్వహించిన సమీక్ష సమావేశంలో అభివద్ధి పనుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని స్పష్టం చేశారు. నియోజకవర్గ అభివద్ధిలో రాజీ పడేదే లేదని అన్నారు. నిబంధనలకు అనుగుణంగా పనులన్నింటిని వెంటనే పూర్తిచేయాలని, పెండింగ్ పనులు పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. నియోజకవర్గంలో అభివృద్ధి కుంటూ పడొద్దు అని అధికారులకు సూచించారు. పెండింగ్ పనులు పూర్తి చేయని కాంట్రాక్టర్లను పనులు చేసే విధంగా ఒత్తిడి తీసుకురావాలన్నారు. రైతులు రబీలో సాగు చేసే పంటలు ఎండిపోకుండా చర్యలు చేపట్టాలని, సాగునీరు అందించేందుకు ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. సాగునీరు అందక గత ఏడాది పంటలు ఎండిపోయాయని, వాటిని అధిగమించేందుకు అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశించారు. 4 ఎల్ కెనాల్ పట్ల ప్రత్యేక దష్టి పెట్టాలని సూచించారు. రైతులు నీటిని వధా చేయకుండా జాగ్రత్త తీసుకునే విధంగా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. పాలకుర్తి, చెన్నూర్ రిజర్వాయర్ పనులు పూర్తిచేసేవిధంగా ప్రత్యేక దష్టి పెట్టాలని సూచించారు. భూములు కోల్పోవుచున్న రైతులకు సకాలంలో పరిహారం అందే విధంగా చూడాలన్నారు.

కాలువల మరమ్మత్తుపై ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు. నియోజకవర్గం లోని ప్రభుత్వ భూములను గుర్తించేందుకు రెవెన శాఖ అధికారులు ప్రత్యేక దష్టి పెట్టాలని ఆదేశించారు. ప్రభుత్వ భూములను ఆక్రమించుకున్న వారి వివరాలను సేకరించాలని సూచించారు. కాలయాపన పేరుతో రిజిస్ట్రేషన్ లపై నిర్లక్ష్యం చేయరాదని తెలిపారు. ప్రభుత్వ భూముల ఆక్రమణను గుర్తించి హద్దులు ఏర్పాటు చేయాలని, ప్రభుత్వ భూములను కాపాడే విధంగా ప్రణాళిక సిద్ధం చేయాలని ఆదేశించారు. తండాలకు లింకు రోడ్డు సౌకర్యం కల్పించాలని సదుద్దేశంతో పాలకుర్తి నియోజకవర్గానికి 16 కోట్ల నిధులు మంజూరు చేశామని తెలిపారు. రోడ్డు సౌకర్యం లేని తండాలకు రోడ్డు సౌకర్యం కల్పించే విధంగా ప్రతిపాదనలను తయారు చేయాలని ఐటిడిఏ అధికారులను సూచించారు. నియోజకవర్గ అభివద్ధిలో అధికారులు ప్రత్యేక దష్టి పెట్టాలని, అభివద్ధిలో ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చి దిద్దాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ శాఖ ఈ ఈ లు రమేష్ బాబు, ప్రవీణ్, డి ఈ లు శ్రీకాంత్ శర్మ, సునీల్, పూర్ణచందర్, పంచాయతీరాజ్ శాఖ డీఈ రామలింగాచారి, పాలకుర్తి తహసిల్దార్ శ్రీనివాస్, ఐటీడీఏ ఏఈ పుల్లయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, పాలకుర్తి, కొడకండ్ల, దేవరుప్పుల మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గిరగాని కుమారస్వామి గౌడ్, ధరావత్ సురేష్ నాయక్, నల్ల శ్రీరాములు తో పాటు ఆయా శాఖల ఏఈలు పాల్గొన్నారు.

నవతెలంగాణ
మహబూబాబాద్
శుక్రవారం | అక్టోబర్ 25 2024 | www.navatelangana.com

నంగారభేరి జిల్లా కమిటీ ఎన్నిక..

నవతెలంగాణ-బయ్యారం:



లంబాడి హక్కుల పోరాట సమితి నంగారాభేరి జిల్లా కమిటీని ఎన్నుకున్నట్లు రాష్ట్ర అధ్యక్షుడు మూడావత్ రాంబల్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో జరిగినటువంటి లంబాడీ హక్కుల పోరాట సమితి నంగారభేరి ముఖ్య కార్యకర్తల సమావేశంలో మహబూబాబాద్ జిల్లా కమిటీని ఎన్నుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. ఈఎన్నికలో మానుకోట జిల్లా అధ్యక్షులుగా ఆంగోత్ చందూలాల్‌నాయక్, మానుకోట జిల్లా ప్రధాన కార్యదర్శిగా మండల కేంద్రానికి చెందిన ఇస్లావత్ అభిరామ్‌నాయక్‌లను నియమించడం జరిగిందని తెలిపారు. ఈనియమకానికి సహకరించిన కోట్యానాయక్, గుగులోత్ హరినాయక్, వెంకట్‌నాయక్, సీనియర్ నాయకులు బానోత్ రామునాయక్, బోడ లక్ష్మణ్, ముఖ్య నాయకులకు పేరుపేరునా నూతన కమిటీ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు.



మాలల మహా పాదయాత్రను జయప్రదం చేయాలి

నవతెలంగాణ-కురవి:

ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా దళితుల ఐక్యత కోసం ఈనెల 25న భద్రాచలంలో ప్రారంభం కానున్న మాలల మహా పాదయాత్రను జయప్రదం చేయాలని మాల మహానాడు మండల అధ్యక్షులు కామిండ్ల వీరన్న పిలుపునిచ్చారు. ఆ సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం ఎదుట మాలల మహా పాదయాత్ర కరపత్రాలను ఆవిష్కరణ చేశారు. ఈసందర్భంగా వీరన్న మాట్లాడుతూ ఈనెల 25 నుంచి డిసెంబర్ 1వరకు భద్రాచలం నుంచి హైదరాబాద్ వరకు జరుగు పాదయాత్రను మాలలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని, అలాగే పాదయాత్రలో భాగంగా వచ్చే నెల 2న ఎడ్జెర్ల కురవి, మహబూబాబాద్ లో జరుగు పాదయాత్రకు మండల మాలలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో మాల మహానాడు మండల మాజీ కార్యదర్శి డబ్బేటి శంకర్, మండల సహాయ కార్యదర్శి కామెండ్ల ఆనందం, జిల్లా కార్యవర్గ సభ్యులు కలుగుర నాగరాజు, కురవి గ్రామ కార్యదర్శి బూరుగుల కృష్ణ, గ్రామ అధ్యక్షులు బూరుగుల ఉపేందర్, మాల మహానాడు నాయకులు దెబ్బేటి నారాయణ, బేతమల్ల నారాయణ, బూరుగుల వీరభద్రం, గండమాల రాజు, గండమాల రోశయ్య, కామిండ్ల వీరన్న, గాజుల వీరన్న, కమటం నాగేశ్వరరావు, మాజీ మండల అధ్యక్షులు కొప్పుల శ్రీనివాస్, బేతమల్ల సహదేవ్, గండమాల వీరన్న, గాజుల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి పైపులైన్ ప్రారంభం

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ మున్సిపాలిటీ 23వ వార్డు ఫైర్ స్టేషన్ కాలనీలో మున్సిపాలిటీ 15వ ఫైనాన్స్ నిధుల నుండి నిర్మించిన మంచినీటి పైప్ లైన్ ను గురువారం వార్డ్ కౌన్సిలర్ మార్నేని శ్రీదేవి రఘు కాలనీవాసుల సమక్షంలో ప్రారంభోత్సవం చేశారు. ఈకార్యక్రమంలో వార్డు ప్రజలు మామిడి దశరథ, ఎండీ.ఇక్బాల్, ఉమేష్ ఐలయ్య సలీం, జర్పుల బాలు భద్రమ్మ, నరాల, మల్లేష్, వెంకన్న, హేమ, సరిత, సంధ్య, కనకమ్మ, యాకూబి తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత

ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ రాములు

నవతెలంగాణ-తొర్రూరు

మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం మనందరి బాధ్యత అని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రాములు అన్నారు. గురువారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల తొర్రూర్ నందు జాతీయ సేవా పథకం యూనిట్ 1, 2 ఆధ్వర్యంలో కళాశాల ప్రాంగణంలో స్వచ్ఛతా హీ-సేవ కార్యక్రమంలో భాగంగా స్వచ్ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు కళాశాల ఆవరణంలో ఉన్న పిచ్చి మొక్కలను తొలగించి ఆట స్థలాలను శుభ్రపరిచారు. ఈకార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆఫీసర్‌లు వాల్యానాయక్, సుజాత, అధ్యాపకులు శాంతికుమార్, విజయ్, ఎన్ఎస్ఎస్ వాలంటీర్‌లు పాల్గొన్నారు.

చెరువు కుంటలో పడి మతిస్థిమితం లేని యువకుడు మృతి

నవతెలంగాణ-గార్ల:

ప్రమాదవశాత్తు చెరువుకుంటలో పడి మతిస్థిమితం లేని యువకుడు మృతి చెందిన విషాద సంఘటన గురువారం మండలంలోని తిర్లాపురం కొత్త తండాలో చోటుచేసుకుంది. గ్రామస్తులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన వాంకుడోత్ రామన్న అనే యువకుడు తన తల్లి గ్రామ సమీపంలో పత్తి చేనులో కూలీ పనులకు వెళ్ళగా తల్లి వద్దకు వెళ్తున్న క్రమంలో మార్గమధ్యలో ఉన్న చెరువు కుంటలో పడి మతి చెందినట్లు తెలిపారు. మతిస్థిమితం లేని కుమారుడిని కూలీ పనులు చేసుకుంటూ పోషించుకుంటున్న క్రమంలో ప్రమాదవశాత్తు చెరువులో పడి కుమారుడు మృతి చెందడంతో తల్లిదండ్రులు ఏడుస్తూ విలపించారు. కాగా ఈఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

హామీల అమలులో ప్రభుత్వ నిర్లక్ష్యం



వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు కుర్ర మహేష్

నవతెలంగాణ-మహబూబాబాద్

పేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు మేనిఫెస్టోలో ప్రకటించిన పలు వాగ్దానాలను అమలు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తుందని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు కుర్ర మహేష్ విమర్శించారు. గురువారం మహబూబాబాద్ మండలం అమనగల్ గ్రామ వ్యవసాయ కూలీల సమావేశం ఆరెపల్లి సుగుణమ్మ అధ్యక్షతన జరిగింది. ఈసమావేశంలో కుర్ర మహేష్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ గ్రామీణ పేదలకు కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించి చెప్పిన వాగ్దానాలను అమలు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తుందని తక్షణమే పేదలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలన్నారు. గత ప్రభుత్వం బూటకపు వాగ్దానాలు ఇచ్చి అమలు చేయకపోవడంతో రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తుందని ఆశతో గెలిపించి అధికారంలోకి తీసుకొచ్చారన్నారు. వ్యవసాయ కూలీలకు కౌలు రైతులకు రూ.12వేలు ఇస్తానని, ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని, మహిళలకు నెలకు రూ.2500ల ఎన్నో వాగ్దానాలు చేసి పది నెలలు గడుస్తున్నా అతి గతి లేదన్నారు. రాబోయే కాలంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఊరూరా ఉద్యమాలు కొనసాగుతాయని తెలిపారు. రాష్ట్రంలో 32 లక్షల మందికి ఇళ్ల స్థలాలు ఇండ్లు లేవన్నారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఉపాధి హామీ నిధులను తగ్గించి పేదల కార్డులను తొలగిస్తుందన్నారు. ఆరు గ్యారంటీలు మాటలకే పరిమితమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వాగ్దానాలు అమలుకు పూనుకోకపోతే ప్రజల ఆగ్రహానికి గురిగాక తప్పదని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు పులి వెంకటేశ్వర్లు, నాగెల్లి ఉపేందర్ ఏసోబు పెద్దింట్లమ్మ మంగమ్మ సురేష్, తదితరులు పాల్గొన్నారు




ఎల్‌హెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడిగా ఆంగోత్ చందులాల్ నియామకం

నవతెలంగాణ-మహబూబాబాద్

లంబాడ హక్కుల పోరాట సమితి (ఎల్‌హెచ్‌పీఎస్) మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడిగా ఆంగోత్ చందూలాల్‌ని రాష్ట్ర అధ్యక్షుడు ముడావత్ రాంబల్‌నాయక్ ప్రకటించారు. గురువారం హైదరాబాద్ లోని సోమాజిగూడ ప్రెస్‌క్లబ్ లో జరిగిన రాష్ట్రస్థాయి సమావేశంలో జిల్లా అధ్యక్షుడిగా నియమిస్తూ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన ఎల్‌హెచ్‌పీఎస్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు ఆంగోత్ చందులాల్ మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన ఎల్‌హెచ్‌పీఎస్ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ తేజవత్ బెల్లయ్య నాయక్, రాష్ట్ర అధ్యక్షుడు రాంబాల్‌నాయక్, జాతీయ ప్రధాన కార్యదర్శి గుగులోతు హరినాయక్, ఉమ్మడి జిల్లాల ఇన్‌ఛార్జ్ బోడ లక్ష్మణ్‌నాయక్, రాష్ట్ర కార్యదర్శి గుగులోతు వెంకట్ నాయక్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

ఎంసీపీఐ(యూ)తో ఎంసీపీఐకి ఎలాంటి సంబంధం లేదు

నవతెలంగాణ-కేసముద్రం రూరల్:



ఎంసీపీఐ(యూ) పార్టీతో తమకు ఎలాంటి సంబంధం లేదని ఎంసీపీఐ మండల కన్వీనర్ మరిపెల్లి మొగిలి, కో-కన్వీనర్ జాటోత్ బిచ్యానాయక్‌లు స్పష్టం చేశారు. కేసముద్రంలో గురువారం అఖిలభారత కార్మిక సంఘాల కేంద్రం(ఎఐసీటీయూ) రాష్ట్ర మహాసభలు ఈనెల 28, 29 ల్లో కరీంనగర్ లో నిర్వహిస్తుండగా ఈ మహాసభలను విజయవంతం చేయాలని కరపత్రాలను వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంసీపీఐ, ఎంసీపీఐ(యూ) కి మధ్య తేడా తెలియని నాయకులు తమ పార్టీ గురించి తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని, వేర్వేరు పార్టీలు అయినప్పటికీ ఒకే పార్టీగా భావిస్తూ తమ పార్టీపై ఎంసీపీఐ(యూ) జిల్లా కార్యదర్శి కంచె వెంకన్న ఆరోపణలు చేయడం ఆయన అవివేకానికి నిదర్శనమని విమర్శించారు.

మృతురాలి కుటుంబానికి మాజీ మంత్రి ఎర్రబెల్లి పరామర్శ

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్



పాలకుర్తి నియోజకవర్గ తొర్రూర్ మండలంలోని నాంచారి మడూర్ గ్రామానికి చెందిన టిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు ధీకొండ శ్రీనివాస్ తల్లి మల్లమ్మ మరణించిన విషయం తెలుసుకున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు వారి ఇంటికి వెళ్లి వారి భౌతిక దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ టిఆర్ఎస్ కార్యకర్తలను వారి కుటుంబాలను ఎల్లవేళలా ఆదుకుంటామన్నారు. మాజీ మంత్రి వెంట మాజీ జడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పసుమర్తి సీతారాములు, నియోజకవర్గ సీనియర్ నాయకులు పొనుగోటి సోమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

స్పోర్ట్స్ మోడల్ స్కూల్ విద్యార్థికి జాతీయస్థాయిలో సిల్వర్ మెడల్‌ప్రధానం

విద్యార్థి శివగణేష్‌కు సన్మానం..



నవతెలంగాణ-కొత్తగూడ

మండల కేంద్రంలోని గిరిజన స్పోర్ట్స్ మోడల్ స్కూల్‌కు చెందిన విద్యార్థి శివ గణేష్ ఇటీవల నాగార్జున యూనివర్సిటీ గుంటూరులో జరిగిన సౌత్ జోన్ కిక్ జావలెన్ త్రో జాతీయ స్థాయి క్రీడలలో సిల్వర్ మెడల్ సాధించాడు. ఈసందర్భంగా విద్యార్థి శివగణేష్‌ను ఎటిడిఒ భాస్కర్ సన్మానించారు. అనంతరం మాట్లాడుతూ భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని అకాంక్షించారు. కోచ్ ధనాజీని అభినందించారు. ఈకార్యక్రమంలో హెచ్‌ఎం డి.సారయ్య, కొమ్మాలు, ఎస్ఓ, ఉపాధ్యాయులు పాపయ్య వీరస్వామి, పూర్ణచందర్, రాజమ్మ తదితరులు పాల్గొన్నారు.